



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com






visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 179

మంగళవారం | 28 మే 2024 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. పంచమి మ.3.10, ఉత్తరాషాఢ ఉ.9.42, వర్జ్యం మ.1.32 నుంచి 3.04 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.06 నుంచి 8.57 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.34 వరకు

### మ్యానిఫెస్టోలో వాగ్దానాలను

# అవినీతి అనలేం

- ఎన్నికల చట్టాల ప్రకారం అవినీతి కిందకు రావు
- పరోక్షంగా ప్రజలకు ఆర్థిక సహాయం చేసినట్లనటం సరికాదు
- ఈ వాదన విచిత్రంగా ఉందని అభిప్రాయపడిన ధర్మాసనం
- తగిన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టీకరణ


6 లో

రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేసే వాగ్దానాలు ఎన్నికల చట్టాల ప్రకారం అవినీతి కిందకు రావని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అవి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు ఆర్థిక సహాయం చేసినట్లు అవుతుందని, అంతేకాకుండా పార్టీ అభ్యర్థి కూడా అవినీతి చేయడంతో సమానమని పిటిషనర్ చేసిన వాదనను తోసిపుచ్చింది. ఈ వాదన విచిత్రంగా ఉందని అభిప్రాయపడిన జస్టిస్ సూర్యకాంత, జస్టిస్ వీకే విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం.. తగిన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొంది. రాజకీయ పార్టీల ఉచితాలు  కు సంబంధించిన ఓ కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది.

### జూన్ 2 తరువాత తెగిపోనున్న

# ఉమ్మడి బంధం

- ఇంకా తేలని హైదరాబాద్‌లో ఆస్తుల పంచాయితీ
- 2016లోనే 90 శాతం కార్యాలయాలు తెలంగాణ నుంచి ఏపీకి
- ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు ఉంచాలని డిమాండ్లు
- ఏపీ ప్రభుత్వం పట్టించుకోనందునే ఈ పరిస్థితి అని వాదనలు
- పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయి



6 లో

ఆంధ్రప్రదేశ్   తెలంగాణ  విభజన  జరిగి దాదాపు 10 ఏళ్లు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం  ప్రకారం హైదారాబాద్ 10 ఏళ్లపాటు ఉమ్మడి రాజధాని గా నిర్ణయించారు. ఈ మేరకు 2014 జూన్ 2 నుంచి 2024 జూన్ 1 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు.


5 లో

# ఫ్లాట్‌గా స్టాక్ మార్కెట్‌లు

- తొలిసారి 76కే టచ్ చేసిన సెన్సెక్స్

ఉదయం ఆసియా మార్కెట్ నుంచి సానుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఇంట్రాడేలో భారీ లాభాల్లోకి వెళ్లాయి. ఈ క్రమంలో రెండు ప్రధాన సూచీలు సరికొత్త గరిష్ఠాలను నమోదు చేశాయి. ఓ దశలో 600 పాయింట్ల మేర లాభపడిన సెన్సెక్స్.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో లాభాలన్నీ కోల్పోయి ఫ్లాట్గా ముగిసింది.


6 లో

# మోడీ ప్రధాని కావడం కష్టమే

- మోడీ తనను తాను నిజమైన దేశభక్తుడిగా ప్రకటించుకుంటున్నారని ఎద్దేవా
- సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు తనను భగవంతుడు పంపించాడని చెబుతున్నాడని విమర్శ
- ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అగ్నిపథ్‌ను తొలగిస్తామన్న రాహుల్ గాంధీ


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


### రాష్ట్ర అధికారిక చిహ్నంపై

# సీఎం రేవంత్ చర్చ

- పలు నమూనాలను పరిశీలించిన సీఎం
- తుది నమూనాపై పలు సూచనలు చేసిన రేవంత్ రెడ్డి

రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్రరాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను సీఎం రేవంత్ పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. అయితే రాష్ట్ర అధికారిక చిహ్నంను మార్చొద్దని పలువురు రాజకీయ నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ, రేవంత్ మాత్రం పెడచెవిన పెట్టారు.


7 లో

## అంతా ఇంతే!




మన కూటమి కుంగిపోకుండా చూసుకోవాలని సంకేతం

### ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై

# విచారణ వాయిదా

- మద్యం కుంభకోణం వ్యవహారంలో ఢిల్లీ హైకోర్టులో విచారణ
- ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరుకు పిటిషన్ల దాఖలు

మద్యం కుంభకోణం వ్యవహారంలో ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై దిల్లీ హైకోర్టు విచారణ చేపట్టింది. ఆమె తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. నిబంధనలకు విరుద్ధంగా కవితను అరెస్టు చేశారని వాదించారు. మహిళలను విచారించే విషయంలో స్పష్టత కోసం సీఆర్‌పీసీలోని అంశాలను లేవనెత్తుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని, దానిపై విచారణ జరుగుతుండగానే ఈడీ, సీబీఐ సమన్లు ఇచ్చాయని కోర్టుకు వివరించారు. ఇదే విషయాన్ని సుప్రీం కోర్టులో ప్రస్తావించగా.. తదుపరి విచారణ వరకు సమన్లు ఇవ్వబోమని అదనపు సొలిసిటర్ జనరల్ ప్రకటన చేశారని అన్నారు.


6 లో


## ELECTRONICS MART INDIA LIMITED

EMI Electronics Mart India Limited

CIN - L52605TG2018PLC126593
Regd. Office: D.No: 6-1-91/10, Ground Floor, Telephone Bhavan
Secretariat Road, Saifabad, Hyderabad, Telangana - 500 004

**Extract of Standalone and Consolidated Financial Results for the Year ended on 31st March 2024**

(Amount in millions of ₹ unless otherwise stated)

| Particulars | STANDALONE | | | | | CONSOLIDATED | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Quarter ended | | | Year ended | | Quarter ended | | | Year ended | |
| | 31.03.2024 (Audited) (Refer Note 2) | 31.12.2023 (Unaudited) | 31.03.2023 (Audited) (Refer Note 2) | 31.03.2024 (Audited) | 31.03.2023 (Audited) | 31.03.2024 (Audited) (Refer Note 2) | 31.12.2023 (Unaudited) | 31.03.2023 (Audited) (Refer Note 2) | 31.03.2024 (Audited) | 31.03.2023 (Audited) |
| Total income from Operations | 15,271.83 | 17,766.33 | 13,332.72 | 62,954.50 | 54,567.52 | 15,271.95 | 17,766.45 | 13,332.72 | 62,954.79 | 54,567.55 |
| Profit / (Loss) before tax, after exceptional items | 532.68 | 620.30 | 461.40 | 2,462.00 | 1,632.05 | 532.58 | 620.10 | 461.35 | 2,461.64 | 1,631.92 |
| Profit / (Loss) after tax | 405.58 | 457.85 | 361.16 | 1,839.83 | 1,228.13 | 405.48 | 457.65 | 361.11 | 1,839.47 | 1,228.00 |
| Total comprehensive income for the period | 416.62 | 458.84 | 359.87 | 1,853.85 | 1,232.10 | 416.52 | 458.64 | 359.82 | 1,853.49 | 1,231.97 |
| Equity share capital | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 |
| Other equity | | | | 9,850.00 | 7,996.15 | | | | 9,849.10 | 7,995.61 |
| Reserves (Excluding Revaluation Reserve) | | | | | | | | | | |
| Earnings per share after exceptional items(EPES) (not annualised)(Face value of Rs.10/- each) | | | | | | | | | | |
| Basic (in absolute ₹ terms) | 1.05 | 1.19 | 0.94 | 4.78 | 3.63 | 1.05 | 1.19 | 0.94 | 4.78 | 3.63 |
| Diluted (in absolute ₹ terms) | 1.05 | 1.19 | 0.94 | 4.78 | 3.63 | 1.05 | 1.19 | 0.94 | 4.78 | 3.63 |

NOTES:
1. The Standalone and Consolidated financial results for the quarter and year ended 31st March 2024 were reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company at their meetings held on 27th May 2024.
2. The figures of the last quarter that ended 31st March 2024 and corresponding quarter that ended 31st March 2023 are the balancing figures between audited figures in respect of the full financial year and published year-to-date figures up to the third quarter of the financial year, which were subjected to limited review by the statutory auditors.
3. These Standalone and Consolidated financial results have been prepared in accordance with the recognition and measurement principles laid down in the Indian Accounting Standards (Ind AS) prescribed under Section 133 of the Companies Act, 2013 ('the Act') read with the relevant rules issued thereunder, other accounting principles generally accepted in India and is in compliance with the presentation and disclosure requirements of regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended).
4. The Company operates in a single reportable segment viz retail and wholesale sales of consumer durables and electronics products through its retail stores and online platforms. The Chief Operating Decision Maker ('CODM') reviews the results as a whole when making decisions about allocating resources and assessing the performance of the Company.
5. EPES for quarters are not annualized.

By Order of the Board of Directors
for Electronics Mart India Limited

Sd/-
Karan Bajaj
Whole Time Director & Chief Executive Officer
DIN: 07899639

Date : 28th May 2024
Place: Hyderabad

BAJAJ ELECTRONICS | iQ | KITCHEN STORIES | AUDIO & BEYOND | ELECTRONICS MART | EASY KITCHENS



## గుంటూరు జిల్లాలో స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన సీఈవో ముఖేశ్ కుమార్

● జూన్ 4న కౌంటింగ్ ● ప్రశాంత వాతావరణంలో లెక్కింపు జరిగేలా ఏర్పాట్లు చేశామన్న మీనా ● స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని వెల్లడి ● ప్రస్తుతం పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని వివరణ

ఏపీలో కౌంటింగ్ కు సమయం దగ్గరపడుతుండడంతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా స్ట్రాంగ్ రూమ్ ల భద్రతను పరిశీలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. ఇవాళ గుంటూరు జిల్లాలో నాగార్జున యూనివర్సిటీ వద్ద ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను ముఖేశ్ కుమార్ మీనా పరిశీలించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ తుషార్ డూడీ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీఈవో ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని వెల్లడించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని... అభ్యర్థులు, ఏజెంట్లు రెండుసార్లు పరిశీలించే అవకాశం కల్పించామని వివరించారు. అల్లర్ల దృష్ట్యా రాష్ట్రానికి 20 కంపెనీల కేంద్ర బలగాలను కేటాయించామని, కౌంటింగ్ రోజు, ఆ తర్వాత ఘర్షణలు జరగకుండా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేస్తున్నామని మీనా వివరించారు. ప్రస్తుతం పల్నాడులో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని తెలిపారు.

# కౌంటింగ్‌కు రెడీ




● అధికారులకు సీఈసీ కీలక ఆదేశాలు ● ఏర్పాట్లపై అన్ని రాష్ట్రాల సీఈవోలతో సీఈసీ సమావేశం ● ఏపీ సీఈవోకి ప్రత్యేకమైన సూచనలు ● పకడ్బందీ ఏర్పాట్లు చేసామన్న ఏపీ సీఈఓ

అమరావతి... దేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. ఒకటో తేదీన చివరి దశ ఎన్నికలు పూర్తవతాయి. నాలుగో తేదీన ఓట్ల లెక్కింపుఉంటుంది. 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేసుకోవాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఎన్నికల ఫలితాల ప్రకటన విషయంలో ఏమాత్రం జాప్యం చేయకుండా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలను ప్రకటించాలని సూచించారు. రాష్ట్రాల సీఈవో లు, ఆయా నియెజకవర్గాల ఆర్వోలు, జిల్లాల ఎన్నికల అధికారులతో ఎలక్షన్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఏర్పాట్లను సమీక్షించారు.



సార్వత్రిక ఎన్నికలను అందరి సమిష్టి కృషితో ఎంతో విజయవంతంగా జరుగుచున్నదని సీఈసీ అభినందించారు. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు రోజు ఈవీఎం లను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద క్రౌడ్ మేనేజ్మెంట్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత పాస్ లేకుండా ఎవరినీ అనుమతించవద్దన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పవర్ బ్యాక్‌అప్, ఫైర్ సేఫ్టీ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అత్యవసర ఆరోగ్య సేవలు అందజేసేందుకు అంబులెన్సులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈవీఎంలలో పోల్ అయిన ఓట్ల లెక్కింపుకు సంబందించి ఎన్నికల అధికారులు, సిబ్బందికి ముందస్తుగానే సరైన శిక్షణ నివ్వాలని ఆదేశించారు. సుశిక్షితులైన ఎన్నికల సిబ్బందితో పాటు కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్ వంటి ఐ.టి. పరికాలను ముందస్తుగా ఓట్ల లెక్కింపు కేంద్రాల సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కౌంటింగ్ రోజు లెక్కించే ఈవీఎం లను ఎడాపెడా పడేయకుండా ఒక క్రమ పద్ధతిలో తీసుకురావడం, ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తదుపరి లెక్కింపు పూర్తి అయినట్లుగా ఆయా ఈవీఎం లపై మార్కుచేస్తూ వెంటనే వాటిని సీల్ చేసి ఒక క్రమపద్ధతిలో సురక్షితంగా భద్రపర్చాలన్నారు. అనవసరంగా ఈవీఎం లను అటూ ఇటూ కదిలించవద్దని సూచించారు. ఎలక్ట్రానిక్ ట్రాన్సుఫర్ పోస్టల్ బ్యాలెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను చక్కగా నిర్వహించాలని, వాటి లెక్కింపుకు సంబందించి ప్రత్యేకంగా టేబుళ్లను, స్కానర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రకటించే విషయంలో ఏమాత్రము ఆలశ్యం చేయవద్దని, డిస్ప్లే బోర్డుల ద్వారా ఎప్పటి కప్పుడు ఖచ్చితమైన ఎన్నికల ఫలితాలను ప్రకటించాలన్నారు.

ఐదు దశలో ఇప్పటివరకు ఎన్నికలు జరిగిన ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిస్సా మరియు సిక్కిం అసెంబ్లీలతోపాటు 543 పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన ఆర్వోలు / డి ఈ ఓ మరియు ఆయా రాష్ట్రాల చీఫ్ ఎలెక్టోరల్ అధికారులు వారి వారి ప్రాంతాల నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి సీఈవోకు వివరించారు.

# కౌంటింగ్‌లోపు సీఎస్‌ను మార్చాల్సిందే




● ఏం చేసినా చెల్లుతుందనే పరిస్థితికి చేరిన సీఎస్ ● ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ అనేక ఉల్లంఘనలు ● జూన్ 1నే పింఛన్ ఇచ్చేలా ఆదేశాలివ్వాలి ● జవహర్ రెడ్డిని తక్షణం మార్చాలని టీడీపీ డిమాండ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిపై టీడీపీ మరోసారి విరుచుకుపడింది. జవహర్ రెడ్డి సీఎస్‌గా ఉండగా.. కౌంటింగ్ సక్రమంగా జరగదని టీడీపీ నేత జీవీ ఆంజనేయులు ఆరోపించారు. జవహర్ రెడ్డిని ఎన్నికల సంఘం ఎందుకు ప్రత్యేకంగా చూస్తోందని ఆయన ప్రశ్నించారు. వివాదాల్లో ఉంటున్న వ్యక్తిని సీఎస్ గా ఎందుకు కొనసాగిస్తోందో చెప్పాలన్నారు. పెన్షన్ మరణాల సమయంలోనే సీఎస్ ను తొలగించాల్సిందని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఏం చేసినా చెల్లుతుందనే పరిస్థితికి చేరిన సీఎస్ పై ఎందుకు ఉపేక్షిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.

నెలరోజుల్లో రిటైర్మెంట్ కానుండడంతో, ప్రభుత్వ ప్రాపకం కోసమే సీఎస్ ప్రయత్నిస్తున్నారని జీవీ ఆంజనేయులు విమర్శించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ సీఎస్ జవహర్ రెడ్డి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ముఖ్యమంత్రి కోసం దేనికైనా సిద్ధమనే రీతిలో సీఎస్ పలు వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. సీఎస్ పై భూకుంభకోణం ఆరోపణలపై ఈసీ తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ రోజు ఇలాంటి వ్యక్తి చేతుల్లో అధికార యంత్రాంగం ఉండడం చాలా ప్రమాదకరం అని జీవీ ఆంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు వస్తున్న ఆరోపణల నుంచి రక్షణ కోసం కౌంటింగ్ రోజున అధికార పార్టీకి కొమ్ముకాసే ముప్పు ఉందని హెచ్చరించారు. మరో వైపు ఒకటో తేదీ వస్తున్నా వృద్ధుల పెన్షన్ల గురించి ఒక్క ప్రకటన కూడా చేయలేదని మరో నేత బొండా ఉమమహేశ్వరరావు ఆరోపించారు. పింఛన్ల పంపిణీపై ఇంకా ఒక్క ప్రకటన చేయని సీఎస్, సెర్ప్ సీఈ పై విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో వైసీపీకి మేలు చేసేందుకు పింఛన్ సొమ్ములు జగన్ తాబేదారులకు మళ్లిస్తున్నారని.. పింఛన్ కోసం ఎండలో మాడి వృద్ధులు మృత్యువాత పడుతున్నారని విమర్శించారు. భోగాపురంలో భూములు కొట్టేయడంపై ఉన్న శ్రద్ధ... పేదకు పింఛన్ల పంపిణీపై లేదని సీఎస్ పై విరుచుకుపడ్డారు. తప్పకుండా తప్పు చేసిన అధికారులు మూల్యం చెల్లించుకుంటారు.. పింఛన్ దారులకు జూన్ 1నే పింఛన్ ఇచ్చేలా సీఎస్ వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని బొండా ఉమ హెచ్చరించారు. సీఎస్ జవహర్ రెడ్డి ఇటీవ రెండు సార్లు విశాఖలో పర్యటించారు. అయితే ఆ పర్యటనలు రహస్యంగా సాగాయి. దీనిపై సమాచారం బయటకు రావడంతో విశాఖకు చెందిన కార్పొరేటర్ మూర్తి యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి తాను సీఎస్ గా ఉండగా జారీ చేసిన ఓ జీవోను అడ్డం పెట్టుకుని ఎనిమిది వందల ఎకరాలకుపైగా అసైన్డ్ భూముల్ని కొట్టేశారని.. వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకే విశాఖ వచ్చారని ఆరోపించారు. ఈ ఆరోపణల్ని సీఎస్ జవహర్ రెడ్డి కొట్టి పారేశారు. మూర్తి యాదవ్ క్షమాపణ చెప్పకపోతే లీగల్ గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కానీ మూర్తి యాదవ్ మాత్రం తన ఆరోపణలకే కట్టుబడి ఉన్నానని ప్రకటించారు.

# తుమ్మలగుంట అపరిచితుడు చెవిరెడ్డి

● నామినేషన్ రోజు నుంచి రెచ్చగొడుతున్న వైసీపీ వర్గీయులు ● ధైర్యంగా పోరాడతానంటున్న చంద్రగిరి టీడీపీ అభ్యర్థి ● ధీటుగా ఎదుర్కోవటం వల్లే రిగ్గింగ్ లేకుండా పోలింగ్ ● నాపై హత్యాయత్నం చేయించింది చెవిరెడ్డినే ● కీలక వీడియోలు బయట పెట్టిన పులివర్తి నాని




చంద్రగిరి : చంద్రగిరిలో టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని కారుపై దాడి చేశారు కానీ హత్యాయత్నం చేయలేదని వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తండ్రి సిట్టింగ్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు పులివర్తి నాని కౌంటర్ ఇచ్చారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హత్యాయత్నంకు సంబంధించిన వీడియో ఆధారాలు మీడియాకూ చిపంచారు.

పోలీసులు, జడ్జీలు అవసరం లేని విధంగా తుమ్మలగుంట అపరిచితుడైన ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యాఖ్యలు చేశారని.. నానిపై దాడి చేయడానికి రాలేదని చెప్పాడు. మరి ఈ వీడియోలో దృశ్యాలు నిజాం కావా అని పులివర్తి నాని ప్రశ్నించారు. రామచంద్రపురం జెడ్పీటీసీ ప్రెస్ మీట్ లో ఏమి చెప్పారో అదే స్క్రిప్ట్ ఎమ్మెల్యే చదివారన్నారు. దాడి చేయించి కూడా ఎమ్మెల్యే అబద్దం చెవుతున్నాడని మండిపడ్డారు. నానిపై హత్యాయత్నం జరగలేదు అని చెబుతున్నాడని.. ఇది నిజం కాదా అని దృశ్యాలను చూపించి ప్రశ్నించారు.

గొడవలకు నాని కారణమని అన్నాడని..కానీ నామినేషన్ రోజు నుంచి రెచ్చగొడుతూనే ఉన్నారని పులివర్తి నాని ఆరోపించారు. సంయమనం పాటించాలని కార్యకర్తలకు సూచించానని... ఆర్డీవో కార్యాలయం ఎదుట టీడీపీ జెండాను వైసీపీ మూకలు కిందపడేసి తొక్కడంతో ఘర్షణ జరిగిందన్నారు. కారులో ఉన్న నా కోడలు,కూతురు పై దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. అదే రోజు 20 మందిపై కేసులు పెట్టించారని విమర్శించారు. 2019లో ఎప్రిల్ 12వ తేదీన తుమ్మలగుంటలో నా భార్య పై దాడి చేయించావు.. ఒంగోలులో మహిళా విఆర్వో ను బెదిరించావు.. మహిళలు గురించి నువ్వు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమ్మెటతో దాడి చేసిన తర్వాత ఏర్పడ్డ గాయాలు ఇవిగో అని నాని మీడియాకు చూపించారు. నా ధైర్యం నీ గుండెకు తెలుసని చెవిరెడ్డిని ఉద్దేశించి పులివర్తి నాన్నారు. ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా , దొంగ ఓట్లు తొలగించాలని రెండు సార్లు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టానని గుర్తు చేశారు. ఆమరణ దీక్షను భగ్నం చేయడానికి ఎస్పీలను అడ్డం పెట్టుకున్న నీచ సంస్కృతి నీదని గుర్తు చేశారు. దీక్ష కొనసాగించడానికి, ప్రజల సంక్షేమం కోసమే ఆత్మహత్యాయత్నం చేసుకున్నానన్నారు. 15 ఎళ్లకు నీ కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేత దొంగ ఓటు వేయించిన ఘనత నీదని విమర్శించారు. నీకు సహకరించిన అప్పటి ఆర్డీవోలు కిరణ్, కనకనరసా రెడ్డి, 5 మంది తహశీల్దార్ ల బాగోతం బయటకు వస్తుందని హెచ్చరించారు. వెబ్ కాస్టింగ్ కారణంగా దొంగ ఓట్లు వేయించలేక పోయామన్న బాధలో ఉన్నావని.. పులివర్తి నాని సెటైర్ వేశారు. 395 బూతులో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజాస్వామ్యన్ని రక్షించారు.. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 5 ఏళ్లుగా ప్రెస్ మీట్ పెట్టలేదని అంటున్నావు.. నాపై గంజాయి, ఎర్రచందనం, కబ్జాలు, ఇసుక వ్యాపారం ఉంటే ప్రెస్ మీట్ పెట్టు అని సవాల్ చేశారు. నాకు ఉండేది ఒకటే క్వారీ.. దాన్నికి కూడా రూ.50 కోట్లు పెనాల్టీ వెయించి మూత వేయించావని.. ఫ్యాక్టరీ కి రూ. 3.5 కోట్లు పెనాల్టీ వెయించావు.. ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేశావన్నారు.

# ఏపీ సీఎస్ జవహర్ బదిలీ?



● ప్రతిపక్షాల నుంచి లెక్కలేనన్ని ఫిర్యాదులు ● ప్రభుత్వ అసైన్డ్ భూములు కొనుగోలుపై ఆరోపణలు ● ఎన్నికలలో వ్యవహరించిన తీరుపై ఆగ్రహంతో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లు ● ఆయన సారథ్యంలో కౌంటింగ్ స్వేచ్ఛాయుతంగా జరగదని నమ్ముతున్న విపక్షాలు

అమరావతి/న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డిని బదిలీ చేస్తారా..? త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్ నుంచి కీలక ఆదేశాలు రాబోతున్నాయా..? అంటే తాజా పరిణామాలను బట్టి చూస్తే అక్షరాలా ఇదే జరిగేట్లు అనిపిస్తోంది. ఎందుకంటే.. సీఎస్‌గా నియమితులైంది మొదలుకుని ఇవాళ్టి వరకూ జవహర్‌పై లేని ఆరోపణలు లేవు. మరీ ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికల సమయంలో, ఆ తర్వాత ఈయన వ్యవహరించిన తీరుతో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లు ఒకింత ఆశ్చర్యపోయిన పరిస్థితి. దీనికి తోడు సీఎస్‌పై ప్రతిపక్షాల నుంచి లెక్కలేనన్ని ఫిర్యాదులు రావడంతో విసిగివేసారిపోయిన ఈసీ.. జవహర్‌ను పక్కనెట్టే అవకాశాలు, అది కూడా అతి త్వరలోనే అని తెలుస్తోంది.

సీఎస్ జవహర్ రెడ్డి ప్రభుత్వ అసైన్డ్ భూములు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారన్నది ప్రధాన ఆరోపణ. దీనిపై గత కొన్నిరోజులుగా పెద్ద ఎత్తున హడావుడి నడుస్తోంది. జనసేన నేత మూర్తి యాదవ్ ఈ వ్యవహారాన్ని వెలుగులోనికి తీసుకురావడంతో ఒక్కసారిగా ఏపీలో బర్నింగ్ టాపిక్ అయ్యింది. సీఎస్ తన కుమారుడు, బినామీల పేరిట 800 ఎకరాల భూములు కొన్నారని తాజాగా టీడీపీ చేస్తున్న ఆరోపణ. అందుకే.. ఇక సీఎస్ ఆగడాలకు కళ్లెం వేసి.. బదిలీ చేయించాలని టీడీపీ నేతలు రంగంలోకి దిగారు. సీఎస్‌ను వెంటనే బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు టీడీపీ లేఖ రాసింది. జవహర్ రెడ్డిపై వస్తున్న అవినీతి ఆరోపణల పట్ల సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని లేఖలో టీడీపీ పేర్కొంది. వైజాగ్‌లో అసైన్డ్ భూములను తన కుమారుని పేరుపై రిజిస్టర్ చేయించుకున్నారని లేఖలో నిశితంగా వివరించారు తెలుగు తమ్ముళ్లు. రిజిస్ట్రేషన్ సమయంలో సీఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని.. ఇంత చేసిన జవహర్ ఇప్పుడు ఈయన ఆధ్వర్యంలో కౌంటింగ్ స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్యయుతంగా జరగదని నమ్ముతున్నట్లు టీడీపీ నేతలు లేఖలో వివరించారు. సీఎస్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని సీఈసీకి రాసిన లేఖలో టీడీపీ సీనియర్ నేత కనకమేడల రవీంద్రకుమార్ వివరించారు.


ఇదిలా ఉంటే.. ఎన్నికల సమయంలో ఈసీ చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. వాస్తవానికి ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిందంటే ఈసీ చెప్పినట్లు వినాల్సిందే.. ఇచ్చిన ఆదేశాలు అక్షరాలా పాటించాల్సిందే. కేంద్రం సూచనలు, ఉత్తర్వులను అమలు చేయాల్సిందే. కానీ.. జవహర్ రెడ్డి తీరే వేరు. సీఎస్ అయినప్పటికీ నుంచి ఇప్పటికీ జగన్నామ స్మరణ చేస్తునే ఉన్నారు. గీత దాటి మరీ జగన్ భజన చేస్తున్న అక్రమార్కులను కాపాడినట్లు ఆరోపణలు కోకొల్లలు. మనోడు అయితే చాలు.. వైసీపీకి రాజకీయంగా పనికొస్తారని అనుకుంటే.. వాళ్లమీద ఈగ కూడా వాలనివ్వడంలేదని చాలా సందర్భాల్లో ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఆదేశాలిచ్చింది ఈసీ అయినా, కేంద్రమైనా, రాష్ట్రంలో ఉన్న వైసీపీ బాస్ ఆదేశాలే తనకు శిరోధార్యమన్నట్లు ఏకపక్షంగా వ్యవహరించారని టీడీపీ నేతలు మీడియా ముందుకొచ్చి ఎన్నిసార్లు ఆరోపించారో లెక్కలేదు. ఇక తాజాగా చూస్తే.. ఏకంగా ఎన్నికల కమిషన్‌కే టీడీపీ లేఖ రాసింది. ఇన్ని ఆరోపణలు.. ఆయన చేష్టలతో కచ్చితంగా సీఎస్‌పై వేటు పడుతుందని టీడీపీ విశ్వసిస్తోంది.. ఏం జరుగుతుందో..? ఎన్నికల కమిషన్ ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో చూడాలి మరి.

## ఎమ్మెల్యే పిన్నెల్లి పిటిషన్లపై తీర్పు రిజర్వ్



అమరావతి: ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు ( తీర్పును రిజర్వు చేసింది. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు తీర్పును మంగళవారం ఇస్తామని తెలిపింది. ఎన్నికల పోలింగ్ సమయంలో పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేయగా.. అడ్డుకోబోయిన తెదేపా ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. అలాగే, ఈవీఎం ధ్వంసం చేసి బయటకు వస్తున్న సమయంలో ఓ మహిళపైనా దుర్భాషలాడారు. కారంపూడిలో సీఐపై దాడి చేసిన ఘటనలో ఎమ్మెల్యే పిన్నెల్లిపై కేసులు నమోదయ్యాయి.
ఈ మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టులో పిన్నెల్లి పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఉద్దేశపూర్వకంగానే పిటిషనర్‌పై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారన్నారు. ఈవీఎంను పగలగొట్టిన కేసులో జూన్ 6 వరకు అరెస్టు చేయవద్దంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను నెరవేరకుండా పోలీసులు చూస్తున్నారన్నారు. పోలీసుల తరఫున పీపీ వై.నాగిరెడ్డి వాదనలు వినిపించారు. ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించే సమయంలో హైకోర్టు విధించిన షరతులను పిన్నెల్లి ఉల్లంఘించారన్నారు. అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వుల ఎత్తివేతకు చర్యలు తీసుకోవాలని పల్నాడు ఎస్పీ నుంచి తనకు సూచనలు అందాయన్నారు. పిన్నెల్లి తీవ్ర నేరాలకు పాల్పడ్డారని కోర్టుకు తెలిపారు. మధ్యంతర బెయిలు మంజూరు చేయవద్దని కోరారు. ఓట్ల లెక్కింపు రోజున అల్లర్లు సృష్టించే అవకాశం ఉందన్నారు. పిన్నెల్లి దాడి బాధితుడు సీఐ నారాయణస్వామి తరఫు న్యాయవాది అశ్వనీకుమార్ వాదనలు వినిపించారు. హత్యాయత్నం వంటి తీవ్ర నేరాలకు సంబంధించిన కేసుల్లో అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడాన్ని ఓ కేసులో సుప్రీంకోర్టు తప్పుపట్టిందని గుర్తు చేశారు. బెయిలు మంజూరు సమయంలో పిన్నెల్లి పూర్వ నేర చరిత్రను సైతం పరిగణనలోకి తీసుకోవాలని కోర్టును కోరారు. 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లోనూ పిన్నెల్లి ఇదే తరహా నేరాలకు పాల్పడ్డారని కోర్టు దృష్టికి తెచ్చారు. అలాంటి వ్యక్తికి బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు

### మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి మృతి పట్ల
## చంద్రబాబు సంతాపం



అమరావతి:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంతి యెర్నేని సీతాదేవి మృతి పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. సీతాదేవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాడు ఎన్టీఆర్ క్యాబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా సీతాదేవి తనదైన ముద్రవేశారని చంద్రబాబు కొనియాడారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. యెర్నేని సీతాదేవి ఇవాళ ఉదయం హైదరాబాదులోని నివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు. ముదినేపల్లి (ప్రస్తుతం ఏలూరు జిల్లా) నుంచి రెండు పర్యాయాలు ఆమె ఎమ్మెల్యేగా గెలిచారు. ఆమె 2013లో బీజేపీలో చేరారు.

### జగన్, ఆయన బంధువుల అండతో
## జవహర్‌రెడ్డి భూ కుంభకోణం



విజయవాడ: ఉత్తరాంధ్రలో పెద్ద ఎత్తున భూదోపిడీ జరిగినా చర్యల్లేవని తెదేపా నేత, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. సీఎస్ జవహర్‌రెడ్డి ప్రమేయంపై ఆధారాలున్నా చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో బొండా ఉమా మాట్లాడారు. సీఎం జగన్, ఆయన బంధువుల అండతో సీఎస్ జవహర్‌రెడ్డి భూ కుంభకోణానికి పాల్పడ్డారు. భోగాపురం మండలంలో సీఎస్ రూ.2వేల కోట్ల స్కామ్ చేశారు. జీవో 596 ద్వారా డీఫామ్ పట్టాలను కొట్టేస్తున్న తీరుపై విచారణ లేదా?ఎన్నికల సమయంలో అధికార దుర్వినియోగంపై తీసుకున్న చర్యలేవీ?ఈసీకి చాలాసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. సీఈవో స్పందించనందున జవహర్‌రెడ్డి అక్రమాలపై దిల్లీలో సీఈసీకి ఫిర్యాదు చేస్తాం. సీఎస్ బాధ్యతల నుంచి ఆయన్ను తప్పించాలి. అవసరమైతే హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరపాలి. డీ పట్టాలన్నీ సీజ్ చేసి అధికారులందరిపైనా విచారణ జరపాలి. ఆరోపణలు చేసిన వారిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. సీఎస్, ఆయన కుమారుడు, తాడేపల్లి పెద్దలు కలిసి భూదోపిడీకి పాల్పడ్డారు. నిజాలు వెలికితీసిన వ్యక్తులను సీఎస్ బెదిరిస్తున్నారు. జవహర్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మా ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలి అని బొండా ఉమా డిమాండ్ చేశారు.

## కార్డెన్ సెర్చ్‌లో 23 మంది అరెస్టు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్ల ఆధ్వర్యంలో నిర్బంధ తనిఖీలు జరిగాయి. ఎన్నికల రోజు, తర్వాత జరిగిన ఘర్షణలు దృష్టిలో పెట్టుకొని విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎన్నికల వేళ మాచర్లలో పెట్రోలు బాంబులు, రాళ్లు, బీరు సీసాలు దొరకడంతో ఈసారి ఎలాంటి ఘర్షణలకూ తావు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈనెల 24నుంచి రాష్ట్రవ్యాప్తంగా 502ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఆయా జిల్లాల్లోని ముఖ్యమైన ప్రాంతాలు, గ్రామ శివారు ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేశారు. అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, రికార్డులు లేని వస్తువులు, వాహనాలు గుర్తించేందుకు సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 2,602సరైన పత్రాలు లేని వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 23మంది అరెస్టు చేయగా.. పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. 307 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని నాటుసారాకు ఉపయోగించే 93,600లీటర్ల ఊటబెల్లం ధ్వంసం చేశారు. ఒక నాటు తుపాకీని సైతం స్వాధీనం చేసుకున్నారు.

## సీఎం జగన్‌పై రాయి దాడి కేసు
### నిందితుడి బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

విజయవాడ: సీఎం జగన్‌పై రాయి దాడి కేసులో నిందితుడు సతీశ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. 8వ అదనపు జిల్లా న్యాయస్థానంలో నిందితుడి తరఫు న్యాయవాది సలీం వాదనలు వినిపించారు. సతీశ్‌ను పోలీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం తీర్పును న్యాయమూర్తి రిజర్వు చేశారు. దీనిపై మంగళవారం ఉత్తర్వులు వెల్లడించే అవకాశముంది.

## ఈ సీఎస్ వద్దు
### కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు లేఖ రాసిన కనకమేడల



టీడీపీ నేత కనకమేడల రవీంద్రకుమార్ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ కు లేఖ రాశారు. ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి ప్రభుత్వ అసైన్డ్ భూములను పెద్ద ఎత్తున కొనుగోలు చేశారని వెల్లడించారు. తన కుమారుడు, బినామీల పేరిట సీఎస్ భూములు కొన్నారని వివరించారు. ఆ విధంగా సీఎస్ 800 ఎకరాలు కొనుగోలు చేశారని కనకమేడల తెలిపారు. ఇప్పుడు భూముల రిజిస్ట్రేషన్ కోసం అధికారులను ప్రభావితం చేస్తున్నారని తన లేఖలో పేర్కొన్నారు. సీఎస్ అధికార యంత్రాంగాన్ని, తన అధికారాలను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఆయన ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని తెలిపారు. ఈ నేపథ్యంలో, కౌంటింగ్ సజావుగా సాగడంపై ప్రతిపక్షాలకు అనుమానం ఉందని కనకమేడల వెల్లడించారు. సీఎస్ వ్యవహార శైలి ఓట్ల లెక్కింపుపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎస్ ని తొలగించి సీబీఐ విచారణకు ఆదేశించాలని సీఈసీని కోరారు.

# మోడీ బస బిల్లులు మేమే చెల్లిస్తాం

● కర్ణాటక ప్రభుత్వం ప్రకటన

● మైసూరులో ఓ హొటల్ బిల్లు చెల్లించకపోవడంపై చర్చ

బెంగళూరు: మైసూరులో గతేడాది ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ప్రధాని మోదీ బస చేసిన ఓ హోటల్ వ్యవహారం తాజాగా చర్చనీయాంశమైంది. ఆ రోజు హోటల్ బిల్లు రూ.80లక్షలు ఇంకా చెల్లించక పోవడమే ఇందుకు కారణం. దీనిపై తాజాగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. పెండింగులో ఉన్న ఆ బిల్లును కర్ణాటక ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేసింది. రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి ప్రముఖులు వచ్చినప్పుడు ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం సంప్రదాయం. కానీ, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ప్రాజెక్ట్ టైగర్ కార్యక్రమాన్ని ఎన్టీసీఏ ఏర్పాటు చేసింది. అందులో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనలేదు. అయినప్పటికీ ఆ బిల్లును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది అని రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే వెల్లడించారు. ప్రాజెక్టు టైగర్ మొదలై 50ఏళ్లు పురస్కరించుకొని గతేడాది ఏప్రిల్లో మైసూరులో ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి దాదాపు రూ.3కోట్లు ఖర్చు అంచనా వేసినప్పటికీ.. అది రూ.6.33కోట్లకు చేరుకుంది. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ రూ.3కోట్లు చెల్లించగా.. మిగతావి పెండింగులోనే ఉన్నాయి. అయితే, ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. మైసూరులోని రాడిసన్ బ్లూ హోటల్లో బస చేశారు. ఇప్పటికీ ఆ హోటల్ బిల్లు రూ.80 లక్షలు చెల్లించలేదు. దీంతో వాటిని రాబట్టేందుకు న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు హోటల్ యాజమాన్యం సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని చక్కదిద్దే పనిలో పడింది.

# జూన్ 2 తర్వాత తెగిపోనున్న ఉమ్మడి బంధం

● ఇంకా తేలని హైదరాబాద్‌లో ఆస్తుల పంచాయితీ ● 2016లోనే 90 శాతం కార్యాలయాలు తెలంగాణ నుంచి ఏపీకి ● ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు ఉంచాలని డిమాండ్లు ● ఏపీ ప్రభుత్వం పట్టించుకోనందునే ఈ పరిస్థితి అని వాదనలు ● పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయి




తెలంగాణ బ్యూరో: ఆంధ్రప్రదేశ్ తెలంగాణ విభజన జరిగి దాదాపు 10 ఏళ్లు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం హైదారాబాద్ 10 ఏళ్లపాటు ఉమ్మడి రాజ,దాగా నిర్ణయించారు. ఈ మేరకు 2014 జూన్ 2 నుంచి 2024 జూన్ 1 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. జూన్ రెండో తేదీతో ఈ గడువు ముగియనుంది. దాని తరు వాత హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుంది. ఈ క్రమంలోనే హైదారాబాద్లోని ఏపీ కార్యాలయాలు అన్నీ ఆ రాష్ట్రానికి మార్చుతున్నారు. 2016లోనే 90 శాతం కార్యాలయాలు తెలంగాణ నుంచి ఏపీకి మారిపోయాయి. తాజాగా ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి కర్నూలుకు మార్చారు. రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లైనా ఆస్తుల పంపిణీ మాత్రం పూర్తి కాలేదు. విభజన సమయంలో రెండు రాష్ట్రాలకు ఇచ్చిన హామీలు సైతం పూర్తి స్థాయిలో అమలు కాలేదు. విభజన హామీలు, ఆస్తుల పంపిణీపై ఏపీ ప్రభుత్వం పట్టించుకోలేదనే వాదన వినిపిస్తోంది. జూన్ 2తో ఉమ్మడి రాజధాని అంశం ముగియనుంది. దీనిని కొనసాగించే అవకాశం ఉన్న ఏపీ ప్రభుత్వం, రాజకీయ పార్టీలు పట్టించుకోలేదన్న వాదన ఉంది. వైసీపీకి కేంద్రంలో పెద్దలతో సత్సంబంధాలు ఉన్నాయి. టీడీపీ సైతం ప్రస్తుతం పొత్తులో ఉండడంతో కేంద్రంతో మాట్లాడి హైదరాబాద్ను మరో ఐదేళ్లు ఉమ్మడి రాజధానిగా పొడిగించే ప్రయత్నం చేయాల్సి ఉందని మెజారిటీ నిపుణులు భావించారు.

కానీ దీనిపై ఏపీ అధికార, ప్రతి పక్షాలు ఇప్పటి వరకు స్పందించలేదు. ఏపీ ప్రభుత్వం ఉమ్మడి రాజధాని విషయంపై చేతులు ఎత్తేసినట్టుగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు పూర్తిగా పరిష్కారం అవలేదు. ఆర్టీసీ ఆస్తుల వివరాల లెక్క తేలలేదు. విభజన చట్టంలో ఆర్టీసీ ఆస్తులను 10 ఏళ్లలోగా పరిష్కరించుకోవాలని చెప్పకపోవడంతో తెలంగాణ ప్రభుత్వం దానికి అనుకూలంగా మార్చుకుంది. అలాగే తెలంగాణ నుంచి ఏపీకి రూ.5 వేల కోట్ల విద్యుత్ బకాయిలు రావాల్సి ఉంది. వీటిని సైతం ఏపీ రాబట్టుకోలేకపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఉద్యోగుల పంపిణీ కూడా అసంపూర్ణంగానే జరిగింది.

**మూడు రాజధానుల పాట**

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. పరిపాలన రాజధానిగా విశాఖపట్నం, శాసన రాజధానిగా అమరావతి, న్యాయరాజధానిగా కర్నూలును ప్రకటించింది. అయితే దీనిపై కేసులు నడుస్తుండంతో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. ఎన్ని అడ్డొంకులు వచ్చినా మూడు రాజధానులు అమలు చేస్తామని చెబుతున్న వైసీపీ.. విశాఖ పట్నంలో ఇప్పటికే క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేసింది. 2024 ఎన్నికల్లో గెలిచిన అనంతరం విశాఖ నుంచే పాలన సాగిస్తామని వైఎస్ జగన్ సైతం చెప్పుకొచ్చారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమరావతినే రాజధానిగా చేసి పాలన అందిస్తామని చంద్రబాబు సైతం చెప్పడంతో ఏపీ రాజధానిపై ఏర్పడిన సందిగ్ధత వీడడం లేదు.

**ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ను కొనసాగించాలి**

తెలంగాణ, హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ను కొనసాగించాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ ఇటీవల కోరారు. హైదరాబాద్ను మరో పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని లక్ష్మీనారాయణ సోషల్ మీడియా ఎక్స్ ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏపీకి రాజధాని లేదని, ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిగణిస్తూ మరో పదేళ్ల పాటు హైదరాబాద్ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కోరారు.

# సీఎం జగన్‌పై రాయి దాడి కేసు

**నిందితుడి బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు**



విజయవాడ: సీఎం జగన్పై రాయి దాడి కేసులో నిందితుడు సతీశ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్పై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. 8వ అదనపు జిల్లా న్యాయస్థానంలో నిందితుడి తరఫు న్యాయవాది సలీం వాదనలు వినిపించారు. సతీశ్ను పోలీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం తీర్పును న్యాయమూర్తి రిజర్వు చేశారు. దీనిపై మంగళవారం ఉత్తర్వులు వెల్లడించే అవకాశముంది.

## అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు.. 67 బైకులు స్వాధీనం

నల్గొండ: బైకుల చోరీకి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను నల్గొండ పోలీసులు అరెస్టు చేశారు. ఐదుగుర్ని అదుపులోకి తీసుకొని, వారి నుంచి 67 బైకులు, 5 సెల్ఫోన్లు, నకిలీ పిస్టల్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులంతా పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన వారిగా గుర్తించారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ ముఠా గత కొంతకాలంగా చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# పాకిస్థాన్ భారీ టెర్రర్ ఆపరేషన్

● 23 మంది ఉగ్రవాదులు హతం ● ఏడుగురు సైనికులు మృతి

ఇస్లామాబాద్: ఉగ్రవాదాన్ని పెంచిపోషించిన పాకిస్థాన్కి అదే ఉగ్రవాదం తలనొప్పిలా మారింది. తాజాగా అక్కడి సైన్యంపై తుపాకులతో దాడులకు దిగిన ఉగ్రవాదులను పాక్ సైన్యం టెర్రర్ ఆపరేషన్ నిర్వహించి మట్టుబెట్టింది. మే 26, 27 తేదీల్లో జరిగిన ఆపరేషన్లో.. 23 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఎదురుకాల్పుల్లో ఏడుగురు సైనికులు వీర మరణం పొందారు. సైన్యం తెలిపిన వివరాల ప్రకారం.. నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్కి అనుబంధంగా ఉన్న 23 మంది ఉగ్రవాదులను మూడు వేర్వేరు ప్రాంతాల్లో పాక్ సైన్యం కాల్చి చంపింది. సమస్యాత్మక వాయువ్య ప్రావిన్స్ ఖైబర్ పఖ్తుంక్వాలో కాల్పులు జరిగాయి. ఆఫ్ఘనిస్తాన్ నుండి కార్యకలాపాలు నిర్వహిస్తూ, టీటీపీకి అనుబంధంగా ఉన్న ఉగ్రవాదుల జాడ కనుక్కునే ప్రయత్నంలో భాగంగా ఆది, సోమవారాల్లో ఈ పోరాటం జరిగిందని పాకిస్తాన్ ఆర్మీ ప్రకటనలో పేర్కొంది. ఖైబర్ పఖ్తున్ఖ్వా ప్రావిన్స్లో మూడు వేర్వేరు ఆపరేషన్లలో భద్రతా దళాలు 23 మంది ఉగ్రవాదులను చంపాయి. పెషావర్ సమీపంలోని హసన్ ఖేల్ ప్రాంతంలోనే ఏకంగా ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఘర్షణలో ఓ సైనికుడు, అధికారి మృాఎతి చెందారు. మరో ఆపరేషన్లో పాకిస్తాన్ దళాలు ఉగ్రవాదుల ప్రణాళికను భగ్నం చేసి మెరుపు దాడులు చేశాయి. ఈ ఘటనలో పది మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మూడో ఘర్షణ ఖైబర్ జిల్లాలోని బాగ్ ప్రాంతంలో జరిగింది. ఇందులో భద్రతా దళాలు ఏడుగురు ఉగ్రవాదులను హతమార్చగా, ఇద్దరు గాయపడ్డారు. ఈ దాడిలో ఐదుగురు జవాన్లు మరణించారు. చనిపోయిన ఉగ్రవాదుల నుండి ఆయుధాలు, మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఎవరైనా ఉగ్రవాదులు కనిపిస్తే వారిని అంతమొందించేందుకు ఆపరేషన్లు చేపడుతున్నట్లు పాక్ సైన్యం తెలిపింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన పాకిస్థాన్పైకి వారే తిరగబడటంతో దేశంలోని వందల సంఖ్యలో అమాయకపు ప్రజలు బలవుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**విపక్ష నేతలు, మీడియా యజమానుల ఫోన్లను కూడా వదల్లే**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాధాకిషన్ రావు వాంగ్మూలంలో పలు సంచన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ సిబ్బంది, జానారెడ్డి కొడుకు రఘువీర్ రెడ్డి ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు వాంగ్మూలంలో రాధాకిషన్ రావు పేర్కొన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా పలువురు మీడియా యజమానులు ఫోన్లు, వ్యాపారుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసినట్లు కిషన్ రావు పేర్కొన్నారని సమాచారం. గద్వాల, కోరుట్ల, మానకొండురుకు చెందిన విపక్ష నేతల ఫోన్లు, అదేవిధంగా కన్ స్ట్రక్షన్, రియల్ ఎస్టేట్ కంపెనీలకు చెందిన పలువురు వ్యాపారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశామంటూ రాధాకిషన్ రావు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. కాగా, ఫోన్ ట్యాపింగ్ విషయమై పలువురు నేతలు మాట్లాడారు. ఫోన్లు ట్యాప్ చేయడం దుర్మార్గం అని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృాఎష్ణ అన్నారు. రాజకీయ స్వార్థం కోసం అడ్డదారులు తొక్కిన ప్రతి ఒక్కరిని అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా ఇందుకు మినహాయింపు కాదన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. రాజయ్య బర్తరఫ్తో ఈ విషయం కన్ఫామ్ అయిందని గుర్తుచేశారు. చరిత్ర హీనుడుగా కేసీఆర్ మిగిలిపోతారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశం దేశభద్రతకు సంబంధించిన విషయమని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. నిజంగానే ట్యాపింగ్కు పాల్పడితే వారికి శిక్ష పడాల్సిందేనని అన్నారు. అయితే.. ఈ అంశాన్ని ఎవరూ రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ఇంతకంటే ఎక్కువ మాట్లాడనని ఆర్ఎస్పీ చెప్పారు. కేసీఆర్ హయాంలో రాక్షస రాజ్యం నడిచిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వ్యాపారులు, సినిమా వాళ్ల ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఎమ్మెల్సీ నవీన్ కు ఇందులో భాగస్వామ్యం ఉంది. కేసీఆర్ వ్యక్తుల స్వేచ్ఛను హరించారు. కల్వకుంట్ల ఫ్యామిలీ ఎవరికి ఇష్టమొచ్చినట్లు వాళ్లు ఫోన్లను ట్యాప్ చేశారు. ఇందులో కాంగ్రెస్ నేతలున్నా క్షమించేది లేదు అని అన్నారు.

# పాపువా న్యూగినీలో 2,000 మంది సజీవ సమాధి

● కొండచరియలు విరిగి పడిన ఘటన ● శిథిలాల కింద మరెందరున్నట్లు ఐరాసకు సమాచారం



పావువా : పావువా న్యూగినీ లో కొండచరియలు విరిగి పడిన ఘటనలో సజీవ సమాధి అయిన వారి సంఖ్య భారీగా పెరిగి వేలకు చేరింది. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వం ఐరాసకు వెల్లడించింది. కొండచరియలు విరిగి పడిన ఘటనలో 2,000 మంది ప్రజలు సజీవ సమాధి అయ్యారు అని ఆ దేశంలోని నేషనల్ డిజాస్టర్ సెంటర్నుంచి ఐరాస ఆఫీస్కు సమాచారం వెళ్లింది. ఈ మేరకు సోమవారం ఉదయం లేఖను ఆ కార్యాలయానికి పంపింది. దాదావు 200 చదరవు కిలోమీటర్ల పరిధిలో ఈ బీభత్సం సంభవించింది. కొన్ని చోట్ల 8 మీటర్ల ఎత్తున శిథిలాలు కుప్పలు పడినట్లు తెలుస్తోంది.

ఇప్పటికీ చాలా చోట్ల కొండచరియలు విరిగిపడుతుండటంతో.. శిథిలాల కిందే ఉండిపోయిన క్షతగాత్రుల ప్రాణాలకు, సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృాఎందాలకు సవాల్గా మారింది. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సైన్యం, ఇతర బృాఎందాలను కూడా సిద్ధం చేస్తున్నారు. మిత్రదేశాలు అందించే సాయాన్ని డిజాస్టర్ సెంటర్ ద్వారా సమన్వయం చేసుకొంటామని అక్కడి ప్రభుత్వం పేర్కొంది. శుక్రవారం తెల్లవారు జామున ఈ దేశంలోని ఎంగా ప్రావిన్స్లోని యంబాలి గ్రామంపై మౌంట్ ముంగాల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దెబ్బకు ఆ ప్రావిన్స్లో చాలా ప్రాంతాలు తుడిచి పెట్టుకుపోయాయి. తొలుత పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయని భావించారు. కానీ, భారీ భవనాలు, పంటలు కూడా వీటి కింద చిక్కుకుపోయినట్లు తేలింది. ఈ ప్రమాదం ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై కూడా ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. పోర్గెర మైన్కు వెళ్లే ప్రధాన జాతీయ రహదారి ఈ ఘటనలో తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా రవాణాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

# మ్యానిఫెస్టోలో వాగ్దానాలను అవినీతి అనలేం

● ఎన్నికల చట్టాల ప్రకారం అవినీతి కిందకు రావు ● పరోక్షంగా ప్రజలకు ఆర్థిక సహాయం చేసినట్లనటం సరికాదు ● ఈ వాదన విచిత్రంగా ఉందని అభిప్రాయపడిన ధర్మాసనం ● గిన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టీకరణ



డిల్లీ: రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేసే వాగ్దానాలు ఎన్నికల చట్టాల ప్రకారం అవినీతి కిందకు రావని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అవి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు ఆర్థిక సహాయం చేసినట్లు అవుతుందని, అంతేకాకుండా పార్టీ అభ్యర్థి కూడా అవినీతి చేయడంతో సమానమని పిటిషనర్ చేసిన వాదనను తోసివుచ్చింది. ఈ వాదన విచిత్రంగా ఉందని అభిప్రాయపడిన జస్టిస్ సూర్యకాంత, జస్టిస్ వీకే విశ్వనాథన్లతో కూడిన ధర్మాసనం.. తగిన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొంది. రాజకీయ పార్టీల ఉచితాలు కు సంబంధించిన ఓ కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది. కర్ణాటకలో గతేడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చింది. చామరాజనగర్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బీ జెడ్ జమీర్ అహ్మద్ఖాన్ గెలుపొందారు. అయితే, ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఐదు హామీలు అవినీతి కిందకే వస్తాయని, అందుకే ఆ పార్టీ నుంచి గెలుపొందిన జమీర్ను పక్కన పెట్టాలని కోరుతూ శశాంక జె. శ్రీధర అనే ఓటరు స్థానిక హైకోర్టును ఆశ్రయించాడు.

దీనిపై విచారించిన కర్ణాటక హైకోర్టు.. తాము అమలు చేయాలనుకుంటున్న విధానాల గురించి ఏదైనా పార్టీ ప్రకటించడాన్ని ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 కింద అవినీతిగా పరిగణించలేమని పేర్కొంది. వాటిని సంక్షేమ విధానాలుగానే చూడాలని, ఆర్థికపరంగా అవి సరైనవేనా, కాదా అనేది వేరే విషయమని అభిప్రాయపడుతూ పిటిషన్ను కొట్టివేసింది. దీనిని సవాలు చేస్తూ శశాంక సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. సర్వోన్నత న్యాయస్థానం కూడా ఆయన వాదనను తోసివుచ్చింది.

# కౌంటింగ్ సెంటర్లలో అలజడికి భారీ కుట్ర

**సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అనుమానాలు**



అమరావతి... ఏపీలో ఎన్నికలు ఎంత ఉద్రిక్తంగా జరుగుతున్నాయో చెప్పాల్సిన పని లేదు. ఎన్నికలు ముగిసిపోయినా దాడులు, దౌర్జన్యాలు తగ్గడం లేదు. కౌంటింగ్ రోజు, అనంతరం ఇంకా తీవ్రమైన పరిణామాలు ఉంటాయన్న ఉద్దేశంతో భద్రతను కట్టు దిట్టం చేస్తున్నారు కేంద్ర బలగాలను మోహరిస్తున్నారు. కౌంటింగ్ సెంటర్లలోనూ గందరగోళం సృాఎష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాలతో లోపల కూడా పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ కీలకమైన అనుమానాల్ని వ్యక్తం చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థుల తరవున కౌంటింగ్ ఏజెంట్లను తమ వారిని పంపి రగడ సృాఎష్టించేందుకు కొన్ని పార్టీల అభ్యర్థులు ప్రయత్నిస్తున్నాయని ఆయన అనుమానిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రధాన రాజకీయ పార్టీలు... ఆషామాషీగా ఎన్నికల్లో నిలబడిన స్వతంత్ర అభ్యర్థులతో ఒప్పంద చేసుకుని వారి తరవున తమ వారిని కౌంటింగ్ ఏజెంట్లుగా కౌంటింగ్ కేంద్రాల్లోకి పంపే ప్రయత్నాల్లో ఉన్నాయని తనకు తెలిసిందని వీవీ లక్ష్మీనారాయణ ఎక్స్లో ట్వీట్ చేశారు. ఇది కౌంటింగ్ హాళ్లలో ఉద్రిక్తతకు.. దారి తీసే ప్రమాదం ఉందన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల వివరాలను అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని అందరి దగ్గర నోటరీతో కూడిన అఫిడవిట్ తీసుకోవాలని ఈసీని జేడీ లక్ష్మీనారాయణ కోరారు. ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా రాకపోతే కొంత మంది అభ్యర్థులు ఘర్షణలకు దిగే అవకాశం ఉందని ఇప్పటికే ఇంటలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది. అదే సమయంలో రాయలసీమ నుంచి పలువురు రిటర్నింగ్ అధికారులపైనా తీవ్ర ఒత్తిళ్లు ఉన్నాయి. పలువురు తమకు సెలవులు ఇవ్వాలని.. ఐఏఎస్ అధికారులను రిటర్నింగ్ అధికారులుగా నియమించాని కోరుతూ మ్తున్నారు.

ఇప్పటికే ఒకరిద్దరు సెలవుపై వెళ్లినట్లుగా తెలుస్తోంది. ఈ కౌంటింగ్ ఒత్తిడిని తట్టుకోవడం చిన్న విషయం కాదని.. ఏ చిన్న లోపం జరిగినా అదో పెద్ద విషయంగా మారి తన కుర్చీ కిందకే నీళ్లు తెస్తుందని ఎక్కువ మంది అధికారులు మథన పడుతున్నారు. కౌంటింగ్ ఏజెంట్ల విషయంలో ఈసీ ఇప్పటికే కీలక నిర్ణయాలు తీసుకుంది. నేర చరిత్ర ఉన్న వారిని అనుమతించే అవకాశం కనిపించడం లేదు. వీవీ లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీ తరవున విశాఖ నార్త్ నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన పార్టీ తరవున పలువురు అభ్యర్థులు ఇతర చోట్ల నామినేషన్లు వేశారు.

## తెలంగాణ అధికారిక చిహ్నంలోనూ కీలక మార్పులు

● చిత్రకారుడు రుద్ర రాజేశంతో రేవంత్ చర్చలు

● తెలంగాణ అధికారిక చిహ్నంలోనూ మార్పులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పదో అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని కూడా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. తెలంగాణ తల్లి, రాష్ట్ర చిహ్నాన్ని మార్చాలని రాష్ట్ర కేబినెట్లో ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవం ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీసుకువస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. త్తందార్లపై తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ, రజాకార్లపై తుపాకీ ఎక్కుపెట్టిన మల్లు స్వరాజ్యం వంటి వారి ఉద్యమస్ఫూర్తి కనిపించేలా విగ్రహం రూపుదిద్దుకుంటున్నట్లు పేర్కొన్నాయి. తెలంగాణ చిహ్నంలోనూ ఉద్యమ స్ఫూర్తి, అమరవీరుల త్యాగాలు ప్రతిబింబించేలా మార్పులు చేస్తున్నారు. గతంలో రేవంత్ రెడ్డి రాచరిక పోకడల్ని తీసేస్తామని ప్రకటించారు. తెలంగాణ చిహ్నంపై తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. పలు నమూనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేసి కొత్త చిహ్నం రెడీ చేయిస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో ఫైనల్ చేసి రెండో తేదీన అవతరణ దినోత్సవం రోజున ప్రకటించే అవకాశం ఉంది. ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను, తెలంగాణ సాధనలో పనిచేసిన వాళ్లను ఘనంగా సన్మా నించాలని భావిస్తున్నారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది తామేనని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి ఉత్సవాలు కావడంతో అత్యంత భారీగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ పాటను తెలంగాణ గీతంగా ప్రకటించారు. ఇప్పుడు దానికి ట్యూన్ కంపోజ్ చేయిస్తున్నారు. రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ చేతుల మీదుగా జూన్ 2న రాష్ట్ర గీతాన్ని రిలీజ్ చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోనియా గాంధీ చేతుల మీదుగా వీటిని విడుదల చేయనున్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవం ప్రతిబింబించేలా.. చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం ఉంటాయని చెబుతున్నారు.

# ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన కాంగ్రెస్

● ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల మధ్య సమన్వయ లోపం ● ఒకరిపై ఒకరు ఆరోపణలు

● జిల్లా పార్టీ అధ్యక్షుడిపై, అభ్యర్థులపై ఎంపీ అభ్యర్థి ధ్వజం ● ఈ పరిస్థితుల్లో ఏ పార్టీకి లాభం?

ఏలూరు,సూర్య బ్యూరో : ఏలూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దైన్యంగా మారింది. ఎన్నికలకు ముందే చేతులె త్తేసినట్లయింది. ఏలూరు ఎంపీ అభ్య ర్థిగా కావూరి లావణ్య పోటీ చేశారు. ఏలూరు జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులు కూడా పోటీకి దిగారు. తొలుత కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జిల్లాకు మూడుసార్లు వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే వి ఆర్ ఎలిజ హైదరాబాదులో షర్మిల సమక్షంలో పార్టీలో చేరి, మళ్లీ చింత లపూడి నుండి పోటీ చేశారు. ఆ తర్వాత నుండి ఎంపీ అభ్యర్థిని ఒక్కరే ప్రచారం చేశారు. ఇకపోతే ఎమ్మెల్యే సీటు కోసం తనను కోటి రూపాయలు ఎంపీ అభ్యర్థి డిమాండ్ చేశారని దెందులూరు అసెంబ్లీ అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి ఆరోపించారు. డిసిసి అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థులు తనను డబ్బు డిమాండ్ చేశారని, ఎన్నికల్లో సహకరించలేదని,కలిసి సరిగా ప్రచారానికి కూడా రాలేదని లావణ్య ఆరో పించారు. ఒకరిద్దరు అభ్యర్థుల మినహా తనకు ఎవరూ సహకరించలేద న్నారు. దీనిని రాజనాల రామ్మోహన్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థులు పాత్రికే యుల సమావేశం పెట్టి ఖండించారు. బుట్టాయిగూడెం లో కాంగ్రెస్ నాయ కులు కూడా ఎంపీ అభ్యర్థిని పై ఆరోపణలు చేశారు. డిసిసి అధ్యక్షుడు పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ విధంగా ఒకరి పై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. చివరకు పిసిసి అధ్యక్షురాలికి ఎంపీ అభ్యర్థినిపై ఫిర్యాదు చేస్తామని వారనగా, తాను కూడా డిసిసి అధ్యక్షుడు, మరి కొందరిపై ఫిర్యాదు చేస్తానని ఆమె ప్రకటించడం జరిగింది. ఈ విధం గా ఎన్నికల్లో జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల మధ్య పూర్తిగా సమన్వ య లోపం కనిపించింది. వారిని నడిపించే నాయకుడు కానీ, పరిశీలకులు కానీ, సమన్వయకర్తలు కానీ ఎవరూ లేరు. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏలూరు జిల్లాలో తయారయింది.

దీనితో ఆ పార్టీకి ఉన్న కొద్దిపాటి ఓట్లు ఏ పార్టీ వైపు వెళ్లాయో అనే మీమాంస ఎదురైంది. క్రాస్ ఓటింగ్ జరిగి ఉంటుందని ఆ పార్టీలో కొందరు భావిస్తున్నారు. కాగా అధికార వైసీపీకి వ్యతిరేకంగా రంగం లోకి దిగిన కాంగ్రెస్ పరిస్థితి చివరకు దైన్యంగా మారింది. జిల్లాలో అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆ పార్టీ పరిస్థితి మరింత దిగజారింది.

ఆరోగ్య రంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అనేక విషయాలు ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో మనం వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలు కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యం ఇంకా దూరంగా వుంది. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నాము. ఫార్మా, వ్యాక్సిన్ ల రంగాల్లో ముందంజ వేసాము. కానీ మొత్తం మీద ఆరోగ్య రంగం అసమానతలతో ఉంది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. అవి రక్తపోటు, దయాబెటిస్, ఊబకాయం . సర్వ సాధారణంగా కన్పిస్తున్న ఈ మూడు ప్రమాదకర వ్యాధుల్నించి రక్షించుకునేందుకు ఏం జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తపోటు, దయాబెటిస్, ఊబకాయం ప్రపంచమంతా నిత్యం ఎదురవుతున్న ప్రధాన సమస్య. పోటీ ప్రపంచంలో నిత్యం

## ఆరోగ్య సంరక్షణ పట్ల జాగరూకత అవసరం

ఎదురవుతున్న సవాళ్లు, కాలంతో పోటీ పడుతూ క్షణం తీరిక లేకుండా గడిపే పరిస్థితి, మానసిక విశ్రాంతి పూర్తిగా కరువై అనారోగ్యాల్ని కొని తెచ్చుకుంటున్న వైనం. వెరసి మనిషి జీవితాన్ని అన్ని విధాలుగా సవాలు చేస్తున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేది చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్య వెంటాడుతున్నాయి. ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి బీపీ, 30 ఏళ్లు నిండిన ప్రతి 8 మందిలో ఒకరికి మధుమేహం ఉంటున్న పరిస్థితి ఉందంటే, ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకో వచ్చు. గ్రామాల్లో 26 శాతం, పట్టణాల్లో 30 శాతం మంది బీపీ బాధితులున్నారు అంచనా. అదే దయాబెటిస్ విషయానికొస్తే పల్లెల్లో 20 శాతం, పట్టణాల్లో 25 శాతం షుగర్ బాధితులున్నారు. చాలామంది అవగాహన లేక, నిర్లక్ష్యంతో మాత్రమే ఈ రెండు ప్రమాదకర జబ్బులు నియంత్రించు కోలేకపోతున్నారని తెలుస్తోంది. కేవలం ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయని సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు లోనవడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధి అభివృద్ధి చెందుతుందని చెప్పింది. ఊబకాయం ఒక రకమైన వ్యాధి. భారతదేశంలోని ప్రజలు దీనిని ఒక సమస్యగా భావిస్తారు. ఊబకాయాన్ని ఒక వ్యాధిగా పరిగణిస్తే, ప్రజలు ఊబకాయం బారిన పడకుండా ఉండటానికి ప్రయత్నాలు చేస్తారు.స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండటం అని నిర్వచించారు. శరీర కొవ్వు యొక్క ఖచ్చితమైన కొలత పొందడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధ మార్గం. బీఎంఐ , నడుము పరిమాణంలో కలిపి, శరీర కొవ్వు శాతాన్ని అంచనా వేయడానికి మార్గదర్శకంగా ఉపయోగించాలి. మీ ఎత్తు ఆధారంగా, బీఎంఐ ఆరోగ్యకరమైన బరువును గణిస్తుంది. ఇది శరీర బరువు కంటే మరింత ఖచ్చితమైన అంచనా కోసం ఎత్తు మరియు బరువు రెండింటినీ పరిగణనలోకి తీసుకుంటుంది. అధిక శరీర కొవ్వుతో కూడిన రుగ్మత ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఊబకాయం తరచుగా వ్యాయామం మరియు సాధారణ రోజువారీ కార్యకలాపాల ద్వారా బర్న్ చేయబడిన వాటి కంటే ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వస్తుంది. ఒక వ్యక్తి యొక్క బాడీ మాస్ ఇండెక్స్ 25 లేదా అంతకంటే ఎక్కువ ఉన్నప్పుడు, అప్పుడు ఊబకాయంఏర్పడుతుంది. శరీరంలో అధిక కొవ్వు తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఆహారం మరియు వ్యాయామం వంటి జీవనశైలి మార్పులు చికిత్సలో ప్రధానమైనవి. అదనపు కేలరీలు శరీరం ద్వారా కొవ్వుగా నిల్వ చేయబడతాయి. ప్రతిరోజూ ఎక్కువ కేలరీలు వినియోగించ పడుతున్నందున శరీరంలో అదనపు కొవ్వు నిల్వలను పొందడం కొనసాగిస్తుంది, ఇది ఊబకాయానికి దారితీస్తుంది మరియు అత్యంత తీవ్రమైన సందర్భాల్లో, అనారోగ్య ఊబకాయం. ఊబకాయం లక్షణాలు అనేక కాలాల తీవ్రమైన మరియు కొన్నిసార్లు ప్రాణాంతక వ్యాధులతో ముడిపడి ఉన్నాయి. భారతదేశంలో బీఎంఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బీఎంఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబకాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారిన పడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెకు కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బతింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి.మోకాలి నొప్పిస్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీరం బరువు మరింత పెరిగి, అప్పుడు కీళ్ళు పై భారం పడుతోంది. కీళ్లు, పాదాలు ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.కాలేయం, మూత్రపిండాలు నష్టం శరీరంలో ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది . ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయ వైఫల్యం అయి ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. ఊబకాయం వల్ల స్పెర్మ్ నాణ్యత కూడా తగ్గుతుంది, దీనిని ఒలిగోస్పెర్మియా అంటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంతవరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లు యోగా లేదా వ్యాయామం అలవాటుగా చేసుకోవాలి. ప్రతి రోజూ వాకింగ్ తప్పనిసరి చేసుకుంటే ఇంకా మంచిది. శారీరక వ్యాయామం లేకపోతే చిన్న వయస్సులోనే ఇలాంటి జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఉంది. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి. జంక్ ఫుడ్, సాచురేటెడ్ సుగర్స్, శీతల పానీయాలు, ఫాస్ట్ ఫుడ్, ఐస్ క్రీమ్, కొవ్వు పదార్థాలు పూర్తిగా మానాలి.

# తీన్మార్ మల్లన్నకు మద్దతెందుకిస్తున్నారు?

- సీపీఎం,ప్రొ.కోదండరామ్ మల్లన్న వెనుకెందుకు?
- గతంలో చేసిన అవినీతి ఆరోపణలు ఏమైనట్లు?
- ఆరోపణలకు రుజువులు చూపుతానన్న ఛాలెంజ్లు మర్చిపోయారా?
- సిపిఎంపై తీన్మార్ మల్లన్న చేసిన బహిరంగ ఆరోపణల సంగతేంటి?
- కాంగ్రెస్పైనా తన చపలత్వాన్ని ప్రదర్శించన మల్లన్న



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496.

కాంగ్రెస్ తో సీపీఎం పొత్తులో ఉంది.అందువల్ల గత శాసన సభ ఎన్నికల్లోనూ,పార్లమెంట్ ఎన్నికల్లోనూ సీపీఎం కాంగ్రెసుకు మద్ధత్తు ప్రకటించింది. రానున్న నల్గొండ, వరంగల్, ఖమ్మం, గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున చింతపండు మల్లన్న (అలియాస్ తీన్మార్ మల్లన్న)ను కాంగ్రెస్ తమ పార్టీ అభ్యర్థిగా నిర్ణయించింది. అతని గెలుపు కోసం మద్ధత్తు కోరుతూ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సీపీఎం పార్టీకి లేఖ రాయటంతో సీపీఎం పొత్తులో బాగంగా కాంగ్రెస్ అభ్యర్ధి తీన్మార్ మల్లనకు తమ సంపూర్ణ మద్ధత్తు తెలిపింది. ఇంత వరకు బానేవుంది. గతంలో సీపీఎం, కాంగ్రెస్, ప్రొ.నాగేశ్వర్, ప్రొ.కొందండరామ్ లపై తీన్మార్ మల్లన్న చేసిన అవినీతి ఆరోపణలు ఏమైనట్లు? : అయితే 14 నెలల క్రితం తన క్యూ న్యూస్ టివి ఛానల్ లో తీన్మార్ మల్లన్న సీపీఎం పార్టీ అగ్రశ్రేణి నాయకులు బీవీ రాఘవులు,తమ్మినేని వీరభద్రం,ప్రొఫెసర్ నాగేశ్వర్ ల పై బహిరంగంగా అనేక అవినీతి ఆరోపణలు చేశారు.10టివి అమ్మకంలో అవినీతికి పాల్పడి వేలకోట్లు అక్రమంగా ఆ నాయకులు తిన్నారు. నాదెగ్గర ఆ అవినీతికి సంబంధిచిన అన్ని ఆధారాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణ సంస్థను ఏర్పాటు చేస్తే తాను చేసిన ఆరోపణలకు రుజువులు చూపుతానని ఆయన బహిరంగంగా టీవీ ఛానల్ లో ఛాలెంజ్ చేశారు. ఆ నాడు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో ఈ వార్త పెద్ద సంచలనం కలిగించింది. 10టివి స్థాపనలో వామ పక్ష మద్ధత్తుదార్లు అనేకులు షేర్లు కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా వామపక్ష అభిమానులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) అభిమానులు ఉన్నారు.వారందరిలో ఈ వార్త సంచలనం కలిగించింది.షేర్లు కొనడంలో యూనైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) అనేక మందిని ప్రోత్సహించింది.10టివి స్థాపనలో ప్రముఖ పాత్ర వహించింది. 10టివిని కేసీఆర్ కాళ్ళ దెగ్గర తాకట్టు పెట్టారని.కాంట్రాక్టర్ రామేశ్వరావుకు 10టివిని అప్పగించి వేల కోట్ల రూపాయిలకు అక్రమంగా అమ్మేశారని ఆయన ఆరోపణలు గుప్పించారు.ఈ ఆరోపణలను సీపీఎం ఖండించింది.ఏ కారణలతో ఎవరికి ఎందుకు 10టివిని అమ్మవలసి వచ్చిందో ఇంతవరకు ప్రజలకు పూర్తివివరాలు, అసలు నిజాలు వెల్లడి కాలేదు. ఆ విషయం గత 14 నెలలుగా మరుగున పడింది.తిరిగి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సీపీఎం తీన్మార్ మల్లన్నకు మద్ధత్తు తెలపడంతో మరోసారి ఈ వివాదం వెలుగులోకి వచ్చింది. తీన్మార్ మల్లన్న గతంలో సీపీఎం కీలక నాయకులపై చేసిన బహిరంగ ఆరోపణలకు మీడియాలో క్షమాపణలు చెప్పలేదు.కనీసం తన ఆరోపణలను వెనుకకు తీసుకుంటున్నట్లు కూడా బహిరంగంగా ప్రకటించ లేదు.పైగా ఇంత వరకు తన యూట్యూబ్ ఛానల్ లో ఆయన చేసిన ఆరోపణల వీడియోను కూడా తొలగించ లేదు.అలాంటప్పుడు సీపీఎం ఏలా బేషర్తుగా తీన్మార్ మల్లన్నకు మదద్ధత్తు తెలుపుతుంది? అని ప్రొఫెసర్ నాగేశ్వర్ తన యాట్యూబ్ ఛానల్ లో తన ఆవేదనను వ్యక్తపరిచారు. తనపై అవినీతి ఆరోపణలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని, సాక్షాలు బయటపెట్టాలనీ ఆయన తీన్మార్ మల్లను డైరెక్ట్ గా ఛాలెంజ్ విసిరారు. తన వ్యక్తి గత ఇమేజీకి నష్టం కలిగేలా తీన్మార్ మల్లన్న చేసిన ఆరోపణలకు మద్ధత్తు ఇస్తున్న సీపీఎం కూడా తన నిజాయితీ పై పూర్తి వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. తీన్మార్ మల్లన్న వద్ద తనపై,సీపీఎం పార్టీ పై చేసిన అవినీతి ఆరోపణలకు సంబంధించిన స్పష్టమైన సాక్షాధారాల ఉన్నాయనీ ప్రకటించినందున వాటిని మీడియాకు బహిరంగపర్చాలనీ లేదా సీఎం రేవంత్ రెడ్డిని తన పై, ఇతర సీపీఎం ముఖ్య నాయకులపై విచారణ జరిపించమని కోరాలనీ, లేదా తాను తెలియక చేసిన ఆరోపణలను వెనెక్కు తీసుకుంటున్నట్లు బహిరంగంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజా జీవితంలో మాజీ ఎంఎల్సీగా,రాజకీయ విశ్లేషకుడిగా, సుధీర్గకాలం యూనివర్సిటీ ప్రొఫెసర్ గా పనిచేసిన తనపై సాక్షాధారాలు లేకుండా ఆరోపణలు చేయటం తీన్మార్ మల్లన్నకు తగదనీ. తన తప్పు తెలుసుకొవాలనీ, తాను క్షమార్పణలు కోరటం లేదు కానీ, కనీసం తాను అకారణంగా నిరాధార ఆరోపణలను చేసినందుకు తన మాటలను వెనక్కు తీసుకుంటున్నట్లు బహిరంగా ప్రజల ముందు ప్రకటించాలని అప్పుడే నాయకుడిగా ఆయన హుందాతనం పెరుగుతుందని ఆయన హితవు చెప్పారు. తీన్మార్ మల్లన్న తన స్వార్ధం కోసం పార్టీలు మారడం,ప్రముఖులను విమర్శించటం ఆయన హాబీ.ఆయనతో ఘాటుగా తిట్లు తిన్నవారిలో ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,మొదలైన వారిని తిట్టిన తిట్టు తిట్టకుండా తన క్యూ టివి (యూట్యూబ్) ఛానల్ ద్వారా వారిపై అనేక అవినీతి ఆరోపణలు చేశాడు. వ్యక్తిగతంగా నిందించాడు. ఇప్పటికీ ఆ వీడియోలు నెట్ లో ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. వాటిని తీన్మార్ మల్లన్న తొలగించలేదు. పత్రికా ముఖంగా వారిని క్షమార్పణలు కోరలేదు. కనీసం తన మాటలు వెనుకకు తీసుకోలేదు. అంటే అర్థం ఏమిటి? ఆయన ఆరోపణలు నిజమని ప్రజలు భావించారా? కాంగ్రెస్,మరియు సీపీయం పార్టీ యువ కార్యకర్తలు,పార్టీ కేడర్,వాటి అనుబంధ సంస్థలు,వారి కుటుంబ సభ్యులు ఆయనకు తల వంచి ఓట్లు వేయాలా? వేస్తారా? తీన్మార్ మల్లను వారు క్షమార్పణలు కోరకుండానే స్వచ్ఛందగా, ఉదారంగా ఆ నిందెలు మరిచి పోయారా? లేక ఈ నాయకులపై ఎన్ని దూషణలు చేసినా భరించే ఉదారత,క్షమాగుణం ఉందను కోవాలా? మిగతా రాజకీయ నాయకులను వ్యక్తిగతంగా తిట్టినా పెద్దగా పట్టించుకోరు. పైగా వారికి ఏదోమూల అవినీతి చేసిన గిల్టీ ఫీలింగ్ ఉంటుంది.వారు తీన్మార్ మల్లన్నకు మద్ధత్తు తెలపడంలో ఆశ్చర్యం లేదు. వారిని ఎన్ని తిట్టినా ఊరికే దులుపుకు పోవడం నేటితరం రాజకీయ నాయకులకు సహజ లక్షణం. కానీ,ప్రొ. కోదండరామ్ కు ఏమైంది? ఉన్నత విద్యావంతుడు. గత 35 సంవత్సరాలుగా ఉస్మానియా యూనివర్సిటీలో లబ్దప్రతిష్టుడైన ప్రొఫెసరుగా మంచిపేరు ఉంది. వంద శాతం నిజాయితీపరుడు. అనేక ప్రజా పోరాటలకు అండగా నిలబడినవాడు. అనేక ఉద్యమాలలో ప్రజల పక్షాన పోరాడిన వాడు.తెలంగాణ ఉద్యమంలో జేఏసీ చైర్మెన్ గా చురుకైన పాత్ర పోషించిన మచ్చలేని చరిత్ర ఆయనది.గొప్ప వక్త.ఆయన మాటలకు,రాజకీయ విశ్లేషలకు ప్రజలు బ్రహ్మరథం పడతారు. అలాంటి వారిని సైతం వదలకుండా తీన్మార్మల్లన్న అవినీతి పరుడని దూషించటమే కాకుండా తన దెగ్గర సాక్షాధారాలు ఉన్నాయని బహిరంగంగా చెప్పాడు. ఆమాటలను తాను వెనుకకు ఈ రోజు వరకూ తీసుకో లేదు. అయినా ప్రొఫెసర్.కోదండరామ్ అన్ కండీషనల్ గా తీన్మార్ మల్లన్నకు సపోర్ట్ ఇస్తున్నారు. ప్రొ. నాగేశ్వర్ మాత్రమే తనపై ఆరోపణలు రుజువు చేయాలని ఛాలెంజ్ చేశారు. అలాగే సీపీయం అగ్రశ్రేణి నాయకుడు,నిజాయితీ పరుడు ప్రజల మనిషి బీవీ రాఘవుల పై కూడా మల్లన్న అవినీతి ఆరోపణలు చేశాడు. తమ్మినేని వీరబద్రం కూడా మౌనంగా సపోర్టు చేస్తున్నారు. ఇంతకు రాజకీయాలలో ఇలాంటి దూషణ భూషణలు మామూలే అని రాజకీయ నాయకులు సరిపెట్టుకున్నా, ఆలోచనా శక్తి గల గ్రాడ్యుయేట్లు, మేధావులు, కాంగ్రెస్ కార్యకర్తలు,సీపీఎం పార్టీ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచించకుండా తీన్మార్ మల్లన్న బ్లాక్ మేయిల్ రాజకీయాలను, వ్యక్తిగత దూషణలను ఊరికే క్షమించి గుడ్డిగా ఓట్లు వేస్తారా? లేదా అనేది ఫలితాలు వసస్తే గానీ తెలియదు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్ మనదే

- ఉగ్రవాదం పెంచి పోషించిందే పాక్
- ఉగ్రవాదం ఏ రూపం లో ఉన్నా అణచి వేసేది భారతే
- పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను హస్త గతం చేసుకుంటాం
- పలు పర్యాయాలు చెప్పిన అమిత్ షా కు మద్దతు ఇద్దాం అమిత్ షా మాటలపై స్పందిచని పాక్ నేతలు




కనుమ ఎల్లారెడ్డి,
93915 23027

ఖచ్చితంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పి. ఓ. కే ) మనదే. ఈ విషయం లో ఎటువంటి బేషాజాలు పనికి రావు. మనం పి. ఓ. కే అని పిలుచుకుంటే వాళ్ళు (పాక్ ) మాత్రం అజాద్ కాశ్మీర్ అని పిలుచుకుంటున్నారు. ఉగ్రవాదం పెంచి పోషించిందే పాక్, అనేక మంది పాక్ ఉగ్రవాదులు హతమైన పాక్ లో మార్పు లేదు. ఉగ్రవాదం మూలాలు పాక్ లోనే ఉన్నాయి అని ప్రపంచ దేశాలు కొడయి కూస్తున్న పాక్ లో చలనం లేదు. మేము కూడ ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వం అని ఓ ప్రకటన చేస్తుంది అంతే. ఉగ్రవాదం ఏ రూపం లో ఉన్నా అణచి వేసేది భారతే. మోదీ ది బలమైన ప్రభుత్వం. ఉగ్రవాద నిర్మూలనే మా లక్ష్యం అని ఎన్నో మార్లు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా అమిత్ షా పలు సందర్భాలలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను హస్త గతం చేసుకుంటాం అని చెప్పడం చుస్తే భారతీయ జనతా పార్టీ తప్పక భారత్ లో చేరుస్తుంది అని గట్టిగా చెప్పడం చుస్తే ఇది జరిగి తీరుతుంది అని అనుకోవచ్చు. ఈ సందర్భంలో భారత్ లో ని పలు పార్టీలు అమిత్ షా కు మద్దతు ఇవ్వక పొరుగు దేశంలో ప్రమాదకర అణు బాంబులు ఉన్నాయి అని చెప్పడం అవివేకం. పాక్ అణు బాంబులు ఏమి చేయలేవు. అలా అని మేము హింసాత్మకంగా ప్రవర్తించం. పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత దేశం దే నని అక్కడి నాయకులతోను, ముఖ్యంగా ప్రజలతోను చర్చించే నిర్ణయం తీసుకుంటాం. పి. ఓ కే లోని ప్రజలు కూడ భారత్ పట్ల అనుకూలంగా ఉన్నారు. ఎందుకంటే నిత్యం పాక్ లో అలజడి, ఉగ్ర చర్యలు, అస్థిరత, సంక్షోభం ఉన్న నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రజలలో కూడ మార్పు వచ్చింది. వారు భారత్ లోనే ఉండాలని కోరుకుంటున్నారు. కాని ఇది సరైన చర్య కాదని వివిధ పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు. భా. జా. పా మాత్రం ఖచ్చితంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ మనదే అని ముందుకు సాగుతోంది. గతం లో ఈ మాట అన్నప్పుడు పాక్ నాయకులు అది మాదే అని చెప్పడం, కాశ్మీర్ కోసం వేయి సంవత్సరాల యుద్ధం చేస్తాం అని చెప్పడం గమనార్హం. ఇప్పుడు అమిత్ షా చెబుతున్న కూడ పాక్ స్పందించటం లేదు. అంటే వాళ్ళు పి. ఓ. కే ని వదులుకోవటానికి సిద్ధమేనా! అనే సందేహం కలుగుతోంది. ప్రస్తుతం పాక్ లో పరిస్థితులు బాగాలేవు. కాశ్మీర్ కోసం అది ముందు గాంబీర్యం ప్రకటించినా, భారత్ మాత్రం చర్యలు తీసుకోవడం తథ్యం. అందుకే భారత్ లోని పార్టీ నాయకులు అనవసరంగా హింస చెలరేగుతుంది అని చెబుతున్నారు. దానికి భా. జా. పా స్పందిస్తూ కాశ్మీర్ కు 370 అధికరణం రద్దు చేస్తే హింస రేగుతుంది అని, కాని హింసాత్మాక ఘటనలు ఎక్కడా జరగలేదని అదే మోదీ ప్రభుత్వ గొప్పతనమని అమిత్ షా చెప్పడం కొందరికి మింగుడు పడటం లేదు. ప్రస్తుతం జరుగుచున్న లోక్ సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గణనీయ మెజారిటీ సాధిస్తే పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను, భారత్ లో కలుపుకోవటం ఖాయం. ఇదొక్కటే కాక ఇంకా పలు నిర్ణయాలు తీసుకోవచ్చు. ముఖ్యంగా 'జమిలి 'ఎన్నికలు రావొచ్చు. ఏ పార్టీ సాహసించని విధానాలు తీసుకుని కొత్త ఒరవడి ప్రవేశ పెట్టవచ్చు. ఏది ఏమైనా పాక్ ఆక్రమిత కాశ్మీర్ మాత్రంభారత్ లో కలవటం గ్యారంటీ. ఇది భారత్ లోని పౌరులందరికి ఇష్టమే. ముందు భారత ప్రజల మద్దతు తీసుకుని భా. జా. పా ముందడుగు వేస్తే మంచిది. పార్టీలు కూడ మద్దతు ఇచ్చి ఓ నూతన శకానికి నాంది పలకాలి. ఇక్కడ రాజకీయాలు పనికి రావు. మన భూబాగాన్ని న్యాయ బద్ధంగా స్వాధీనం చేసుకుంటున్నాం అంతే. మరి ఏమి జరుగుతుందో వేచి చూడాలి.

# సింధు నదీ ఒప్పందం పై పునః సమీక్ష జరగాలి

- మన నరనరాన జీర్ణించుకు పోయిన అశోకుని ధర్మ పథం, బుద్ధుని శాంతి వచనాలు
- భారత్ చేష్టలను అసమర్థతగా భావిస్తున్న ఇతర దేశాలు
- శాంతి మంత్రం పఠించిన ఫలితంగానే ఉన్నత స్థాయిలో నిలబడిన భారతావని
- ఈశాన్య రాష్ట్రాల్లో అప్రకటిత యుద్ధాన్ని ప్రకటిస్తున్న చైనా
- కేవలం 8 శాతం చైనా లో ప్రవహిస్తూ అక్కడిప్రజల జీవనాడిగా ప్రసిద్ధి
- నీటి చట్టాలను యదేశ్చగా ఉల్లంఘిస్తున్న చైనా పాలకులు

- సుంకవల్లి సత్తిరాజు.
:9704903463.



భారతదేశం శాంతికాముక దేశం గా పేరుగాంచిన మాట వాస్తవం. శాంతి,సహనం, మానవీయ విలువలు భారతీయ సమాజంలో అంతర్లీనంగా ఇమిడి ఉన్నాయి.హింసతో సాధించేదేమీ లేదనే సత్యం మన పూర్వీకులు ఏనాడో గుర్తించారు. ధర్మం దారి తప్పిన నాడు హింస చెలరేగి మానవ జాతి అంతమవుతుందని ఎన్నో ధర్మ ప్రవచనాలు చాటి చెబుతున్నాయి.అహింసను నమ్మిన ఎంతో మంది రాజులు రక్తం పాతం లేని ద్వంద్వ యుద్ధాలతో రాజ్యాలను కైవసం చేసుకునేవారు. యుద్ధానికి భారత దేశం ఎప్పుడూ వ్యతిరేకమే. అశోకుని ధర్మ పథం, బుద్ధుని శాంతి వచనాలు భారత ప్రజల,పాలకుల నరనరాన జీర్ణించుకు పోయాయి. ఈ విధమైన ధోరణి అఖండ భారతాన్ని చిన్నాభిన్నం చేసింది. మన మీద దండెత్తి,మన దేశాన్ని ఆక్రమించుకుని,శతాబ్దాల తరబడి భారత ప్రజలను హింసించినా, శాంతి మంత్రం పఠించిన ఫలితంగానే ఇతర దేశాలు భారత్ చేష్టలను అసమర్థతగా భావించాయి. చైనాతో యుద్ధం, పాక్ తో యుద్ధం, బంగ్లా దేశ్ విమోచనకోసం యుద్ధం, ఉగ్రవాదంతో యుద్ధం... ఇలా అనేక రకాల అలజడులతో,అశాంతితో భారత్ అన్ని రకాలుగా నష్ట పోయింది.మన శాంతి ప్రవచనాలు దేశాన్ని సుదీర్ఘ కాలం అతలాకుతలం చేసాయి. భారతదేశం అనేక దండయాత్రలకు గురైనది. పంచశీల సూత్రాలను తుంగలో తొక్కి చైనా భారత్ పై యుద్ధానికి దిగి, భారత్ కు చెందిన భూభాగాన్ని ఆక్రమించింది. ఇప్పటికీ భారత్ పై అక్కసు వెళ్ళగక్కుతూనే ఉంది. భౌగోళిక చిత్ర పటాలను మార్చడం, అరుణా చల్ ప్రదేశ్ లోని కొన్ని గ్రామాల పేర్లు మార్చడం, ఈశాన్య రాష్ట్రాల్లో అప్రకటిత యుద్ధాన్ని ప్రకటించడం చైనా కు పరిపాటిగా మారింది. భారత్ తో వేలాది కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటున్న చైనా మన దాయాది దేశమైన పాక్ ను మచ్చిక చేసుకుని, ఎకనామిక్ కారిడార్ నిర్మించడం, ఈ క్రమంలో భాగంగా సింధునది పై ప్రాజెక్టులకు పాక్ కు చైనా సహకరించడం భారత ప్రయోజనాలను దెబ్బతీస్తుంది. భారత దేశ రక్షణకు ముప్పు వాటిల్లుతుంది.ఇది ముమ్మాటికీ భారతదేశ సమగ్రతకు భంగకరం. సింధు నదీ జలాల ఒప్పందం భారత్– పాక్ ల మధ్య 1960 లో కుదిరిన నీటి పంపిణీకి సంబంధించిన ఒప్పందం. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని నెహ్రూ, నాటి పాక్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ లు సంతకాలు చేయడం జరిగింది. ఈ ఒప్పందంపై ఇప్పటి ప్రపంచ బ్యాంకుగా పిలుస్తున్న అప్పటి “ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీ కాన్స్ట్రక్షన్ అండ్ డెవలప్ మెంట్ (ఐ.ఆర్.బి.డి) మధ్యవర్తిగా వ్యవహరించింది. “ఇంటర్ వాటర్ ట్రీటీ” నిబంధనలకు అనుగుణంగా భారత్ నిరాటంకంగా పాకిస్థాన్ కు గత 63 సంవత్సరాలకు పైగా నీటిని సరఫరా చేస్తున్నది. సింధునది చైనా ఆధిపత్యం క్రింద నలిగిపోతున్న టిబెట్ లోని మానస సరోవరం వద్ద పుట్టి, కేవలం 8 శాతం చైనా లో ప్రవహిస్తూ, అత్యధిక శాతం పాక్ కు తరలి పోతున్నది. భారత ఉపఖండంలో అత్యంత పొడవైన నది సింధు. సింధునది పాక్ ప్రజల జీవనాడిగా ప్రసిద్ధి గాంచింది. పాకిస్తాన్ లో సుమారు 90 శాతం సాగునీరు,విద్యుత్ అవసరాలను సింధునది తీరుస్తున్నది. సింధు నది నాగరికతకు చిహ్నం. గంగానది కంటే సింధునది పొడవైనది.అయితే దీనిలో అత్యధిక భాగం పాక్ లో ఉండడం వలన పాక్ లో అతి పొడవైన నదిగా సింధునది స్థానం సంపాదించింది.భారత్ లో అతి పొడవైన నదిగా “గంగానది” ప్రసిద్ధి చెందింది.”ఇండియా”కు ఆ పేరు రావడానికి సింధునది(ఇండస్) కారణం. నాగరికతకు సంకేతమై, “ఇండియా” అనే పేరుకు మూలాధారమైన సింధునది దేశ విభజన తర్వాత అత్యధికభాగం దాయాది దేశానికి ధారాదత్తం చేయబడింది.ప్రపంచం లోని అతి పెద్ద నదుల్లో ఒకటిగా గుర్తింపబడింది.సింధు నదికి సంబంధించిన అనేక ఉపనదులు భారత్ లోని జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్ల మీదుగా ప్రవహించి పాకిస్తాన్లో ప్రవేశిస్తాయి. పాక్ లోని అత్యధిక భూభాగం సింధునది ఆయకట్టు కావడం విశేషం.పాకిస్థాన్ లోని పలు ఆనకట్టలు సింధూ పరీవాహక ప్రాంతంలోనివే కావడం విశేషం. అప్పట్లో భారత్,పాక్ మధ్య జరిగిన సింధు నదీ జలాల ఒప్పందం నేటికీ అమలు కావడం భారత దేశ విశ్వసనీయతకు నిదర్శనం.అయితే పాకిస్తాన్ మాత్రం ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసిన చందంగా భారత్ వలన మేలు పొంది, తిన్నింటి వాసాలు లెక్క బెడుతూ, భారత్ కు పక్కలో బల్లెంలా తయారైనది.పాక్ దుశ్చర్యలను అరికట్టడానికి, భారత్ కఠినమైన నిర్ణయాలు తీసుకోక తప్పదు. మారుతున్న పరిణామాల నేపథ్యంలో పాక్ ను కట్టడి చేయడంలో ప్రపంచ దేశాల సహకారాన్ని తీసుకుంటూనే, మరో వైపు పాక్ తెంపరితనాన్ని ఆణచడానికి భారత్ తనకున్న మార్గాలను అన్వేషించాలి. సింధు నదీ జలాల పంపిణీ పై గతంలో జరిగిన ఒప్పందాన్ని సమీక్షించాలి. భారత్ గుండా ప్రవహిస్తూ, పాకిస్తాన్ భూభాగాలను సశ్యశ్యామలం చేస్తూ, పాక్ కు బహు విధాలుగా ఉపయోగపడే సింధు నదీ జలాలను అడ్డుకుంటే పాకిస్తాన్ మొత్తం ఎడారిగా మారిపోతుంది. విద్యుచ్ఛక్తి నిలిచి పోతుంది. యావత్ పాకిస్తాన్ అల్లకల్లోలమై పోతుంది. అయితే ఇప్పటి వరకు పాక్ తో ఎన్ని యుద్ధాలు జరిగినా, ఉగ్రవాదుల ఊచకోతకు భారత పౌరులు,జవాన్లు తమ ప్రాణాలను కోల్పోయినా, భారత్ మాత్రం తన భూభాగం నుండి పాక్ వైపు ప్రవహిస్తున్న సింధు నదీ ప్రవాహాన్ని నిలువరించ లేదు. ఇది భారత్ దేశం ప్రదర్శిస్తున్న మానవత్వానికి, సహనానికి మచ్చుతునక. అయితే సహనం హద్దులు దాటినప్పుడు దండోపాయమే శరణ్యం.సింధు నదీ జలాల ఒప్పందానికి భారత రాష్ట్రపతి ఆమోద ముద్ర పడలేదనే కథనాలు వెలువడుతున్నాయి. అయితే ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే అంతర్జాతీయ న్యాయ స్థానం అంగీకరిస్తుందా? అనే అనుమానం ఉంది. పాక్, చైనాలు భారత్ తో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించడంలో లేని అభ్యంతరం ఇండియా ఉల్లంఘిస్తే తప్పేమిటి? అగ్రదేశాలు అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడే ఉంటున్నాయా? అంతర్జాతీయ న్యాయ స్థానం అగ్ర రాజ్యాలను అదుపులో ఉంచగలుగుతుందా? భారత్ తన దేశ శ్రేయస్సును ఆశించి సింధు జలాల పంపిణీ పై పునరాలోచన చేస్తే తప్పేంటి? పాక్ కు సింధు నదీ జలాల పంపిణీ నిలుపుదల గురించి సాధ్యాసాధ్యాలను భారత్ కూలంకషంగా అధ్యయనం చేయాలి.

## లౌకికవాదాన్ని రక్షించుకునే బాధ్యత మనందరిదీ

పురాతన సమాజం నుండి నాగరిక సమాజం ఎర్పడింది. బట్టలులేని ఆటవిక మానవుడునుండి ఆధునికసమాజం లోకి వచ్చాము. పచ్చిమాంసంతినే మానవుడు నుండి , కాల్చుకుతినే మానవుడినుండి ఆధునికమానవుడిగా ఎదిగాము. వర్షంకోసం వరుణయాగం చేసేకాలంనుండి , మేఘాలు సృష్టించి వర్షంకురిపిస్తున్నాము. పుత్రకామేష్టియాగాలనుండి అత్యంతాధునిక వైద్యంలోకి అడుగుపెట్టాము. ఇందంతా మానవమేదస్సు ద్వారా జరిగిన పరిణామమే ! అయితే ఇంతజరిగినా జరుగుతున్నా , వెరొకప్రక్క శాస్త్రఫలితాలను అనుభవిస్తూ , సమాజాన్ని మరలా వెనుకకుతీసుకెళ్లేందుకు ప్రయత్నం జరుగుతుంది. అందుకోసం కొన్నిశక్తులు కుట్రకుడా చేస్తున్నాయి. ఉదాహరణకి తిరపతి వెంకన్నదర్శనానికి 48 గంటలు పడుతుంది , ఉచితటికెట్ క్యూ నాలుగు కిలోమీటర్లుంది , ఈ క్యూ లోనే కాలకృత్యాలు అన్నీ , ఈరొజు వెంకన్నగుడి ఆదాయం నాలుగుకోట్లు , ఈరొజు లక్షమంది దర్శనంచేసుకున్నారు , ఇలాంటి ప్రకటనలు నిత్యం చుస్తున్నాము . ఇందంతా దేశ అభివృద్ధిలో భాగమా ! ఇంకొక ప్రక్క కల్వరి ఆయిల్ సర్వరోగనివారినిపేరుతో లక్షలాదిమంది అజ్ఞానపు ఛాందస భావాలకు లోనుకావడం , అమాయక జనంనుండి ఫాస్టర్లు దశమభాగమాదాయం పోగుచేసుకోవటం .. ఇదంతా దేశ మభివృద్ధిలో బాగమనుకోవాలా !!దేశంలోని సైన్సుసంఘాలుఏమిచేస్తున్నాయి ? ముక్యంగా గుంటూరు విజయవాడ మద్య స్వస్థతకుటంలపేరుతో దేవునితో ఒకరొజు అంటు మతసంస్థలు దోచుకుంటున్నాయి. శాస్త్రవిజ్ఞానాన్ని అందించవలసిన సంస్థలు ఏమిచేస్తున్నాయి ? రాష్ట్రంలో జిల్లాలకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తులు కనపడిన గుళ్ళచుట్టూతిరిగిపోవటం అభివృద్ధిలో భాగమా ! కేంద్రమంత్రులు , గవర్నర్లు రాష్ట్రంలోకి వచినప్పుడు అడ్డమైన బాబా ఆశ్రమాలు చుట్టుకొని , సాష్టాంగపడటము అభివృద్ధిలో భాగమా ! ఇస్రో చైర్మన్ రాకెట్ పంపేటప్పుడు ప్రతిసారి చెంగాలమ్మగుడికి , కాళహస్తి మల్లన్నకు , తిరుపతివెంకన్నకు మొక్కి ప్రయోగంచేయ్యటం వలన సామాన్యుడికి ఏరకమైన సంకేతాలు అందుతాయి ! ఎపుడైనా ఆలోచించారా ? సైన్సు కాంగ్రెసు సభల్లో నాన్సెన్స్ పేపర్లు ప్రెజెంట్ చెయ్యటం దేశప్రజలకు ఏరకమైన సంకేతాలు అందుతాయి అని ఎపుడైనా పాలకులు అలోచించారా ? ఇంకొకప్రక్క అయోధ్యరాముని గుడి కట్టడానికే మేముఅధికారంలోకి వచ్చాము అని సెక్యులరిజం పాటించాల్సిన పాలకుల ప్రసంగాలు . కరోనాకు గంటకొడితే చాలు అనే ప్రధాని . మతాన్ని ప్రమోటెచేసే మతపెద్దలతో పాలకులు జతకలపటం ...ప్రజలలో మతోన్మాదం ఎక్కుంచటం కాదా ! అడ్డమైన బాబాల ఆశ్రమాలకు ప్రధానివెళ్ళటం లౌకికవాదాన్ని మంటగలపటం కాదా ! ఒక్కటె పరిష్కారం. భిన్న మతాలు , భిన్న ఆచారాలు , భిన్న సంస్కృతులు కలిగిన మన దేశం రాజ్యాంగములోని లౌకికవాదాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనావుంది. కానీ ఈదేశాన్ని హిందుదేశంగా చెయ్యాలన్న కుట్ర ఒకప్రక్కజరుగుతుంది. అభ్యుదయవాదులు అందరూకలసి వారి ప్రయత్నాలను తిప్పికొట్టవలసిన బాధ్యత మన అందరిపైనాఉందన్నది గుర్తుంచుకోవాలి.

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

# బిజినెస్




## తొలిసారి 76కే టచ్ చేసిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్గా ముగిశాయి. ఉదయం ఆసియా మార్కెట్ నుంచి సానుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఇంట్రాడేలో భారీ లాభాల్లోకి వెళ్లాయి. ఈ క్రమంలో రెండు ప్రధాన సూచీలు సరికొత్త గరిష్ఠాలను నమోదు చేశాయి. ఓ దశలో 600 పాయింట్ల మేర లాభపడిన సెన్సెక్స్.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో లాభాలన్నీ కోల్పోయి ఫ్లాట్గా ముగిసింది. నిఫ్టీ 22,900 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 75,655.46 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,009.68 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాలను నమోదు చేసింది. చివరికి 19.89 పాయింట్ల నష్టంతో 75,390.50 వద్ద ముగిసింది. నిఫ్టీ 24.65 పాయింట్లు కోల్పోయి 22,932.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.13గా ఉంది. సెన్సెక్స్లో ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎల్అండ్టీ షేర్లు లాభపడగా.. విప్రో, ఎన్టీపీసీ, సన్ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ చమురు ధర 82.62 వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం ధర 2345.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఐబిఏఐ లక్ష్యం సార్వత్రిక బీమా



బీమా బ్రోకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా బీమా వితారక్ మంథన్ సందర్భంగా ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా తో చర్చా సెషన్లో నిమగ్నమైంది. ఐబిఏఐకి బీమా అవగాహనను పెంపొందించడం, ఉత్పత్తులలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు బీమా రంగంలో కెరీర్ అవకాశాలను పెంపొందించడం లక్ష్యంగా ఐబిఏఐదాని ప్రతిపాదనలు సమర్పించింది. భారతదేశ సాధారణ బీమా ప్రీమియంలలో 35% మరియు మొత్తంగా 20% నిర్వహించే బ్రోకర్ల గణనీయమైన సహకారాన్ని గుర్తిస్తూ, బీమా వ్యయాన్ని చెల్లుబాటు అయ్యే కార్పొరేట్ సామాజిక బాధ్యత గా గుర్తించడం, రాష్ట్ర స్థాయి బీమా కమిటీలలో బ్రోకర్లను చేర్చడం మరియు పరిశ్రమ-నిర్దిష్ట పరిష్కారాలు ప్రోత్సహించడం వంటి సూచనలను ప్రతిపాదించింది. ఐబిఏఐ వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర భరింద్వాల్ మాట్లాడుతూ "భారతదేశ అభివృద్ధి పథం ఆర్థిక సేవల రంగం, ముఖ్యంగా బీమా పరిశ్రమ మూలస్థంభంగా ముందుకుసాగుతుంది. భారతదేశాన్ని అభివృద్ధి చేయడం కోసం మేము కృషి చేస్తున్నప్పుడు బీమా ఉత్పత్తులు సులభంగా అందుబాటులో ఉండటం, సహేతుకమైన ధర మరియు మన ప్రజల విస్తృత శ్రేణి డిమాండ్లకు సరిపోవడం చాలా కీలకం. బీమా కవరేజీ గురించి అవగాహన కల్పించేందుకు, ఐబిఏఐఐదు గ్రామాలను దత్తత తీసుకుంది. వెనుకబడిన ప్రాంతాలకు బీమా అందించడంలో ఇది మా అంకితభావాన్ని చూపిస్తుంది." అన్నారు. ఐబిఏఐబీమా పరిశ్రమలో నిర్మాణాత్మక సంస్కరణలను ప్రోత్సహించడానికి మరియు 2047కి ముందు "అందరికీ బీమా" యొక్క లక్ష్యాన్ని సాధించడానికి ఐసాక్డిఏఐ మరియు ఇతర సంబంధిత పార్టీలతో సన్నిహితంగా సహకరించడానికి కట్టుబడి ఉంది. సమావేశం ముగింపులో, చైర్పర్సన్ సూచించిన ఆలోచనలను విజయవంతంగా అమలు చేయడానికి మరియు భారతదేశంలో బీమా పరిశ్రమ యొక్క శ్రేయస్సుకు హామీ ఇవ్వడానికి బ్రోకర్ కమ్యూనిటీతో నిరంతర సహకారం కోసం పిలుపునిచ్చారు.

## టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్తో నిమిషంలోపు తక్షణ రుణం




ముంబై : దేశంలోని ప్రముఖ బీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ తన వినియోగదారుల కోసం ఒక విఘాతం కలిగించే సేవా ప్రతిపాదనను ప్రారంభించింది. అత్యవసర నిధుల కోసం చూస్తున్న పాలసీదారులు రూ. వరకు తక్షణ రుణాన్ని పొందవచ్చు. ఎలాంటి కవరేజీని కోల్పోకుండా వారి బీమా పాలసీ నుండి 1 లక్ష. బీమా సంస్థ యొక్క అత్యాధునిక మై డిజి ఎకౌంట్ పోర్టల్ ద్వారా లోన్ మొత్తం 1 నిమిషంలోపు వినియోగదారు ఖాతాకు జమ చేయబడుతుంది. ప్రారంభించినప్పటి నుండి, ఈ డిజిటల్-ఫస్ట్ చొరవ ఇప్పటికే 500కి పైగా అభ్యర్థనలను ప్రాసెస్ చేసింది మరియు దాదాపు రూ. 5.5 కోట్లు, పాలసీదారులకు లిక్విడిటీ సొల్యూషన్లను క్రమబద్ధీకరించడం. ఈ సదుపాయం వినియోగదారులను ఎంపిక చేసిన జీవిత బీమా పాలసీల సరెండర్ విలువకు వ్యతిరేకంగా రుణం తీసుకోవడానికి అనుమతిస్తుంది, వారు కనిష్ట వ్రాతపని మరియు పోటీ రేట్లతో ఫండ్లను త్వరగా యాక్సెస్ చేయగలరని నిర్ధారిస్తుంది. పాలసీదారులు వ్యక్తిగత రుణాల కోసం ప్రస్తుతం ఉన్న రేటు కంటే చాలా తక్కువ, వార్షికంగా 10.80% వడ్డీ రేటుతో పూచీకత్తు అందించకుండా లేదా క్రెడిట్ చెక్ ద్వారా రూ.1 లక్ష వరకు రుణం తీసుకోవచ్చు. క్రమబద్ధీకరించబడిన ప్రక్రియ సాంప్రదాయ రుణ ఆమోదాల జాప్యాన్ని దాటవేసి, దరఖాస్తు చేసిన నిమిషంలోపు వినియోగదారులు తమ నిధులను స్వీకరించడానికి అనుమతిస్తుంది. ఈ సందర్భంగా టాటా ఏఐఏ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ హెడ్ సంజయ్ అరోరా మాట్లాడుతూ, "ఎమర్జెన్సీ ఫండ్స్ అవసరం ఎవరికైనా మరియు ఎప్పుడైనా తలెత్తవచ్చు, అయితే మనలో ఎవరూ మన ప్రియమైనవారి ఆర్థిక విషయంలో రాజీపడకూడదు. తక్షణ రుణ సదుపాయం మా వినియోగదారులకు వారి పాలసీని సరెండర్ చేయనవసరం లేకుండా, ఏ పరిస్థితిలోనైనా ఫికార్ రహితంగా ఉండేలా చేయడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. లోన్ చెల్లింపుల కోసం టు-ఎండ్ ప్రాసెసింగ్ సిస్టమ్ అసాధారణమైన కస్టమర్ అనుభవాలను అందించడానికి మరియు బీమా పరిశ్రమలో కొత్త బెంచ్మార్క్లను సెట్ చేయడానికి సాంకేతికతను ఉపయోగించుకునే మా నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు.

## అమెజాన్ మద్దతుతో మహిళా స్వయం-సహాయక బృందాలు
## బయోడిగ్రే డబుల్ శానిటరీ న్యాప్కిన్ల తయారు



హైదరాబాద్ : మహిళా సాధికారత, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన , పర్యావరణ అనుకూల శానిటరీ ఉత్పత్తుల తయారీ పర్యావరణ వ్యవస్థను రూపొందించడంపై దృష్టి సారించి భారతదేశంలో తాము నిర్వహిస్తున్న తమ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ కార్యక్రమాల యొక్క గణనీయమైన ప్రభావాన్ని అమెజాన్ ఈ రోజు వెల్లడించింది. ఇంటిని నిర్వహించే మహిళల విభిన్న అవసరాలను గుర్తిస్తూ, హైదరాబాద్లోని శంషాబాద్ సమీపంలో ఉన్న, అమెజాన్ మద్దతుతో గంటకు 1200 ప్యాడ్లను తయారు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న శానిటరీ నాప్కిన్ తయారీ యూనిట్ పార్ట్-టైమ్ ఉపాధి అవకాశాలను కూడా అందిస్తుందని వెల్లడించిందిబీ మరియు పిల్లలను పని ప్రాంగణాలు వద్దకు తీసుకురావడానికి అవకాశాలను అందించటం ద్వారా వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నట్లు వాతావరణం కల్పిస్తుంది. దీని వల్ల మహిళలు తమ ఇంటి బాధ్యతలను నిర్వర్తిస్తూనే తమ కుటుంబ సంక్షేమానికి సైతం తోడ్పడగలుగుతున్నారు. షీ వుయ్ వంటి ఎన్జిఓలతో భాగస్వామ్యం ద్వారా, అమెజాన్ విలువైన శిక్షణతో ఈ యూనిట్లను నిర్వహించే మహిళా వ్యాపారవేత్తలకు తగిన సాధికారత ఇస్తుంది. ఇది వారికి వ్యాపార మరియు మార్కెటింగ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేస్తుంది, చివరికి స్వయం సమృద్ధి వైపు వారి పరివర్తనను ప్రోత్సహిస్తుంది.హైదరాబాద్లోని ఈ శానిటరీ నాప్కిన్ తయారీ యూనిట్ , దాదాపు 60 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తుంది. అదనంగా, వారు పరోక్షంగా మరో 200 మంది మహిళలకు ప్యాకేజింగ్, ప్రమోషన్ మరియు అమ్మకాల ద్వారా మద్దతునిస్తున్నారు. ఈ కార్యక్రమం కేవలం ఉద్యోగాలను అందించడం మాత్రమే కాకుండా మహిళలు తమ ఆర్థిక భవిష్యత్తును నియంత్రించుకోవడానికి మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థలో చురుకుగా పాల్గొనేందుకు సాధికారత అందిస్తుంది."అమెజాన్ వద్ద , మేము సేవలందిస్తున్న కమ్యూనిటీలపై శాశ్వత సానుకూల ప్రభావాన్ని సృష్టించడం అనే ఒక ప్రధాన సూత్రం ద్వారా నడపబడుతున్నాము" అని అమెజాన్ ఇండియా, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ లీడ్ మనీషా పాటిల్ అన్నారు. "భారతదేశంలో మా కార్యక్రమాలు రుతుస్రావం చుట్టూ లోతుగా పాతుకుపోయిన అపోహలను పోగొట్టటానికి , సరసమైన ధరల్లో పరిశుభ్రత ఉత్పత్తుల లభ్యతను ప్రోత్సహించడానికి మరియు స్థిరమైన ఆర్థిక అవకాశాల ద్వారా మహిళలను శక్తివంతం చేయడానికి రూపొందించబడ్డాయి" అని అన్నారు

## క్షేమ పంట బీమా పథకం సుకృతి



క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్, భారతదేశంలోని 20 రాష్ట్రాలు మరియు రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రకృతితో పాటు వారి ప్రధాన పంట బీమా పథకం సుకృతిని ఈరోజు ప్రకటించింది. రుతుపవనాల రాకతో అన్ని ముఖ్యమైన ఖరీఫ్ పంటలు విత్తే కాలం మొదలవుతున్నందున ఇప్పుడు, భారతదేశ జిడిపికి దాదాపు 15% తోడ్పడే కోట్లాది మంది రైతులు, తమ పంటలను రక్షించుకోగలరు. క్షేమ సుకృతి యొక్క విస్తృత పరిధి రైతులకు మరియు వారి కుటుంబ సభ్యులు బీమా చేయదగిన ఆదాయాలు ఉన్నవారు ఉచితంగా నమోదు చేసుకోవచ్చు మరియు తమ పంటలను రక్షించుకోవడానికి పంట బీమా పాలసీని ఎకరాకు రూ. 499కి మాత్రమే కొనుగోలు చేయగలరు. రైతులు సుకృతిని కొనుగోలు చేయడానికి క్షేమ యాప్ లోకి లాగిన్ చేయవచ్చు, ఇది భారతదేశంలోని మొట్టమొదటి మరియు ఏకైక కస్టమైజ్ చేయదగిన పంట బీమా పథకం. సుకృతి రైతులకు ముందుగా నిర్ణయించిన తొమ్మిది ప్రమాదాల జాబితా నుండి ఒక పెద్ద మరియు ఒక చిన్న ప్రమాదాల కలయికను ఎంచుకునే అవకాశాన్ని ఇస్తుంది. వాతావరణం, ప్రాంతం, వారి పొలం యొక్క స్థానం, చారిత్రక నమూనా మొదలైన వాటి ఆధారంగా వారి పంటను ఎక్కువగా ప్రభావితం చేసే ప్రమాదాల కలయికను రైతులు ఎంచుకోడానికి అవకాశాన్ని ఇస్తుంది. తుఫాను, ఉప్పెన (హైడ్రోఫిలిక్ పంటలకు వర్తించదు), వరదలు, వడగళ్ల వాన, భూకంపం, కొండచరియలు విరిగిపడడం, మెరుపుల కారణంగా మంటలు, జంతువుల దాడి (కోతి, కుందేలు, అడవి పంది, ఏనుగు) మరియు విమానాల వల్ల కలిగే నష్టాలు వంటి ప్రమాదాలు కవర్ చేయబడ్డాయి. యాప్ని ఉపయోగించి సుకృతిని కొనుగోలు చేయడం ద్వారా రైతులు మరియు బీమా చేయదగిన ఆదాయం ఉన్న వారి కుటుంబ సభ్యులు 100కు పైగా కాలానుగుణ పంటలను రక్షించుకోవచ్చు కాబట్టి సుకృతి ఇప్పుడు మరింత ఆకర్షణీయంగా ఉంది. సుకృతి ఏ ఇతర బీమా పథకం లేదా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కంటే ఎక్కువ పంటలను కవర్ చేస్తుంది. సుకృతిని కొనుగోలు చేసేటప్పుడు రైతులు తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి అదనపు ప్రీమియం చెల్లించడం ద్వారా బీమా మొత్తాన్ని పెంచుకునే అవకాశం కూడా ఉంది. అంతేకాకుండా, క్షేమ బీమాను కొనుగోలు చేయడం నుండి యాప్లో క్లెయిమ్లను సమర్పించడం వరకు వినియోగదారుల ప్రయాణాన్ని చాలా సులువుగా చేసింది. ముందుగా, క్షేమ పంట బీమాను మరింత అందుబాటులోకి తెచ్చే చొరవలో భాగంగా ఖరీఫ్ సీజన్లో మొదటి విడతలో 2.32 మిలియన్ ఎకరాల సాగు భూమిని కలిగి ఉన్న 9.40 లక్షల మంది రైతులకు సుకృతిని అందుబాటులోకి తెస్తోంది. క్షేమ సుకృతి వ్యాప్తి పెరిగడం గురించి వ్యాఖ్యానిస్తూ, క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ చీఫ్ అండర్ రైటింగ్ ఆఫీసర్ సివీ కుమార్ మాట్లాడుతూ, "ఖరీఫ్ సీజన్కు అనుగుణంగా గతంలో కంటే ఎక్కువ రాష్ట్రాల్లో క్షేమ యొక్క ప్రత్యేకమైన పంట బీమా లభ్యతను ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. రైతులు సుకృతిని స్వీకరిస్తారని మరియు వారి ఖరీఫ్ పంటలను రక్షించుకోవడానికి మరియు ఆదాయ నష్టాల నుండి తమను తాము రక్షించుకోవడానికి వారి అవసరాలకు కస్టమైజ్ చేసుకోవాలని మేము ఆశిస్తున్నాము. విపరీతమైన వాతావరణ సంఘటనలు మరింత తరచుగా మరియు తీవ్రంగా మారుతున్నాయి, ఇవి రైతుల జీవనోపాధిని అసమానంగా ప్రభావితం చేస్తున్నందున రైతులలో ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడమే క్షేమ లక్ష్యం."

## నేటి నుంచిహొటల్ నోవెటాల్ లో సూత్రా సమ్మర్ స్పెషల్ ఎగ్జిబిషన్



హైదరాబాద్: సంస్కృతి సాంప్రదాయాలు ఆధునిక ఫ్యాషన్లు, రాజరికపు పోకడలను ప్రతిబింబించు వస్త్ర ప్రపంచం సూత్రా ఇప్పుడు హైదరాబాద్ నగరానికి విచ్చేసింది. స్థానిక హొటల్ నోవాటెల్ హెచ్ఐసిసి నందు ఈ సూత్రా ఎగ్జిబిషన్ 28 మే నుంచి 30 మే వరకు మూడు రోజులుపాటు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు చెప్పారు. సందర్శకుల అభిరుచుల ననుసరించి దేశం నలుమూలల నుండి తెచ్చిన విభిన్న వస్త్ర సంపదను ఒకే వేదిక పైన అందించటం సూత్రా ప్రత్యేకత అన్నారు. ఈ ప్రదర్శనలో ఎందరో కళాకారులు, చేనేత పనివారు డిజైనర్స్ అద్భుతంగా రూపొందించిన విస్తృత శ్రేణి దుస్తులు సందర్శకులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ప్రదర్శన 3 రోజులు పాటు ప్రతి రోజు ఉ.గం.10 నుంచి రా.గం.9 వరకు సందర్శకుల కోసం తెరచి ఉంటుందన్నారు. హైదరాబాద్ లోని ప్రజల ముంగిటికే ప్రముఖ జ్యుయలర్స్, ఫ్యాషన్ డిజైనర్లు, కళాకారులను, వారు కళాత్మకంగా సృష్టించిన ఉత్పత్తులను తీసుకు రావాలేది సూత్రా లక్ష్యం అన్నారు. ఈ ప్రదర్శనలో దేశం నలుమూలల నుంచి 100 పైగా డిజైనర్లు పాల్గొని మహిళలు, పురుషులు పిల్లల కోసం డిజైనర్ దుస్తులు, బెస్పోక్ ఆభరణాలు, హేండ్ తయారీ బూట్లు, డిజైనర్ దుస్తులు, హెయిర్ కు సంబంధించి అందమైన ఉపకరణాలు గృహాలంకరణను సామాగ్రి మొదలైన తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు. ఈ సూత్ర ఎగ్జిబిషన్ నందు అధునాతన, ప్రస్తుత ఫ్యాషన్ పోకడలు, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల ప్రేరణతో తయారైన ఆవిష్కరణలు అందుబాటులో ఉంటాయన్నారు. హౌస్ ఆఫ్ హర్మాన్, రాయల్ డినియస్, హర్ఫ్ బనారస్, లేబుల్ వాట్ ఏ శారీ , వజ్రా కలెక్షన్స్, క్రీడా క్రియేషన్స్, ఆనందిని పైథాని హ్యాండ్లూమ్ ప్యూర్ సిల్క్, ఆది కుష్, గ్లామ్ వరల్డ్, కిట్టు ఫ్యాషన్ మొదలైన సంస్థలు ఎగ్జిబిషన్లో పాల్గొంటున్నట్టు చెప్పారు.

## వెల్త్ బస్కెట్ ద్వారా పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్న షేర్ మార్కెట్



ఫోన్పే ఉత్పత్తి అయిన షేర్.మార్కెట్ తన వినూత్నమైన ఇన్వెస్ట్మెంట్ సొల్యూషన్స్: వెల్త్బాస్కెట్పై దృష్టి సారిస్తోంది. వెల్త్బాస్కెట్స్ అనేది సెబీలో రిజిస్టర్ అయిన మా పరిశోధన విభాగం జాగ్రత్తగా ఎంపిక చేసిన పలు స్టాక్లు, ఈటిఎఫ్ల బాస్కెట్.ఒక పెట్టుబడిదారుడిగా మంచి పోర్ట్ఫోలియోను క్రియేట్ చేయడం కోసం, స్టాక్ మార్కెట్లో అందుబాటులో ఉన్న అనేక శ్రేణుల్లోని ఇన్వెస్ట్మెంట్ ఆప్షన్లను వెతుకుతూ, వాటిని ఎంపిక చేసుకోవడమనేది ఎల్లప్పుడూ పెద్ద సవాల్తో కూడినదే. పెట్టుబడిదారుని ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ఏ ఆప్షన్ ఉపయోగపడుతుందో గుర్తించడం కూడా ఒక సవాల్గానే నిలుస్తుంది. అందుకే, వెల్త్బాస్కెట్స్ పెట్టుబడిదారులకు వివిధ ఆప్షన్లను అందిస్తుంది. లోతుగా పరిశోధించి, వారికి కావాల్సిన విధంగా, తేలికైన, సులభతరమైన పద్ధతిలో వాటిని పొందేలా ఆ ఆప్షన్లను రూపొందిస్తుంది. సులభంగా ఉపయోగించవచ్చు: వెల్త్బాస్కెట్స్ అనేవి యూజర్కు అనుకూలమైన పెట్టుబడి ఉత్పత్తులు పెట్టుబడిదారులు నిమిషాలలో సైన్ అప్ చేసి, కేవలం ?1000తో పెట్టుబడి పెట్టడాన్ని ప్రారంభించవచ్చు ఇది కొత్త వాళ్లు, అనుభవజ్ఞులు అనే తేడా లేకుండా, అందరికీ ఉపయోగపడే పెట్టుబడి ఉత్పత్తివిభిన్నమైన ఆప్షన్లు: వెల్త్బాస్కెట్ అనేది ఏదైనా ప్రత్యేక స్టాక్ను ఎంపిక చేసుకోవడంలో, అలాగే దాన్ని పూర్తిగా విశ్లేషించడంలో ఉన్న కష్టాలను తొలగించడమే కాకుండా, అనేక రకాల అసెట్ క్లాస్లు, సెక్టార్లు, థీమ్లు, ఫ్యాక్టర్లను బట్టి విభిన్నమైన అవకాశాలను ఇస్తుంది. ఇది యూజర్ దగ్గర ఉన్న ప్రస్తుత హోల్డింగ్స్ను మరింత వైవిధ్యంగా మార్చడంలో సహాయపడుతుంది: ఉదాహరణకు: ఈక్విటీ ఆధారిత ETF వెల్త్బాస్కెట్: వీటిని భారత దిగ్గజ వెల్త్బాస్కెట్ (కనీస పెట్టుబడి - INR 1,000) అని పిలుస్తారు - భారతదేశంలోని 250 అతిపెద్ద, అత్యంత విశ్వసనీయ కంపెనీలలో, స్థిరత్వాన్ని, వృద్ధిని సమతుల్యం చేసే ETFల రూపంలో పెట్టుబడి పెడుతుంది. అసెట్ కేటాయింపు వెల్త్బాస్కెట్స్-ఎవర్గ్రీన్ హై గ్రోత్ వెల్త్బాస్కెట్ (కనీస పెట్టుబడి- INR 5,000)- రాబడి, భద్రత, స్థిరత్వం మధ్య సమతుల్యత ఉండేలా చూసుకునేందుకు బంగారం, లోన్, ఈక్విటీల మధ్య పెట్టుబడులను మార్చుతూ ఉంటుంది. ఫ్యాక్టర్ బేస్డ్ వెల్త్బాస్కెట్ - స్మార్ట్ మొమెంటమ్ వెల్త్బాస్కెట్ (కనీస పెట్టుబడి - INR 50,000)-ఇవి వృద్ధి చెందుతున్న మొమెంటమ్ స్టాక్లను క్యాప్చర్ చేయగా వచ్చినవి, అయితే ఈ వెల్త్బాస్కెట్లోని వాల్యూ ఫ్యాక్టర్ అనేది తక్కువ విలువ ఉన్న స్టాక్లను గుర్తిస్తుంది, అలాగే క్వాలిటీ ఫ్యాక్టర్ అనేది మార్కెట్ కంటే మెరుగైన రాబడిని ఇచ్చేలా శక్తివంతంగా ఉండేలా చూసుకుంటుంది. లాక్-ఇన్ పీరియడ్ లేదు: వెల్త్బాస్కెట్స్కు లాక్-ఇన్ పీరియడ్ లేదు, పెట్టుబడిదారులు ఎప్పుడైనా సులభంగా నగదును వెనక్కు తీసుకోవచ్చు. పారదర్శకత, నియంత్రణ: పెట్టుబడిదారులు తమ పోర్ట్ఫోలియోను ఎల్లప్పుడూ చూసుకునేందుకు వీలవుతుంది కాబట్టి, తమ ప్రాధాన్యతల ప్రకారం స్టాక్ కేటాయింపుల వెయిటేజీని సవరించుకునే ఆప్షన్ వారికి ఉంటుందిషేర్.మార్కెట్ INR ఉజ్వల్ జైన్ వెల్త్బాస్కెట్పై తన అభిప్రాయాలను తెలుపుతూ "భారతదేశంలోని పెట్టుబడిదారులకు సంపదను సృష్టించే విషయంలో ఎలాంటి అవాంతరాలు లేని, అలాగే సులభతరమైన సొల్యూషన్ను అందించడమే షేర్.మార్కెట్ లక్ష్యం. పెట్టుబడి విధానాలను వెల్త్బాస్కెట్స్ క్రమబద్ధీకరిస్తుంది, అలాగే మా పరిశోధన విభాగం నిరంతరాయంగా తన అనుభవాలను, నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. వెల్త్బాస్కెట్ ద్వారా, మేము పోర్ట్ఫోలియోలలో మాత్రమే మార్పును తీసుకురావట్లేదుబీ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టే విధానాన్ని కూడా మేము కొత్తగా నిర్మిస్తున్నాము." అని అన్నారు.

## శాంసంగ్ గెలాక్సీ ఎఫ్ 55 5 జి విడుదల




గురుగ్రామ్: భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్,నేడు తమ అత్యున్నత ప్రీమియం గెలాక్సీ ఎఫ్ సిరీస్ స్మార్ట్ఫోన్ గెలాక్సీ ఎఫ్ 55 5జి జిని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. గెలాక్సీ ఎఫ్ 55 5జి యొక్క సొగసైన మరియు ఆకర్షణీయమైన సౌందర్యం తో పాటుగా ప్రీమియం వేగన్ లెదర్ ఫినిష్ బ్యాక్ ప్యానెల్ దీనిని చూడగానే ఆకట్టుకునేలా మారుస్తుంది. గెలాక్సీ ఎఫ్ 55 5జితో, శాంసంగ్ ఎఫ్ -సిరీస్ పోర్ట్ఫోలియోలో మొట్టమొదటిసారిగా క్లాసీ వేగన్ లెదర్ డిజైన్ స్మార్ట్ఫోన్ను విడుదల చేస్తుంది. గెలాక్సీ ఎఫ్ 55 5జి సూపర్ అమోలెడ్ ం డిస్ప్లే, శక్తివంతమైన స్నాప్డ్రాగన్ 7 జెన్ 1 ప్రాసెసర్, 45వాట్ సూపర్-ఫాస్ట్ ఛార్జింగ్, నాలుగు తరాల ఆండ్రాయిడ్ అప్గ్రేడ్లు మరియు ఐదేళ్ల సెక్యూరిటీ అప్డేట్ల వంటి ఈ విభాగపు అత్యుత్తమ ఫీచర్లతో ప్రత్యేకంగా నిలుస్తుంది, రాబోయే సంవత్సరాలకు సైతం వినియోగదారులు తాజా ఫీచర్లు మరియు మెరుగైన భద్రతను ఆస్వాదించగలరని నిర్ధారిస్తుంది. "గెలాక్సీ ఎఫ్ 55 5జితో, శాంసంగ్ ఎఫ్ సిరీస్లో మొట్టమొదటిసారిగా జీను కుట్టు నమూనాతో క్లాసీ వేగన్ లెదర్ డిజైన్ను అందిస్తోంది. శాడిల్ స్టిచ్ నమూనా తో కూడిన క్లాసీ వేగన్ లెదర్ బ్యాక్ ప్యానెల్ మరియు బంగారు రంగులో ఉన్న కెమెరా డెకో ప్రీమియం సౌందర్యాన్ని వెదజల్లుతుంది. గెలాక్సీ ఎఫ్ 55 5జి రెండు ఆకర్షణీయమైన రంగులలో వస్తుంది. అవి - ఆప్రికాట్ క్రష్ రైసిన్ బ్లాక్. అదనంగా, సూపర్ అమోలెడ్ ం 120హెర్ట్జ్ డిస్ప్లే, శక్తివంతమైన స్నాప్డ్రాగన్ ప్రాసెసర్, నాలుగు తరాల ఓఎస్ అప్గ్రేడ్లు మరియు ఐదేళ్ల సెక్యూరిటీ అప్డేట్లు మరియు నాక్స్ భద్రతతో కూడిన సాటిలేని వాగ్దానంతో కలిపి, దాని వినియోగదారులకు అత్యుత్తమమైన అనుభవాలను అందించడంలో శాంసంగ్ శ్రేష్ఠతకు ఉదాహరణగా నిలుస్తుంది" అని సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఎంఎక్స్ డివిజన్, శాంసంగ్ఇండియా, రాజు పుల్లన్ చెప్పారు.

## రిటైల్ మరియు వినోద రంగాలలో అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ రూ. 284 కోట్లు పెట్టుబడి

APARNA
Lead the future

హైదరాబాద్ : దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ అభివృద్ధి సంస్థ , అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్లో అపర్ణ నియో మాల్ మరియు అపర్ణ సినిమాస్ను ప్రారంభించడం ద్వారా రిటైల్-వాణిజ్య మరియు వినోద విభాగాల్లో ప్రవేశిస్తున్నట్లు వెల్లడించింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నల్లగండ్ల ప్రాంతంలో ఉన్న అపర్ణ నియో 3.67 ఎకరాలలో 3.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. దాదాపు 8 కి.మీ రేడియస్ లో ఉన్న ఏకైక మాల్ ఇది. అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క విస్తృత వ్యాపార వైవిధ్యీకరణ లక్ష్యాలకు అనుగుణంగా, అపర్ణ నియోలో రూ. 252 కోట్లు వ్యూహాత్మక పెట్టుబడిని మరియు అపర్ణ సినిమాస్లో రూ. 32 కోట్లు అదనపు పెట్టుబడిని అపర్ణ కన్స్ట్రక్షన్స్ చేసింది. అభివృద్ధి చెందుతున్న ఐటీ హబ్గా వెలుగొందుతున్న నల్లగండ్లలోని ప్రతిష్టాత్మక ఎన్క్లేవ్లో ఉన్న అపర్ణ నియో మాల్ వైభవం మరియు ఆధునికతకు దీటుగా నిలుస్తుంది. 80 కు పైగా ఖచ్చితమైన రీతిలో తీర్చిదిద్దిన స్టోర్ల ఆకట్టుకునే శ్రేణి తో , నియో ఉన్నత స్థాయి రిటైల్ అనుభవాల కోసం అత్యున్నత ప్రమాణాలను నిర్దేశిస్తుంది. అపర్ణ నియో, ఈ ప్రాంతంలోని 25,000ం ఎగువ-మధ్య మరియు ఎగువ తరగతి కుటుంబాల అవసరాలను తీర్చడానికి అంకితం చేయబడింది, విస్తృత శ్రేణి లగ్జరీ సౌందర్య సాధనాలు, అత్యాధునిక దుస్తులు, ప్రయాణ అవసరాలు, సాంకేతికత, గౌర్మెట్ డైనింగ్ మరియు ప్రీమియం నాణ్యమైన వినోద అవకాశాలను అందిస్తోంది. కంపెనీ వ్యాపార ప్రణాళికల గురించి అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, "1990 నుండి, అపర్ణ గ్రూప్ వివిధ రకాల వ్యాపార విభాగాలలో ప్రవేశిస్తుండటం ద్వారా తమ పోర్ట్ఫోలియోను స్థిరంగా విస్తరిస్తుంది. అపర్ణ కన్స్ట్రక్షన్స్ ఇప్పుడు రిటైల్ రియల్ ఎస్టేట్ మరియు ఎంటర్టైన్మెంట్ విభాగాల్లోకి ప్రవేశించడం మా వృద్ధి పథంలో మరో కీలకమైన ముందడుగు. అపర్ణ నియో, మా మొదటి మాల్ ప్రారంభోత్సవానికి ప్రతీకగా నిలవటమే కాకుండా, ఈ ప్రాంతంలోని మార్కెట్ డైనమిక్స్పై మాకున్న లోతైన అవగాహనను కూడా వెల్లడిస్తుంది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న 4వ నగరంగా ఆవిర్భవించడానికి హైదరాబాద్ సిద్ధంగా ఉంది, అభివృద్ధి చెందుతున్న రంగం గణనీయమైన రీతిలో నూతన రెసిడెంట్స్ ను ఆకర్షిస్తుంది. ఈ వేగవంతమైన పట్టణీకరణ నివాస, వాణిజ్య మరియు రిటైల్ రియల్ ఎస్టేట్ వర్గాల్లో పెరుగుతున్న డిమాండ్కు తోడ్పడుతుంది . వినియోగదారుల ఆకాంక్షలను తీర్చడానికి మేము మంచి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నాము..." అని అన్నారు

## చెన్నైలో హ్యుందాయ్ మోటార్ ఇండియా
## మొదటి ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్




గురుగ్రామ్ / చెన్నై : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తమిళనాడులోని చెన్నైలో 150 కిలోవాట్స్ 30 కిలోవాట్స్ కనెక్టర్లతో కూడిన తన మొదటి 180 కిలోవాట్స్ డిసి ఫాస్ట్ పబ్లిక్ ఎలక్ట్రిక్ పవర్డ్ వెహికల్స్ ఛార్జింగ్ స్టేషన్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. తమిళనాడుకు హెచ్ఎంఐఎల్ యొక్క నిబద్ధతలో భాగంగా, ప్రస్తుతం చెన్నైలో ఇన్స్టాల్ చేయబడిన ఏకైక వేగవంతమైన పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ఇది మరియు తమిళనాడులోని ముఖ్య రహదారులు మరియు నగరాల్లో మొత్తం 100 ఫాస్ట్ పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఇన్స్టాల్ చేయడం హెచ్ఎంఐఎల్ లక్ష్యం. చెన్నైలో మొట్టమొదటి ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ను ఏర్పాటు చేయ డం పై వ్యాఖ్యానిస్తూ, హెచ ఎం ఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - కార్పొరేట్ ప్లానింగ్, జే వాన్ ర్యూ, "హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్కు తమిళనాడు నిలయం, మరియు మేము మా ప్రారంభం నుండి తమిళనాడుకు కట్టుబడి ఉన్నాము. మేము భారతదేశంలో 28 సంవత్సరాల హెచ్ఎంఐఎల్ జరుపుకుంటున్న సందర్భంగా, హ్యుందాయ్ యొక్క 'ప్రోగ్రెస్ ఫర్ హ్యుమానిటీ' విజన్కు అనుగుణంగా మా మొట్టమొదటి 180 కిలోవాట్స్ ఫాస్ట్ పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్ను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. అందువల్ల మా ఛార్జింగ్ స్టేషన్లను ఏ నాలుగు చక్రాల ఈవీ వినియోగదారు అయినా ఉపయోగించుకోవచ్చు, పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి మరియు రాష్ట్రవ్యాప్తంగా మరింత మంది కస్టమర్లను ఈవీ స్వీకరణకు ప్రేరేపించడానికి తమిళనాడు అంతటా 100 ఛార్జింగ్ స్టేషన్లను ఇన్స్టాల్ చేయాలని హెచ్ఎంఐఎల్భావిస్తోంది. ఛార్జింగ్ స్టేషన్ వ్యూహాత్మకంగా చెన్నై నడిబొడ్డున ఏర్పాటు చేయబడింది మరియు స్పెన్సర్ ప్లాజా మాల్, అన్నా సలై, థౌజండ్ లైట్స్ - చెన్నై, తమిళనాడులో ఉంది. కాఫీ షాపులు, రెస్టారెంట్లు మరియు షాపింగ్ అవెన్యూలు వంటి కస్టమర్ సౌకర్యాలకు దగ్గరగా, వారి ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జ్ చేస్తున్నప్పుడు కస్టమర్ ఆనందాన్ని మరింత పెంచేందుకు ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయబడింది.

## వాహనాల ఉత్పత్తిలో స్కోడా ఆటో ఫోక్స్ వ్యాగన్ వేగం



పుణె: స్కోడా ఆటో ఫోక్స్వ్యాగన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భారత్లోని తమ అధునాతన వాహన, ఇంజిన్ తయారీ చకాన్ ప్లాంటు పలు కీలక మైలురాళ్లను అధిగమించిందనిచకాన్ ప్లాంటులో 2009లో తొలి కారు స్కోడా ఫాబియాను ఉత్పత్తి చేశాక, ఇప్పటివరకు 15 లక్షల వాహనాలను ఉత్పత్తి చేయడం ద్వారా కంపెనీ ఒక కీలక మైలురాయిని సాధించింది. ఫోక్స్వ్యాగన్ గ్రూప్నకు చెందిన వోక్స్వ్యాగన్ వెంటో, పోలో, స్కోడా ఫాబియా, ర్యాపిడ్ వంటి ఐకానిక్ మోడల్స్తో పాటు పేరొందిన ప్లాట్ఫాం ఆధారిత కొత్త తరం మోడల్స్ వోక్స్వ్య గన్ టైగన్, వర్టస్ స్కోడా కుషాక్ మరియు స్లావియా ఇక్కడ తయారైన వాటిలో ఉన్నాయి.వీటికి తోడు వోక్స్వ్యాగన్ టైగన్, వర్టస్ స్కోడా కుషాక్ మరియు స్లావియా వంటి ఇండియా 2.0 కార్ల శ్రేణికి సంబంధించి 3,00,000 యూనిట్ల ఉత్పత్తి మైలురాయిని కూడా స్కోడా ఆటో ఫోక్స్వ్యాగన్ ఇండియా సాధించింది. ఇంజినీర్డ్ ఇన్ ఇండియా, ఫర్ ఇండియా అండ్ ది వరల్డ్ నినాదానికి అనుగుణంగా తయారైన ఈ వాహనాలు దేశీయంగా అత్యంత సురక్షితమైన కార్ల జాబితాలో ఉన్నాయి. పెద్దలు, పిల్లల భద్రతకు సంబంధించి గ్లోబల్ ఎన్సీఏపీ నుంచి ఫైవ్-స్టార్ రేటింగ్ పొందాయి. దేశీయంగా తయారీకి మాత్రమే పరిమితం కాకుండా, అంతర్జాతీయంగా భారత్ను ఒక తయారీ హబ్గా నిలపడంలోనూ చురుకైన పాత్ర పోషిస్తోంది. తాము ఉత్పత్తి చేసే కార్లలో 30 శాతం వాహనాలను ఎగుమతి చేస్తోంది. తద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారత సామర్థ్యాలు, నాణ్యతా ప్రమాణాలకు ప్రాచుర్యం కల్పిస్తోంది. 40 పైచిలుకు దేశాలకు గ్రూప్ ఎగుమతి చేస్తోంది. భారత్లో తయారైన కార్లను ఎగుమతి చేసే టాప్ 4 ఎగుమతి సంస్థల్లో ఒకటిగా ఉంది. "అంతర్జాతీయంగా పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో స్కోడా ఆటో ఉత్పత్తి సామర్థ్యాలకు భారత్ కీలకమైన దోహదకారిగా నిలుస్తోంది. ఇంజిన్ షాప్పై దశాబ్దకాలం పైగా చేసిన పెట్టుబడులు, చకాన్ ప్లాంటులో 15 లక్షల వాహనాల ఉత్పత్తి సాధించడమనేది మా గ్లోబల్ వ్యూహంలో భారత్ పోషిస్తున్న కీలక పాత్ర ప్రాధాన్యతను తెలియజేస్తుంది. ఇవన్నీ కూడా మా సామర్థ్యాలతో పాటు మా సంస్థ వృద్ధికి భారత మార్కెట్ దోహదపడగలిగే అవకాశాలను కూడా తెలియజేస్తాయి" అని ఈ సందర్భంగా స్కోడా ఆటో బోర్డు సభ్యుడు (ప్రొడక్షన్, లాజిస్టిక్స్) ఆండ్రియాస్ డిక్ ఆడ్రీ డిస్క్ తెలిపారు.

## ఐటిసి హొటల్ గ్రూప్ జైపూర్ మెమెంటో



ఢిల్లీ - ఐటిసి హొటల్ గ్రూప్ మెమెంటోస్ ఉదయపూర్ తర్వాత భారతదేశంలోని రెండవ మెమెంటోస్ ప్రాపర్టీ, జైపూర్లోని ఐటిసి హొటల్స్ ద్వారా మెమెంటోలను ప్రారంభిస్తు న్నట్లు ప్రకటించింది. అసెట్ రైట్ స్ట్రాటజీ ద్వారా వృద్ధి చెందుతూ, మెమెంటోస్ జైపూర్ సమూహం 'నిర్వహించబడిన' పోర్ట్ఫోలియోకు మరొక అదనం. ఈ అదనంగా ఐటిసిహొటల్ గ్రూప్ ఇప్పుడు రాజస్థాన్లోని వివిధ బ్రాండ్లలో 14 ఆపరేటింగ్ ప్రాపర్టీలను కలిగి ఉంది, మరికొన్ని పైప్లైన్లో ఉన్నాయి. అంబర్ ఫోర్ట్, జల్ మహల్ మరియు సిటీ ప్యాలెస్కు సమీపంలో, గంభీరమైన ఆరావళి కొండల మధ్య ఉన్న రాజభోగాలు, మెమెంటోస్ జైపూర్, సాంప్రదాయ వాస్తుశిల్పం మరియు అలంకరించబడిన అలంకరణల యొక్క సుందరమైన మిశ్రమంతో పింక్ సిటీ యొక్క మనోజ్ఞతను జరుపుకుంటుంది. 8 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ అద్భు తమైన ప్రాపర్టీ మొదటి దశ ప్రారంభోత్సవంలో భాగంగా 64 అద్భుతంగా రూపొం దించిన సూట్లు మరియు విల్లాలను కలిగి ఉంది. విశాలమైన కారిడార్లు, సహజ కాంతి ప్రవాహాన్ని అనుమతించే విశాలమైన ప్రాంగణం, కళాత్మక పరిపూర్ణత యొక్క అన్యదేశ మూలాంశాలతో పొందుపరచబడిన ఝరోఖాలు మరియు జాలిలతో వర్ణించబడింది. మెమెంటోస్ జైపూర్ ఒక ఆధునిక అద్భుతం, ఇది రాజస్థానీ ప్యాలెస్ యొక్క సాంప్రదాయ అంశాలను కలిగి ఉంటుంది. ఈ ఆస్తి తోటలు మరియు నీటి వనరులతో చుట్టుముట్టబడి ఉంది, ఇందులో మెట్ల బావి లేదా 'బావడి' కూడా ఉన్నా యి. ఐటిసి హొటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనిల్ చద్దా మాట్లాడుతూ, "మేము ఆకట్టు కునే వృద్ధి పథంలో ఉన్నాము మరియు భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన మరియు ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణలలో ఒకటైన రాజస్థాన్లో వివిధ రకాల ఆతిథ్య పరిష్కారాలను అందించడం పట్ల సంతోషిస్తున్నాము. మెమెంటోస్ జైపూర్ ఈ చారిత్రక గమ్యస్థానం యొక్క విలాసవంతమైన మరియు ఘనతకు అద్దం పడుతుంది. ఈ ప్రాపర్టీ మా ప్రఖ్యాత సర్వీస్ ఎక్సలెన్స్తో పాటు కొన్ని ఐటిసిహొటల్స్ సిగ్నేచర్ ఫుడ్ మరియు పానీయాల ఎంపికను కూడా అందిస్తుంది. మెమెంటోస్ జైపూర్లో బసలు మరియు వేడుకలు జీవితకాల జ్ఞాపకాలను పునరుజ్జీవింపజేస్తాయి. అన్నారు.

జైపూర్లోని ఐటిసి హొటల్స్ మెమెంటోస్ యజమాని రితేష్ అగర్వాల్ మాట్లాడుతూ, "ఐటిసి హొటల్స్తో చేతులు కలపడం ద్వారా, జైపూర్లోని వైబ్రెంట్ టేప్స్ట్రీ మధ్య మా అతిథులకు రెగల్ లివింగ్ రుచిని అందించడం ద్వారా ఆతిథ్య ప్రమాణాలను పెంచడం మా లక్ష్యం. మెమెంటోస్ జైపూర్, ఆకర్షణీయమైన స్వర్గధామం కలలు కనే బెస్పోక్ వివాహాలకు అనువైన ప్రదేశం. ఇక్కడ ప్రతి వివరాలు మరపురాని అనుభూతిని అందిస్తాయి, ఆధునిక లగ్జరీ సౌకర్యాలతో చరిత్ర యొక్క గొప్పతనాన్ని ఆస్వాదించొచ్చు అన్నారు.



# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

● సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్
● సభకు ఎలాంటి లోటు పాట్లు ఉండరాదు
● అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లను సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పరిశీలించారు. కార్యక్రమం నిర్వహించనున్న పరేడ్ గ్రౌండ్స్ ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. సభాప్రాంగణంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. స్టేజ్ ఏర్పాట్లు, బారికేడింగ్, సభాప్రాంగణంలో విద్యుత్, మంచినీటి సరఫరా, మైక్ సిస్టం, ఎల్ ఇ డి స్క్రీన్ ల ఏర్పాట్ల వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు, ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు, విఐపి రాకపోకలకు అంతరాయం కలుగ కుండా చేపట్టబోయే చర్యల వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవీ గుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీ.ఏ.డీ కార్యదర్శి రఘునందన్ రావు, అడిషనల్ డీజీలు సంజయ్ కుమార్, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు, తదితర అధికారులు పాల్గొన్నారు.



# కేరళకు తెలంగాణ సీఎం

● కోజికోడ్‌లో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనున్న రేవంత్ ● అక్కడి నుంచే నేరుగా ఢిల్లీకి పయనం ● రాష్ట్రావతరణ వేడుకలకు సోనియాను ఆహ్వానించనున్న సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బేగంపేట విమానాశ్రయం నుంచి కేరళకు బయలుదేరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మధ్యాహ్నం 3 గంటలకు కేరళ కోజికోడ్ లో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం. అనంతరం అక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లనున్న రేవంత్ రెడ్డి. . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న ఆవిర్భావ వేడుకలకు సోనియా గాంధీని ముఖ్య అతిథిగా చేర్చేందుకు పీసీసీ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ఏఐసీసీ నేతలతో ఫోన్ లో మాట్లాడుతున్న రేవంత్ నేడు రాత్రికి ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. సోనియా గాంధీ హాజరుపై ఏఐసీసీ నుంచి ఇప్పటివరకు స్పష్టత రాకపోవడంతో నేరుగా ఢిల్లీ వెళ్లి ఆమెతో మాట్లాడి వ్యక్తిగతంగా ఆహ్వానించాలని భావిస్తున్నారు రేవంత్ రెడ్డి.

ప్రస్తుతం పంజాబ్ ఎన్నికల ప్రచారంలో ఉన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కూడా సోనియాగాంధీతో సీఎం రేవంత్ భేటీ కానున్న కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది. రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు కూడా ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి సోనియా గాంధీతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కూడా పిసిసి ఆహ్వానించింది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతున్న సందర్భంగా జరిగే ఈ కార్యక్రమానికి సోనియాగాంధీని ఆహ్వానించడం ద్వారా ప్రజల్లోకి స్పష్టమైన సందేశం వెళ్లడంతోపాటు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారుతుందని కాంగ్రెస్ భావిస్తోంది.

ఈ కార్యక్రమానికి సోనియా గాంధీ హాజరుకావడం పీసీసీకి గౌరవంగా మారింది. జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపు, ఆరోగ్య కారణాలను దృష్టిలో ఉంచుకుని సోనియా గాంధీ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని నిర్ణయం తీసుకుంటారా? లేక ఆమెకు బదులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను పంపిస్తారా అన్న ఉత్కంఠ రాష్ట్ర కాంగ్రెస్ నేతల్లో నెలకొంది.

# రాహుల్ వచ్చాకే దిగజారిన కాంగ్రెస్ ప్రమాణాలు

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు

దిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్పై విరుచుకుపడ్డారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై నిప్పులు చెరిగారు. రాహుల్ కాంగ్రెస్ లో చేరిన తర్వాత పార్టీ రాజకీయ స్థాయి పాతాళానికి పడిపోయిందని ఎద్దేవా చేశారు. ఓ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతీ విషయానికి సమావేశాలకు హాజరుకాకుండా పార్లమెంటును అగౌరవ పరుస్తుందని అసహనం వ్యక్తంచేశారు. కేంద్రం చేసిన చట్టాలపై వారు లేవనెత్తే ప్రతీ ప్రశ్నకు తాము సమాధానం చెప్తామని, అయినా కూడా సమావేశాల మధ్యలో లేచి వెళ్లిపోవడం, చర్చలు జరగకుండా ఆపడానికి ప్రయత్నించడం వంటి చర్యలకు పాల్పడతారని దుయ్యబట్టారు. ఇవి రాజ్యాంగ వ్యతిరేక చర్యలు కావా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్లోకి రావడంతో ఆ పార్టీ కార్యకలాపాల్లో మార్పు వచ్చిందని, అప్పటినుంచి పార్టీ ప్రమాణాలు పడిపోయాయన్నారు.

గత 20 ఏళ్లుగా వారు పార్లమెంటును బహిష్కరించడానికి రకరకాల సాకులు చెప్తున్నారన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ప్రధానమంత్రి సమాధానం ఇస్తున్నప్పుడు గంటన్నర పాటు ఆయనకు అంతరాయం కలిగించడం నా రాజకీయ చరిత్రలో నేనెప్పుడూ చూడలేదు. దేశ ప్రజలు తమ ఓట్లతో నరేంద్ర మోదీని ప్రధాని పదవిలో కూర్చోబెట్టారు.



ఆయనను అగౌరవపరచడం రాజ్యాంగ వ్యవస్థను అగౌరవపరచడంతో సమానంఅని షా పేర్కొన్నారు.



# మోడీ ప్రధాని కావడం కష్టమే

● అగ్నిపథ్‌తో దేశ సైనికులను ఘోరంగా అవమానించారు ● కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు

పట్నా: కేంద్రంలోని మోదీ సర్కార్పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. తనను తాను నిజమైన దేశభక్తుడిగా ప్రకటించుకుంటున్న ప్రధాని మోదీ అగ్నిపథ్ పథకంతో జవాన్లను అవమానించారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిహార్లోని పాలిగంజ్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్.. కేంద్రంలోని భాజపాపై విరుచుకుపడ్డారు. దేశం కోసం భగవంతుడు తనను ఇక్కడికి పంపించాడని ప్రధాని మోదీ వ్యాఖ్యానించడంపై రాహుల్ మండిపడ్డారు.

సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు మోదీ ప్రయత్ని స్తున్నారు. తానొక నిజమైన దేశభక్తుడిని అంటూ మోదీ ప్రజలను నమ్మి స్తు న్నారు. కానీ, అగ్నివీర్ పథకాన్ని అమలుచేసి సైనికులను ఘోరంగా అవమానించారు. ఆయన మళ్లీ ప్రధాని కావడం కష్టమే. ఇది రాహుల్ గ్యారంటీ. రాజ్యాంగ మార్పుకు కాషాయ పార్టీ పన్నుతున్న కుట్రను అడ్డుకుంటాం అని రాహుల్ దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా తమ కూటమికి ప్రజాదరణ లభిస్తోందని.. ఎన్నికల్లో తాము విజయం సాధిస్తామని రాహుల్ ధీమా వ్యక్తంచేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అగ్నిపథ్ పథకాన్ని తొలగిస్తాం. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తాం. నెలనెలా ప్రతీ మహిళా బ్యాంకు ఖాతాలో రూ. 8,500 జమ చేస్తాం అని హామీ ఇచ్చారు.

**కుంగిన ప్రచార వేదిక.. పట్టు కోల్పోయిన రాహుల్ :** ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిసా భారతి పాటలీపుత్ర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఆమె తరఫున ప్రచారంలో రాహుల్ పాల్గొన్నారు. ఈ క్రమంలో స్టేజీ కాస్త కుంగింది. దీంతో రాహుల్ పట్టుకోల్పోతుండగా.. పడిపోకుండా భారతి సాయం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచింది

### మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందని మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు మంత్రులది కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ కాదు.. పర్సనల్ రెస్పాన్సిబిలిటీ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ అంటే కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీగా వ్యవహరించాలి. కాని పర్సనల్ రెస్పాన్సిబిలిటీగా, పర్సనల్ ఎజెండాగా నడుస్తోందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ కొత్త నిర్వచనమిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి, మొన్నటివరకు జరిగిన కేబినెట్ సమావేశం వరకు తీరుతెన్నులు పరిశీలిస్తే ఎవరికి వారే యమునా తీరే అనే మాదిరిగా ఉందని దుయ్యబట్టారు. ఒక్కొక్క మంత్రి వద్ద రెండు నుంచి నాలుగు వరకు కీలక శాఖలు ఉన్నాయని ప్రతిరోజు ప్రతి శాఖకు సంబంధించిన ఒక్కొక్క అంశంలో లొసుగులు వెలుగులోకి వస్తున్నాయంటూ విమర్శించారు. రాష్ట్ర మంత్రులు శాఖాపరమైన సమీక్షలే నిర్వహించడం లేదంటూ ఆరోపించారు. పరిశ్రమలు, ఐటీ శాఖకు సంబంధించిన విషయంలో చిన్నతరహా, సూక్ష్మ పరిశ్రమలకు వేలకోట్ల రూపాయల సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా దాటవేస్తోందని మండిపడ్డారు. ఐటీ శాఖకు సంబంధించి కొత్త పరిశ్రమలు దేవుడెరుగు ఉన్న పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కేంద్రం ఇచ్చే సబ్సిడీలతో పాటు రాష్ట్రం ప్రకటించే సబ్సిడీలు అమలు జరగడం లేదని ఫైరయ్యారు. గత నాలుగు రోజులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యతలు నిర్వహించే సివిల్ సప్లై మంత్రిత్వ శాఖకు సంబంధించి ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, సరఫరాలు, నిల్వలు, చర్యల్లో కుంభకోణాలు బయటకు వచ్చాయని నిప్పులు చెరిగారు.

మరోవైపు ఇరిగేషన్ శాఖలోనూ కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో పాటు మేడిగడ్డ పరిస్థితి దయనీయంగా మారిందని నీటి సరఫరాలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. అటు, విద్యుత్ శాఖకు సంబంధించి అనేక విషయాలను లేవనెత్తారు. వ్యవసాయం, పరిశ్రమలు, వినియోదారులకు అసలు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలేదని నిలదీశారు. కామ్ కే వాస్తే కాదు.. నామ్ కే వాస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి గురించి ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మండిపడ్డారు. అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామ్ కే వాస్తే ముఖ్యమంత్రి అని..



కామ్ కే వాస్తే ముఖ్యమంత్రిగా దరిదావుల్లో కానరావడం లేదని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై, ప్రభుత్వ శాఖల్లో కరప్షన్ పై ముఖ్యమంత్రి నోరువిప్పడం లేదని, మరోవైపు సీఎం నిర్వహించే సమీక్షలకు సంబంధిత శాఖల మంత్రులే హాజరుకాలేని పరిస్థితి ఎదురైందని దుయ్యబట్టారు.

ఎవరికివారే యమునాతీరే అన్నట్లుగా కేబినెట్ మీటింగులు జరుగుతున్నాయంటూ విమర్శించారు. అంతేకాదు.. నామ్ కే వాస్తే ఉన్న ముఖ్యమంత్రికి కాకుండా.. కేవలం అధిష్టానానికి మాత్రమే తాము జిమ్మేదారిగా మంత్రులు వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రుల తీరు, వారి వ్యవహార శైలితో రాష్ట్రానికి, ప్రజానీకానికి తీవ్ర నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఓటరు తీర్పుపై ఉత్కంఠ

● హైదరాబాద్ సీటు ఏకపక్షమే..16 సీట్లపై కొనసాగుతున్న సస్పెన్స్
● జూన్ 4న ఓట్ల లెక్కింపు.. ఉత్కంఠకు తెర




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో 17 లోక్సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఫలితాల కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. ఓటర్ల తీర్పు ఎలా ఉండబోతుందనే ఉత్కంఠ రాజకీయపార్టీల్లో కొనసాగుతోంది. హైదరాబాద్ లోక్సభ స్థానం మినహిస్తే మిగిలిన 16 నియోజకవర్గాల్లో గెలుపుపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ధీమాగా ఉన్నాయి. ఈ 16 నియోజకవర్గాల్లో రెండు నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ రెండు చోట్ల పోరు హోరాహోరీగా జరగడంతో ఎవరు గెలుస్తారనేది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. సర్వే సంస్థలకు సైతం ఇక్కడి ఫలితం అంతుబట్టడంలేదట. అవే మహబూబ్నగర్, భువనగిరి. ఈ రెండు నియోజకవర్గాలు సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్టాత్మకంగా మారాయి. మహబూబ్నగర్ లోక్సభ నియోజకవర్గం సీఎం సొంత జిల్లా కాగా.. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి రేవంత్కు దగ్గర వ్యక్తిగా ఉన్నారు. దీంతో ఈ రెండు నియోజకవర్గాల్లో తప్పనిసరిగా గెలిచేందుకు హస్తం పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. బీజేపీ నుంచి బలమైన అభ్యర్థులు ఉండటంతో మహబూబ్నగర్, భువనగిరిలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య నువ్వా.. నేనా అన్నట్లు పోటీ జరిగిందని.. ఎవరు గెలిచినా 10 నుంచి 20 వేల లోపు మెజార్టీతోనే గెలిచే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మహబూబ్నగర్ లోక్సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా మాజీ మంత్రి డీకే అరుణ పోటీ చేశారు. డీకే అరుణకు జిల్లాపై మంచి పట్టుఉండటంతో పాటు.. ప్రజల్లో ఉండే మనిషిగా గుర్తింపు ఉంది. 2019 లోక్సభ ఎన్నికల్లో మహబూబ్నగర్ ఎంపీగా పోటీచేసి రెండో స్థానంలో నిలిచారు. అవే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన వంశీచందర్ రెడ్డి లక్షా 93 వేల 631 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు.

డీకే అరుణ 70వేలకు పైగా ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాసరెడ్డి చేతిలో ఓటమి చెందారు. డీకే అరుణకు, వంశీ చందర్రెడ్డి మధ్య దాదాపు లక్షా 40 వేల ఓట్ల తేడా ఉంది. ఈ ఎన్నికల్లో డీకే అరుణ, వంశీచందర్ రెడ్డి మధ్య రసవత్తరమైన పోరు జరిగింది. ఎన్నికల ప్రచారంలో ఒకరిపై ఒకరు మాటల యుద్ధం కొనసాగించారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి వంశీచందర్ రెడ్డి గెలుపుకోసం తీవ్రంగా కృషి చేశారు. దీంతో ఇక్కడ ఎవరు గెలుస్తారనేది ఆసక్తిగా మారింది. విజయంపై ఇద్దరు నేతలు ధీమాతో ఉన్నారు. డీకే అరుణ స్వల్ప మెజార్టీతో బయటపడే అవకాశం ఉందని కొందరు అంచనావేస్తే.. వంశీ చందర్రెడ్డి గెలిచే అవకాశం ఉందని మరికొందరు అంచనా వేస్తున్నారు. భువనగిరి లోక్సభ స్థానంలో ఎవరు గెలుస్తారనేది ఆసక్తిరేపుతోంది. కాంగ్రెస్కు కంచుకోటగా.. కోమటిరెడ్డి బ్రదర్స్కు కేరాఫ్ అడ్రస్గా ఉన్న ఈ నియోజకవర్గంలో గెలుపు కాంగ్రెస్కు ప్రతిష్టాత్మకంగా మారింది. ఈ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంత ఓటర్లు అధికంగా ఉంటారు. దీంతో ఇక్కడ కాంగ్రెస్ ఈజీగా గెలుస్తుందని అంతా అంచనావేశారు. కానీ బీజేపీ నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ను రంగంలోకి దింపడంతో ఆయన కాంగ్రెస్కు గట్టిపోటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు రేవంత్రెడ్డికి సన్నిహితుడిగా పేరొందిన చామల కిరణ్కుమార్ రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడంతో ఈ నియోజకవర్గంలో విజయం కోసం కొంచెం ఎక్కువగా కష్టపడాల్సి వచ్చిందని ఆ పార్టీ నాయకులు కొందరు బహిరంగంగానే చెప్పుకుంటున్న పరిస్థితి నెలకొంది. భువనగిరిలో బీసీ సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉంటారు. బూర నర్సయ్యగౌడ్ బీసీ కావడంతో ఆ వర్గం ఓట్లు తమకు పడతాయని బీజేపీ ఆశిస్తోంది. బీసీ ఓట్లలో ఎక్కువశాతం తనకే పడతాయని.. గెలవడం సులువని బూర నర్సయ్యగౌడ్ కాన్ఫిడెంట్తో ఉన్నారు. గెలుపుపై కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ.. లోలోపల ఓటమి భయం వెంటాడుతోందనే ప్రచారం జరుగుతోంది. ఈ రెండు నియోజకవర్గాల్లో ఓటర్లు ఎవరికి అనుకూలంగా తీర్పు ఇచ్చారనేది జూన్4న తేలనుంది.



## తెలంగాణలో ముగిసిన
# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక

### ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు ముగిసిన పోలింగ్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సోమవారం పోలింగ్ నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. పోలింగ్ కేంద్రాల్లో క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు అధికారులు. మూడు ఉమ్మడి జిల్లాల్లో 34 అసెంబ్లీ స్థానాల పరిధిలో పోలింగ్ జరిగింది. జూన్ 5వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ జరగనుంది. ఈ ఎన్నిక బరిలో కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్), బీఆర్ఎస్ నుంచి రాకేష్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి ఉన్నారు. మొత్తంగా 52 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో నిలిచారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకే 60 శాతం పోలింగ్ దాటింది. ఇంకా క్యూలైన్లలో చాలా మంది అభ్యర్థులు ఉన్నారు. వారి ఓటింగ్ పూర్తయితే.. పోలింగ్ శాతం మరింత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే, 4 గంటల లోపు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సను నల్లగొండ స్ట్రాంగ్ రూమ్కు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ ఎన్నిక ఫలితాలను జూన్ 5వ తేదీన వెల్లడించనున్నారు.

## ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై
# విచారణ వాయిదా

● మద్యం కుంభకోణం వ్యవహారంలో ఢిల్లీ హైకోర్టులో విచారణ
● ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరుకు పిటిషన్ల దాఖలు



డిల్లీ: మద్యం కుంభకోణం వ్యవహారంలో ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ కవిత దాఖ్ ్లలు చేసిన పిటిషన్లపై దిల్లీ హైకోర్టు విచారణ చేపట్టింది. ఆమె తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. నిబంధనలకు విరుద్ధంగా కవితను అరెస్టు చేశారని వాదించారు. మహిళలను విచారించే విషయంలో స్పష్టత కోసం సీఆర్పీసీలోని అంశాలను లేవనెత్తుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని, దానిపై విచారణ జరుగుతుండగానే ఈడీ, సీబీఐ సమన్లు ఇచ్చాయని కోర్టుకు వివరించారు. ఇదే విషయాన్ని సుప్రీం కోర్టులో ప్రస్తా వించగా.. తదుపరి విచారణ వరకు సమన్లు ఇవ్వబోమని అదనపు సొలిసిటర్ జనరల్ ప్రక టన చేశారని అన్నారు. అంతలోనే ఒక రోజు కవిత ఇంట్లో సోదాలు నిర్వహించి, అదే రోజు సాయంత్రానికి అరెస్టు చేశారని చెప్పారు. ఒక పార్టీలో ముఖ్య నాయకురాలిగా, ఎమ్మెల్సీగా ఉన్న ఆమెపై తప్పుడు ఆరోపణలతో కేసు పెట్టి అరెస్టు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మహిళ హక్కులను కాలరాసే విధంగా దర్యాప్తు సంస్థలు వ్యవహరించాయని, మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేశాయని ఆరోపించారు. కేసులో అన్ని వివరాలను పరి శీలించి బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అయితే, దీనిపై తమ వాదనలు విని పించేందుకు ఈడీ తరఫు న్యాయవాది గడువు కోరారు. మంగళవారం తగిన డాక్యుమెంట్లతో కోర్టుకు భౌతికంగా హాజరై వాదనలు వినిపిస్తామన్నారు. ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేసింది.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
# అవినీతిని కప్పిపుచ్చుకున్నందుకే విమర్శలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తన అవినీతిని కప్పి వుచ్చుకునేందుకే తనపై ఎదుర్దాడు చేస్తు న్నారని బిజెపి శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ... మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇన్ని రోజులకైనా స్పందించినందుకు సంతోషంగా ఉందని బిజెపి శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజల పక్షానా ప్రతిపక్షనేతగా తాను అడిగిన 19 ప్రశ్నల్లో ఒక్కదానికే మాత్రమే సమాధానం చెప్పి మిగతా వాటికి ఆన్సర్ చేయకుండా తెలివిగా తప్పించుకున్నారు. సన్న బియ్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం దగ్గర ఉన్న స్టాక్ నే మిల్లింగ్ చేయిస్తామని, అందుకు ముందుగా ఇచ్చిన టెండర్ ను క్యాన్సిల్ చేస్తామని ఇప్పుడు చెబుతున్నారు, కరెక్ట్ ఇదే విషయాన్నే నేను అడిగాను, ప్రభుత్వం దగ్గర ఉన్న వడ్లనే మిల్లింగ్ చేస్తే...క్వింటాకు రూ. 3500లకే వస్తాయి కదా, మరి యాక్షన్ లో క్వింటాకు రూ. 5700లకు కొనడం ఎందుకు అని అడిగాము, ఈ ఆలోచన టెండర్ చేసే ముందు ఉంటే బాగుండేది.

ఈ ఇష్యూ కాకుండే కాదు కాదా అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడు క్వింటాకు 4000కి మించి టెండర్ ఇవ్వలేదు. ప్రశ్నించి ప్రతీ వారిని మీరే కొనుగోలు చేయండి, అని అనడం వితండవాదం. మీలాగా మేము ఏం ట్రేడర్స్ బిజినెస్ చేసేవాళ్లం కాదు, లేకుంటే మీలాగా...అలాంటి ట్రేడర్స్ తో దందాలు చేసే అలవాటు మాకు లేదన్నారు. వందల కోట్ల ధాన్యం నిల్వలు పెట్టుకుని, గతంలో తప్పులు చేసిన మిల్లర్లను ఎంత మందిని డిపాల్టర్లుగా గుర్తించారు, ముందు ఆ లిస్ట్ ను బయటపెట్టండన్నారు. తప్పు చేసిన మిల్లర్లపై చట్టపరంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మేము కాదనడం లేదు, కాని ఆ తప్పులను సాకుగా చూపి, మీరు ఇంకో మార్గంలో వసూళ్లకు పాల్పడటాన్ని ప్రశ్నించామన్నారు. ఇందుకు ఏప్రిల్ 18న జలసౌధలో మిల్లర్లతో జరిగిన బాండ్ పేపర్స్ , సెటిల్ మెంట్ మీటింగ్ వాస్తవం కాదా.. దానికి మీరు సాక్షం కాదా..సివిల్ సప్లైయ్ శాఖలో లంచాలు, కమీషన్లు తీసుకుంటే...చెప్పండి కఠిన చర్యలు తీసుకుంటామంటున్నారు, మంచిదే...కాని ఆ కమిషన్లు, లంచాలు తీసుకున్నదే మీరంటుంటే...ఎవరి మీద చర్యలు తీసుకుంటారు, ఇదే చూస్తే దొంగే దొంగ దొంగ అంటున్నట్లుగా ఉందన్నారు.

తడిసిన ధాన్యం గింజ లేకుండా కొనుగోలు చేశామని అంటున్నారు, వాస్తవ పరిస్థితి అలా లేదు, అసలు సివిల్ సప్లయ్ శాఖ మంత్రి కనీసం కొనుగోలు కేంద్రాలకు వెళ్లితే కదా...ఆయన ఆ విషయాలు, రైతుల కష్టాలు తెలిసేది. హైదరాబాద్ లో కూర్చిని అంతా బాగుంది అని జబ్బలు చరుచుకుంటే సరిపోదన్నారు. క్వింటాకు 2 నుంచి 4 కిలోల ఎక్కువ కాంట వేస్తూ రైతులను పట్టపగలే దొచుకుంటుంటే ఆ విషయాన్ని మంత్రి ప్రస్తవించకపోవడం అన్నదాతలను అవమాన పరిచినట్లేనన్నారు. పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి క్షేత్రస్థాయిలలో కల్లాల్లో పర్యటించి రైతులు సమస్యలు తెలుసుకున్నారు. అధ్యక్షుడి అనుమతితోనే మేమ రైతుల సమస్యల కోసం ముఖ్యమంత్రిగారిని బీజేపీ ప్రతిపక్ష ఎమ్మెల్యేలం కలిసి వినతిపత్రం ఇచ్చాము, ఇదీ కూడా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలోనే అన్నారు. అందరి సమక్షంలోనే ముఖ్యమంత్రిగారిని మేము మీ సమక్షంలోనే కలిసిన విషయాన్ని కూడా నిన్ను కాపాడుకోవడం కోసం...వాడుకోవడం కంటే దిగజారుడు మరొకటి ఉండదన్నారు. మీ తాటాకు చప్పుళ్ళు కు ఇక్కడ భయపడేవారు ఎవరు లేదు, బీజేపీ నేతలు భయపడేవారు కాదన్నారు. ప్రెస్ మీట్లు పెట్టి... చేతులు దులువుకుంటే...తప్పులు ఒప్పులుగా మారవు, వాస్తవాలు బయటకు రావాలంటే కమిటీ వేసి నిగ్గు తేల్చాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. లేకుంటే...కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసి వాస్తవాలు తేల్చాలని కోరుతామన్నారు.





# ఉత్తమ్ కుమార్‌పై ఫైర్ అయిన మహేశ్వర్ రెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఉత్తమ్ కుమార్ పై బీజెఎల్పీ నేత మహేశ్వర రెడ్డి ఫైర్ అయ్యారు. నేను సంధించిన 19 ప్రశ్నల్లో ఒక్కదానికే మంత్రి ఉత్తమ్ సమాధానం ఇచ్చారన్నారు. సన్నబియ్యం కొనుగోలు విషయంలో మా సూచన తీసుకున్నందుకు ధన్యవాదాలన్నారు. మంత్రి ఉత్తమ్ ఫ్రస్ట్రేషన్ లో దిగజారుడు మాటలు మాట్లాడారని తెలిపారు. నాయకుడిని తయారు చేసే, సామర్థ్యం ఉన్న నేతలకు పదవులు ఇచ్చే పార్టీ బీజేపీ అన్నారు. మీరు పిసిసి పదవి ఎలా తెచ్చుకున్నారో నాకు తెలుసని కీలక వ్యాఖ్యలు చేశారు. వుట్టింటి వ్యవహారం మేనమామకు ఎరుక అన్నట్లు ఉత్తమ్ చరిత్ర నాకు తెలుసన్నారు. కిషన్ రెడ్డి ఆదేశాల మేరకే సీఎం రేవంత్ ను కలిసి ధాన్యం కొనుగోలుపై వినతి పత్రం ఇచ్చామన్నారు. రైస్ మిల్లర్లు 22 వేల కోట్లు బకాయిలు ఉన్నారని మీరే చెవ్వన్నారని గుర్తు చేశారు.
డిఫాల్టర్ల లిస్ట్ ఎందుకు బయట పెట్టడం లేదన్నారు. వేల కోట్ల ప్రజాధనం ఉన్న అంశంలో బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. తరుగుపై ఎప్పుడైనా మంత్రి కల్లాలకు వెళ్లి పరిశీలించారా ? అని ప్రశ్నించారు. జీఓ నెంబర్ 1, కమిటీ ఏర్పాటు, భేటీ, గైడ్ లైన్స్ ఒకేరోజు ఎలా సాధ్యం అయ్యాయి? అని ప్రశ్నించారు. మిల్లర్లతో వంద రూపాయల బాండ్ పేపర్ మీద ఒప్పందం చేసుకున్నారని తెలిపారు.
ఆ బాండ్ పేపర్ బయట పెడుతున్న. మంత్రి ఉత్తమ్ సమాధానం చెప్పాలన్నారు. 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లిఫ్ట్ చేసేందుకు కాంట్రాక్టర్లకు టెండర్ ఇచ్చారన్నారు. 90 రోజులైన వాళ్లు లిఫ్ట్ చేయడం లేదు వాళ్ళ మీద చర్యలు తీసుకుంటారా లేదా? అని ప్రశ్నించారు. పర్సనల్ గా మాట్లాడితే బాగోదన్నారు. నిన్న వేలు చూవుడేతు మంత్రి మాట్లాడారు.
ఇక్కడ భయపడే వారు ఎవరు లేరన్నారు. సివిల్ సప్లై అవకతవకలపై సిబిఐ ఎంక్వైరీ జరగాలన్నారు. కేంద్రానికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

# వారణాసికి ప్రచారానికి తెలంగాణ బీజేపీ నేతలు

## మోడీ గెలుపు కోసం కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటల





తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః దేశ ఆధ్యాత్మిక ప్రాంతంలోని భారత ప్రధాని నరేంద్ర మోడీ పోటీ చేస్తున్న వారణాసి నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ నేతలు బయలుదేరి వెళ్లారు. ప్రతిష్టాత్మక వారణాసి నియోజకవర్గంలో ప్రధానంగా తెలుగువారు అధికంగా ఉండే ప్రాంతాలను కేంద్రీకరించి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గా పోటీ చేసిన ఈటల రాజేందర్ లు ప్రచారం చేసే అవకాశం ఉంది. గతంలో మరణం లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయస్థాయిలో ప్రచారం చేసేందుకు మొదటిసారి వారణాసి వెళ్లడం విశేషం.
వారణాసి లోక్సభ అభ్యర్థిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల బరిలో దిగారు. ఆ క్రమంలో ఆయనకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు తెలంగాణలోని బీజేపీ కీలక నేతలు వారణాసి బాట పట్టారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్, ఈటల రాజేందర్ వారణాసి చేరుకున్నారు. మరోవైపు ఆ పార్టీ ఎంపీ బండి సంజయ్.. ఇప్పటికే వారణాసిలో తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక ఏపీలోని బీజేపీ అగ్రనేతలు జీవీఎల్ నరసింహరావు, భాను ప్రకాశ్ రెడ్డి, హర్షవర్ధన్ తదితరులు వారణాసిలో మోదీకి మద్దతుగా ప్రచారం చేపట్టారు. అయితే వారణాసిలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. మోదీ గెలుపులో వారి ఓట్లు కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకకు చెందిన కీలక నేతలంతా వారణాసికి చేరుకుని.. మోదీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక వారణాసిలో తుది దశ పోలింగ్.. అంటే జూన్ 1వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో వారణాసి లోక్సభ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి మోదీని గెలిపించేందుకు కమలనాథులు తమదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. ఇక మే 14వ తేదీన ప్రధాని మోదీ వారణాసి లోక్సభ అభ్యర్థిగా.. ర్యాలీగా వెళ్లి తన నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి సమర్పించిన సంగతి తెలిసిందే.
వారణాసి వెళ్తున్న సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, మల్కాజ్ గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వద్ద మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గతంలో మరెన్నో విధంగా దేశంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని అన్నారు. మోడీ పాలనలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని దేశ అభ్యున్నతికి ఎనలేని సేవలందించారన్నారు. వారణాసీలో మోదీ హవాను ప్రత్యక్షంగా చూసేందుకు అక్కడికి వెళ్తున్నామన్నారు. వారణాసిలో నరేంద్ర మోడీ గెలువు కోసం తాము కూడా భాగస్వామ్యం కావడం పట్ల అదృష్టంగా భావిస్తున్నామన్నారు.
ఆయన గెలువులో మేముకూడా భాగస్వామం అవుతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.
పది సంవత్సరాల మోదీ పని విధానమే దేశమంతా బీజేపీని గెలిపిస్తుందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చర్మిష్మాతో మాలాంటి అనేకమంది ఎంపీలుగా గెలవబోతున్నామన్నారు.

## రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్రరాజేశంతో సీఎం రేవంత్ చర్చ

- పలు నమూనాలను పరిశీలించిన సీఎం
- తుది నమూనాపై పలు సూచనలు చేసిన రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను సీఎం రేవంత్ పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. అయితే రాష్ట్ర అధికారిక చిహ్నంను మార్చొద్దని పలువురు రాజకీయ నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ, రేవంత్ మాత్రం పెడచెవిన పెట్టారు. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీ తీసుకొచ్చారు. టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్సైట్లు, ఆన్లైన్ ప్లాట్ఫామ్లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ను టీఎస్ బదులుగా టీజీగా ఉపయోగిస్తున్నారు. లెటర్ హెడ్స్ రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ జీవోలు ఇతర అధికారిక వెబ్ సైట్లు ఆన్లైన్ జీవోల్లో టీజీగా మార్చారు.

# డీజీపీని కలిసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## శ్రీధర్ హత్య కేసుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః వనపర్తి జిల్లాలో సంచలనం సృష్టించిన బీఆర్ఎస్ సీనియర్ నేత శ్రీధర్ రెడ్డి హత్య కేసులో సమగ్ర విచారణ జరపాలని ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. హత్య జరిగి రోజులు గడుస్తున్నా పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రవీణ్ ఆరోపించారు. ఇదే అంశంపై ఆయన సోమవారం డీజీపీ రవిగుప్తాని కలిశారు. అనంతరం మాట్లాడుతూ.. మంత్రి జూపల్లి కృష్ణారావు మీద ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటి వరకు ఈ కేసులో ఎవ్వరిని అరెస్ట్ చెయ్యలేదు. ప్రధాన నిందితుడు జూపల్లి ఇంట్లోనే ఉన్నాడు. శ్రీధర్ రెడ్డి హత్యను ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలి. వారం రోజుల్లో ఈ కేసులో న్యాయం జరగకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం అని ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాపింగ్ అంశంపై కూడా మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ దేశ భద్రతకు సంబంధించినదని.. స్వార్థ ప్రయోజనాల కోసం తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ట్యాపింగ్ వెనక ఎవరున్నా సమగ్ర దర్యాప్తు జరపాలని, నిందితులకు శిక్షలు పడేలా చేయాలని కోరారు. వనపర్తి జిల్లాలో సంచలనం సృష్టించిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి హత్య వ్యవహారం కొలిక్కి రాలేదు. గత బుధవారం అర్ధరాత్రి చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్రెడ్డి ప్రధాన అనుచరుడు శ్రీధర్ రెడ్డి హత్యకు గురయ్యారు. ఈ హత్యపై ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వచ్చి నేరుగా పోలీసులపై, మంత్రి జూపల్లి కృష్ణారావుపై నిందారోపణలు చేయగా, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పకపోతే పరువు నష్టం దావా వేస్తానని మంత్రి జూపల్లి స్పందించారు. వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు రాజకీయ రంగు పులిమి, బీఆర్ఎస్ శవ రాజకీయాలు చేస్తోందని మంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు దారి తీసిన పరిణామాలు, వ్యక్తిగత, రాజకీయ కక్షలు, వివాహేతర సంబంధాలు, భూవివాదాలు, కు టుంబ సభ్యుల మధ్య ఉన్న తగవులపై విచారణ జరువుతున్నారు. అయితే.. శ్రీధర్ రెడ్డి వ్యక్తిగత కారణాల వల్లే హత్యకు గురయ్యారని కొందరు అంటున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి వారి కుటుంబాల్లో భూ తగాదాల సమస్య ఉందని, వారిలో ఎవరో ఒకరు ఈ హత్యకు పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. అలాగే మూడు సంవత్సరాల క్రితం గ్రామంలో ఓ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి భూ సమస్యలో అదే గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధి అడ్డుగా రావడంతో అతనిపై హ త్యాయత్నం కేసు పెట్టించి జైలుకు పంపించాడని, అతనే మనసులో పెట్టుకుని ఈ హత్య చేయించినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే శ్రీధర్రెడ్డి గ్రా మంలో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, ఇన్నాళ్లు అధికార పార్టీలో ఉండటంతో అతడిని ఏమీ చేయలేక.. ప్రభుత్వం మారడంతో మాజీ ప్రజాప్రతినిధి అండతో అతని అనుచరులైన కొందరు ఈ హత్య చేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. గ్రామంలో జరిగే భూ పంచాయతీల విషయంలో బాధితులు శ్రీధర్ రెడ్డిని సంప్రదించే వారని, అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉం డటంతో చాలా వివాదాలను పరిష్కరించే వాడని, ఈ క్రమంలో పాతకక్షలు ఉన్న వారు ఈ హత్య చేసుంటారనే అనుమానాలు వస్తున్నాయి. గ్రామస్థులు మాత్రం శ్రీధర్ రెడ్డి హత్య రాజకీయ కోణంలోనే జరిగిందని, ఆయనకు వ్యక్తిగత సమస్యలు ఏవీ లేవని, ఆయన ఏ వివాదంలో తలదూర్చే వ్యక్తి కాదని అంటున్నారు. ప్రధానంగా.. రాజకీయ కక్షలతో పాటు వివాహేతర సంబంధంపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని, ఇప్పటికే పలువురు అనుమానితులను విచారిస్తున్నారని స మాచారం. ఈ ఉదాంతం రాజకీయ రంగు పులుముకోవడం, సోషల్ మీడియా వేదికగా ఇరు పార్టీల నాయకు లు వారు ఆరోపణలు చేసుకుంటుండటం, కేసు కొలిక్కి రాకపోవడంతో పోలీసులకు తలనొప్పిగా మారింది

## జూన్ 5 తర్వాత ఇండియా కూటమి

# అధికారంలోకి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: దేశంలో జూన్ 5తర్వాత కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని మాజీ ఎంపీ. వీ.హనుమంతరావు అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమి కొట్టినప్పుడు మన దేశంలో గుండు సూది కూడా తయారు కాలేదన్నారు. నెహ్రూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి దేశాన్ని నడిపించాడన్నారు. పంచవర్ష ప్రణాళిక లు నెహ్రూ తెచ్చిండని తెలిపారు. దేశంలో డ్యామ్ లు కట్టించింది నెహ్రూ నే అన్నారు. మోడీ ఏమి మాట్లాడుతుండో అర్థం కావట్లేదన్నారు. రాజీవ్ గాంధీ తెచ్చిన ప్రభుత్వ రంగ సంస్థలు కూడా మోడీ ప్రైవేట్ చేస్తుండన్నారు. కాంగ్రెస్ ఏమి తెచ్చింది అంటుండ్రు.. కాంగ్రెస్ స్వాతంత్ర్యాన్ని తెచ్చిందన్నారు. అంబేద్కర్ తెచ్చిన రాజ్యాంగాన్ని మోడీ మార్చాలని చూస్తున్నారని తెలిపారు. బీజేపీ వాళ్ళు రాముడి పేరుతో ఓట్లు అడుగుతున్నారన్నారు. అట్టడుగు వర్గాలకు న్యాయం చేయాలని రాహుల్ గాంధీ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు నరేంద్ర మోడీ హటావ్,దేశాన్ని బచావ్ అంటున్నారని తెలిపారు. దేశంలో జూన్ 5తర్వాత కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. మరోవైపు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నెహ్రూ ప్రతిష్టను తగ్గించేందుకు ఆర్ఎస్సెస్, బీజేపీ లు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పండిట్ జవర్ లాల్ నెహ్రూ దేశాన్ని దూర దృష్టితో చూస్తున్నారని తెలిపారు. నెహ్రూను విమర్శించే వాళ్ళను చూసి నిజమైన దేశ భక్తులు ఇప్పుడు బాధ పడుతున్నారని తెలిపారు.

# ఇరాన్ ప్రెసిడెంట్ అయతుల్లా సయ్యద్ ఇబ్రహీం రైసీ మృతికి

## కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సంతాపం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఇరాన్ ప్రెసిడెంట్ అయతుల్లా సయ్యద్ ఇబ్రహీం రైస్ మృతి పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి హృదయపూర్వక సంతాపాన్ని వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర పర్యాటక, సంస్కృతి, డోనర్ గోఐ మంత్రి జి కిషన్ రెడ్డి హెచ్ ఈ కి సంతాపాన్ని తెలియజేశారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అధ్యక్షుడు అయతుల్లా సయ్యద్ ఇబ్రహీం రైసీ, హైదరాబాద్లోని డిప్యూటీ కాన్సుల్ జనరల్ అఘా మహ్మద్ షఫీకి తన ప్రాతినిధ్యం ద్వారా మోమిన్ షబానా తెలంగాణ మైనారిటీ వ్యవహారాలు, తో పాటు తెలంగాణ మాజీ రాష్ట్ర ప్రతినిధి ఇంద్రపాల్ సింగ్,,ఫిరాసత్ అలీ, హకీమ్ తైయాబీ, హైదరాబాద్లోని ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ కార్యాలయ కాన్సులేట్ జనరల్లో సమర్పించారు.

# పార్లమెంట్ ఎన్నికల అంతిమ ఫలితాన్ని ఆకస్మికంగా ప్రకటించవద్దు

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పోలైన ఓట్ల లెక్కింపు అన్ని విధాలుగా సక్రమంగా జరిగిందో లేదో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది ఫలితాన్ని ప్రకటించాలని ఆయన అన్నారు.సోమవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ కసరత్తు కోసం జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. తుది ఫలితం అనంతరం ఫారమ్ నంబర్ 21 సి (గెలువు సర్టిఫికేట్) జారీ చేయబడుతుంది. రాజీవ్ కుమార్ , జ్ఞానేష్ కుమార్, ఎలక్షన్ కమీషనర్, దేశంలోని స్పెక్ట్రమ్లోని అధికారులందరికీ పోలింగ్ను విజయవంతంగా నిర్వహించినందుకు ఇప్పటివరకు విజయవంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. కౌంటింగ్లో ప్రతి అంశంలోనూ నిబంధనలను నిశితంగా పాటించాలని, కౌంటింగ్ హాల్లలో అన్ని చర్యలలో పారదర్శకంగా ఉండాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆర్ఓలను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఏర్పడే ఏవైనా సమస్యలను నిర్వహించడంలో తీవ్ర జాగ్రత్త వహించలాన్నారు. కౌంటింగ్ కోసం తగినంత సంఖ్యలో కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, రౌండ్ల వారీగా ప్రకటనలు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్లోకి వీడియో కెమెరాలు, సెల్ఫోన్లు తీసుకురావడం నిషేధం. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత కల్పించాలి. స్ట్రాంగ్రూమ్ల నుంచి ఈవీఎంఎస్ను తీసుకొచ్చే సమయంలో ఏదైనా అలసత్వం ఉంటే ఎలాంటి లోసుగులు లేదా ప్రోటోకాల్ ఉల్లంఘన జరగదని ఆయన చెప్పారు. వివి ప్యాడ స్లిప్లను జాగ్రత్తగా నిర్వహించాలని మరియు భవిష్యత్తులో ధృవీకరణ/వ్యాజ్యం ఏదైనా ఉంటే వాటిని లెక్కించిన తర్వాత వాటిని నియమించబడిన సీల్డ్ కవర్లో ఉంచాలని సిసిఆర్ఓ లను కోరింది. హైదరాబాద్ నుంచితెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్, అడిషనల్ సీఈఓ డీఎస్ లోకేశ్ కుమార్, జాయింట్ సీఈఓ సరఫ్ రాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవోలు అబ్దుల్ హమీద్, బి. హరిసింగ్లతో కలిసి సదస్సుకు హాజరయ్యారు.మెదక్ కలెక్టర్ కార్యలయం నుంచి మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నియమాలను తప్పనిసరిగా పాటించి కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు చేశామని ,కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని , కౌంటింగ్ ను పారదర్శకంగా ,సీసీటీవీ కెమెరాలు,కేంద్ర బలగాలు పహారా ల ముందు కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ పద్మాశ్రీ ఆర్డీవో రమాదేవి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొలుత జాతీయ జెండా ఎగరవేసింది

# కాంగ్రెస్ పార్టీనే : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: జాతీయ జెండా ఎగరవేసింది కాంగ్రెస్ పార్టీ నే అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. దేశ తొలిప్రదాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఇందిరా భవన్ లో కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం ఈ స్థాయిలో ఉందంటే దానికి కారణం నెహ్రూ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో వ్యవసాయానికి,పారిశ్రామికంగా దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కొన్ని దృష్ట శక్తులు దేశానికి ఆయన చేసిన సేవలు , త్యాగాన్ని తగ్గించేందు కుట్ర చేస్తున్నారని తెలిపారు. కాశ్మీర్ అంశం అప్పుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేర్చిన అంశమే ఉన్నప్పుడు ఆర్టికల్ 370డి అన్నారు. స్వాతంత్రం ఎప్పుడు వచ్చింది కాంగ్రెస్ అద్వర్యంలో కాదా? అని ప్రశ్నించారు. జాతీయ జెండా ఎగరవేసింది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు. కాంగ్రెస్ నేతలను విమర్శించడం సరికాదన్నారు. దేశంలో మతసామరస్యం కాపాడాల్సిన ప్రధాని నే.. మత విద్వేషం పెంచుతున్నారని మండిపడ్డారు. ఆర్థిక వెనుకబాటు తనం కారణం తో రిజర్వేషన్లు ఇస్తున్న మోడీ.. ఆ కోటా లో మైనార్టీలు కూడా బెనిఫిట్ పొందుతున్నారని తెలిపారు. తెలంగాణకి వచ్చి మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తా అంటాడన్నారు. పదేళ్ళలో హిందు సమాజం కి బీజేపీ ఏదైనా లబ్ది చేకూర్చారా..? అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలో 75 శాతం హిందు సమాజం.. ఈబీడబ్లూసీ రిజర్వేషన్లు లో లబ్ది చేకూర్చకుండా చేసింది మోడీ కదా..? అని మండిపడ్డారు. తెలంగాణలో 4 శాతం మైనార్టీ రిజర్వేషన్లు తొలగిస్తే ఈబీడబ్లూసీ రిజర్వేషన్ లో లబ్ది పొందరా..? అని ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ ఇస్తున్నది మోడీ అన్నారు. ఆర్థిక వెనుకబాటు ఆధారంగా రిజర్వేషన్ ఇచ్చింది మేము అన్నారు. దళితులు బీసీ,ఎస్టీల హక్కులు బీజేపీ కాల రాస్తోందన్నారు. మత విద్వేషాలు పెంచి బీజేపీ లబ్దిపొందాలని చూస్తున్నారన్నారు. కానీ హిందువులకు మేలుచేసింది ఏం లేదన్నారు.

## ఓటమి భయంతో

# డబ్బులు పంచుతున్న కాంగ్రెస్ నేతలు

## మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం సరికాదు. ఇది దారుణం అని మండిపడ్డారు. నల్లగొండలో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. పోలీస్ రాజ్యం నడుస్తోంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాగైనా గెలవాలని అరాచకాలు సృష్టిస్తోంది కాంగ్రెస్ పార్టీ. గ్రాడ్యుయేట్ ఎన్నికలో కాంగ్రెస్కు బుద్ధి చెప్పేందుకు ఓటర్లు నడుం బిగించారు. ప్రశ్నించే వారిపై ఈ ప్రభుత్వం దాడులు చేస్తూ భయాందోళనకు గురి చేస్తుంది అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వం వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు భారీగా పెరిగింది. పోలీసులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా ఉండొద్దు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల మాదిరి పని చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

# అత్యంత వైభవంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియజేశారు. జూన్ 2 వ తేదీన ఉదయం గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన అమరులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై నేడు డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో సి.ఎస్ శాంతి కుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీపీ రవీ గుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీ.ఏ.డీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, పరేడ్ గ్రౌండ్ లో ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించడంతో పాటు, సందేశం ఉంటుందని తెలిపారు. సాయంత్రం 7 గంటల నుండి రాత్ర 9 గంటల వరకు ట్యాంక్ బండ్ పై రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్ద ఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్టు తెలిపారు. దీనితో పాటు, శిక్షణ పొందుతున్న 5000 మంది పోలీస్ అధికారులు బ్యాండ్ తో ఈ ప్రదర్శనలో పాల్గొంటారని అన్నారు. ట్యాంక్ బండ్ పై దాదావు 80 స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాల చే తయారు చేసిన పలు వస్తువుల లతో పాటు నగరంలోని పేరొందిన హోటళ్ళచే ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే నగరపౌరులతో వచ్చే పిల్లలకు పలు క్రీడలతో కూడిన వినోద శాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్ పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శన తోపాటు లేజర్ షో ఏర్పాటుచేశామని శాంతి కుమారి వివరించారు. రాష్ట్ర అవతరణ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ డీజీలు సంజయ్ కుమార్ జైన్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, నగర పోలీస్ అడిషనల కమీషనర్ , సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు, ఎన్.పీ.డీ.సి.ఎల్ ఎండీ ముష్రాఫ్, హెచ్ ఎండీఏ అడిషనల్ కమీషనర్ ఆమ్రపాలి కాటా తదితర అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు అవినీతిపై

# సీఎం ఎందుకు స్పందించడం లేదు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ధాన్యం కొనుగోలు అవినీతిపై ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి సమీక్షలకు సంబంధిత మంత్రులు హాజరుకావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ఎవరికి వారే అన్నట్లుగా ఉన్నారని తెలిపారు. మంత్రి వర్గ కూర్పులో ముఖ్యమంత్రి నామ్ కే వాస్తే గా ఉన్నారని తెలిపారు. డిల్లీకి కప్పం కట్టేందుకే మంత్రివర్గం ఉన్నట్లు ఉందన్నారు. ధనిక రాష్ట్ర ఆస్తులు తరుగుతున్నాయి. మంత్రుల ఆస్తులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. సివిల్ సప్లై శాఖను ఆ రోజు బీఆర్ఎస్, ఈ రోజు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని తెలిపారు. ధాన్యం కొనుగోలులో జరిగే అవినీతిపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ ఒక్కో దశ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఢిల్లీ వెళ్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ వెళ్లే విమానాన్ని ఎన్నికల కమిషన్ తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాకు నీవు.. నీకు నేను అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు.



## చెయ్యెత్తి జై కొట్టిన తెలుగోడు

# ఎన్టీఆర్ @101







- నటనా రంగంలో మెప్పించి పాలకుడిగా పరిపాలించి
- ప్రజల హృదయాల్లో అన్నగా నిలిచిన నేత

దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ ఇటు నటనా రంగంలో రాజకీయ రంగంలోనూ తనకు తానే సాటి తనకు ఎవరూ లేరు పోటీ అని నిరూపించుకున్నారు. ఎన్టీఆర్ నటనా రంగంలో రాముడి పాత్ర వేసినా కృష్ణుడు పాత్ర ధరించినా దుర్యోధనుడిగా నటించినా రావణునిగా ప్రదర్శించినా ప్రేక్షకులను అలరించి శభాష్ అనిపించుకున్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టారని ప్రశ్నిస్తూ రాజకీయ పార్టీ ప్రారంభించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి పాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు. సాంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగుతూనే దేశ రాజకీయాల్లో సైతం చక్రం తిప్పారు. నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునిగా పని చేసిన ఎన్టీఆర్ కాంగ్రెస్ పాలనను తూర్పారబడుతూ దేశ రాజకీయాల్లో తెలుగు వారి గౌరవాన్ని పెంచారనడంలో ఎలాంటి సందేహమే లేదు. ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం...

### టీడీపీ ఆవిర్భావంతో కొత్త చరిత్ర

1982 మార్చి 29న హైదరాబాద్‌లో రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని స్థాపించారు. 1956లో ఏర్పాటైనప్పటి నుంచి రాష్ట్రాన్ని పరిపాలించిన, ఐదేళ్లలో ఐదుసార్లు ముఖ్యమంత్రిని మార్చిన నాయకత్వంలోని భారత జాతీయ కాంగ్రెస్ అవినీతి, అసమర్థ పాలన నుంచి ఆంధ్రప్రదేశ్‌ను విముక్తి చేయాలన్న చారిత్రక అవసరంపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఎన్టిఆర్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సంజయ్ విచార్ మంచ్ పార్టీతో పొత్తు పెట్టుకుంది. సమాజంలో మంచి పేరు ఉన్న అవినీతికి పాల్పడని విద్యావంతులైన అభ్యర్థులను బరిలోకి దించాలని నిర్ణయించింది, ఇది అప్పట్లో వినూత్న రాజకీయ భావన. గుడివాడ, తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని రావు స్వయంగా నిర్ణయించుకున్నారు. ప్రచారం కోసం రథయాత్రలను ఉపయోగించిన భారతదేశంలో మొదటి రాజకీయనాయకుడు వంటి అనేక వినూత్నమైన ప్రచార మార్గాలను ఆయన ఉపయోగించారు. దీని కోసం, ఆయన చైతన్య రథం పేరుతో మార్చబడిన చేవ్రొలెట్ వ్యాన్‌ను ఉపయోగించారు. ఇందులో ఎన్టిఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా పర్యటించారు, అన్ని జిల్లాలను దాటారు. తన కుమారుడు నందమూరి హరికృష్ణ, సినీ నటుడు, వ్యాన్‌ను నడుపుతూ, రావు తన ప్రచార సమయంలో 75,000 కిలోమీటర్లకు పైగా ప్రయాణించారు, వ్యాన్‌లోని పసుపు పార్టీ జెండాలు, బ్యానర్లు, రావు వాహనం పైన కూర్చొని ప్రజలను ఆకర్షిస్తూ ప్రజలతో మమేకమవుతూ ముందుకుసాగారు.

### ఎన్టీఆర్ వ్యక్తిగత జీవితం




20 సంవత్సరాల వయస్సులో, తన ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు బసవతారకం వివాహం చేసుకున్నాడు. ఎన్టీఆర్ కు ఎనిమిది మంది కుమారులు, నలుగురు కుమార్తెలు జన్మించారు. రామకృష్ణ (సీనియర్), జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ, మోహనకృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ (జూనియర్), జయ శంకరకృష్ణ, కుమార్తెలు గారపాటి లోకేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, నారా భువనేశ్వరి, కాంతమనేని ఉమా మహేశ్వరిలు ఉన్నారు. ఎన్టీఆర్ సతీమణి బసవ తారకం 1985లో క్యాన్సర్తో మరణించారు. ఆమె జ్ఞాపకార్థం ఎన్టీఆర్ 1986లో హైదరాబాద్లో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిని స్థాపించారు. 1993లో, ఎన్టీఆర్ తెలుగు రచయిత్ర అయిన లక్ష్మి పార్వతిని వివాహం చేసుకున్నారు. 1983 ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో , రాష్ట్ర అసెంబ్లీలోని 294 స్థానాలకు గాను 202 స్థానాలను గెలుచుకుని టిడిపి సంపూర్ణ మెజారిటీతో గెలిచింది, రావు స్వయంగా పోటీ చేసిన రెండు స్థానాలను గెలుచుకున్నారు. సంజయ విచార మంచ్తో వారి కూటమి 202 సీట్లు సాధించింది. ఎన్టీఆర్ పది మంది క్యాబినెట్ మంత్రులు, ఐదుగురు రాష్ట్ర మంత్రులతో 9 జనవరి 1983న రాష్ట్రానికి 10వ, మొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

### ఎన్టీఆర్‌కు వెన్నుపోటు


15 ఆగస్టు 1984న, ఎన్టీఆర్ ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకోవడానికి అమెరికాలో ఉండగా, అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఠాకూర్ రామ్ లాల్ చేత ఎన్టీఆర్‌ను పదవి నుండి తొలగించారు. ఆర్థిక మంత్రి, నాదెండ్ల భాస్కరరావు , మాజీ కాంగ్రెస్వాది, గవర్నర్ ఠాకూర్ రామ్ లాల్ ముఖ్యమంత్రిని చేశారు. భాస్కర్రావుకు మెజారిటీ టీడీపీ ఎమ్మెల్యేల మద్దతు ఉంది, ఇది ఎప్పుడూ లేదు. ఎన్టీఆర్ తన శస్త్రచికిత్స తర్వాత వెంటనే భారతదేశానికి తిరిగి వచ్చాడు, భాస్కరరావు వాదనలను వివాదాస్పదం చేశారు. 294 సభ్యుల అసెంబ్లీలో మెజారిటీ ఉన్న తనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలందరినీ రాజ్ భవన్ (గవర్నర్ కార్యాలయం)కి తీసుకురావడం ద్వారా తన బలాన్ని ప్రదర్శించాడు. రాంలాల్ పశ్చాత్తాపపడలేదు, దాని ఫలితంగా రామారావు తన చైతన్య రథం ప్రచారాన్ని పునఃప్రారంభించారు, ఈసారి ప్రజలు మరియు జనతా పార్టీతో సహా దేశంలోని వివిధ కాంగ్రెస్ వ్యతిరేక రాజకీయ పార్టీల మద్దతును సమీకరించడం ద్వారా ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం ప్రచారం చేశారు (జేపీ), భారతీయ జనతా పార్టీ, నేషనల్ కాన్ఫరెన్స్ ఒక నెల సంక్షోభం సమయంలో, గుర్రపు వ్యాపారాన్ని నివారించడానికి రామారావుకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలను రహస్య ప్రదేశంలో ఉంచారు.

### ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రస్థానం



1983 ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో , రాష్ట్ర అసెంబ్లీలోని 294 స్థానాలకు గాను 202 స్థానాలను గెలుచుకుని టిడిపి సంపూర్ణ మెజారిటీతో గెలిచింది, రావు స్వయంగా పోటీ చేసిన రెండు స్థానాలను గెలుచుకున్నారు. సంజయ్ విచార్ మంచ్‌తో వారి కూటమి 202 సీట్లు సాధించింది. ఎన్టిఆర్ పది మంది క్యాబినెట్ మంత్రులు, ఐదుగురు రాష్ట్ర మంత్రులతో 9 జనవరి 1983న రాష్ట్రానికి 10వ, మొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 15 ఆగస్టు 1984న, రావు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకోవడానికి లో ఉండగా, అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఠాకూర్ రామ్ లాల్ చేత రావును పదవి నుండి తొలగించారు. మాజీ కాంగ్రెస్ వాదిగా ముద్రపడిన గవర్నర్ ఠాకూర్ రామ్ లాల్ మెజారిటీ లేకున్నప్పటికీ ఎన్టిఆర్ మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన నాదెండ్ల భాస్కరరావుకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారు. జనతా పార్టీతో సహా దేశంలోని వివిధ కాంగ్రెస్ వ్యతిరేక రాజకీయ పార్టీల మద్దతును సమీకరించడం ద్వారా ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం ప్రచారం చేశారు (జేపీ), భారతీయ జనతా పార్టీ, నేషనల్ కాన్ఫరెన్స్‌లతో పాటు ఇతర ప్రతిపక్షాలన్నింటిని ఏకం చేసి ప్రజల్లోకి వెళ్లారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో తమకు వ్యతిరేక భావన వస్తుందని భావించి వెనక్కి తగ్గడంతో తిరిగి నెల రోజుల్లోనే ఎన్టిఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. ఎన్టిఆర్ స్వతహాగా కోపిష్టి అయినా ఎలాంటి సంచలన నిర్ణయానికైనా వెనుకాడబోరు. దానికి ఉదాహరణే
రాష్ట్రంలో ఎన్టీఆర్ అసెంబ్లీని రద్దు చేయాలని సిఫారసు చేసారు. ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకునే కొత్త ఎంపికను కలిగి ఉండేలా రాష్ట్రంలో మరుసటి సంవత్సరం తాజా ఎన్నికలకు పిలుపునిచ్చారు. ఎన్టిఆర్ 1985లో సైతం తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. ఆ ఎన్నికలలో టిడిపి తిరిగి భారీ మెజారిటీతో గెలిచింది. ఎన్టిఆర్ 3 అసెంబ్లీ స్థానాల నుండి గెలిచారు. హిందూపూర్, నల్గొండ, గుడివాడ, తద్వారా ఆయన రెండవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రులు కాసు బ్రహ్మానంద రెడ్డి, కోట్ల విజయ భాస్కర రెడ్డితో సహా రాష్ట్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరుసగా నరసరావుపేట, కర్నూలు నియోజకవర్గాల్లో టీడీపీకి పోటీ చేసి ఓడిపోయారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేశారు. ఎన్టిఆర్ తెలుగు దేశం పార్టీతో పాటు లెఫ్ట్ ఫ్రంట్‌తో కలిసి డిసెంబర్ 1994 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో మూడవ చివరిసారి అధికారంలోకి వచ్చారు. ఈ కూటమి 294 సీట్ల అసెంబ్లీలో 269 సీట్లు గెలుచుకుని చరిత్ర సృష్టించింది. టీడీపీ ఒంటరిగా 226 గెలుచుకుంది. 1989, 1994 మధ్య ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో మరోసారి బహుళ ముఖ్య మంత్రులను కలిగి ఉన్న కాంగ్రెస్ 26 సీట్లు మాత్రమే గెలుపొంది ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయింది. ఎన్టిఆర్ హిందూపూర్ నుంచి మళ్లీ పోటీ చేసి వరుసగా మూడోసారి నియోజకవర్గం నుండి గెలుపొంది అదే అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అరుదైన హ్యాట్రిక్ విజయాలు సాధించారు.

మరో నియోజకవర్గమైన టెక్కలి నుంచి కూడా గెలుపొందారు. ముఖ్యమంత్రిగా మూడోసారి పదవీ ప్రమాణం చేసిన ఎన్టిఆర్ పాలనలో ఆయన సతీమణి లక్ష్మీపార్వతి ఎన్టీఆర్ భార్య రాజకీయాల్లోకి రావడంతో అసంతృప్తి చెందారు. దీంతో ఎన్టిఆర్‌కు వ్యతిరేకంగా పార్టీలో తిరుగుబాటుకు దారితీసింది. చిలికి చిలికి గాలివానగా మారిన అసంతృప్తులు అగ్నికి ఆజ్యం పోసే విధంగా తయారవడంతో ఎన్టిఆర్ ముఖ్యమంత్రి పదవి కోల్పోవాల్సి వచ్చింది. ఆ తదనంతరం 1996లో ఎన్టిఆర్ తుది శ్వాస విడిచి ప్రజలకు శాశ్వతంగా దూరమయ్యారు.



### ప్రతిపక్షంలో...

డిసెంబరు 1989 అసెంబ్లీ ఎన్నికలలో, రాష్ట్రంలో అధికార వ్యతిరేక తరంగం కారణంగా అతను అధికారం నుండి వైదొలిగాడు, దాని ఫలితంగా కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది. ఈ సమయంలో, అతను తేలికపాటి స్ట్రోక్కు గురయ్యాడు . ఆయన ప్రచారం చేయలేకపోయారు, కొందరు రాజకీయ విశ్లేషకులు టీడీపీ మద్దతుదారుల ప్రకారం, ఇది టీడీపీ ఓటమికి కారణమైంది.

### అవార్డులు - రివార్డులు



నందమూరి తారక రామారావు 28 మే 1923 న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించారు. మొదటలో రిజిస్టర్ కార్యాలయంలో పనిచేసిన ఎన్టీఆర్ ఆ తర్వాత మద్రాసు వెళ్లి సినీ నటుడుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. తెలుగు నుండి ప్రారంభమైన తన ను అంత నా ప్రస్థానం దేశ స్థాయిలో నటించి ప్రేక్షకులను మెప్పించి అవార్డులు రివార్డులు పొందారు. ఎన్టీఆర్ నటుడిగా, చిత్ర నిర్మాతగా, రాజకీయ నాయకుడు అతను మూడు పర్యాయాలు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఏడు సంవత్సరాలు పనిచేశాడు. అతను భారతీయ సినిమా యొక్క అత్యంత ప్రభావవంతమైన నటులు చిత్ర నిర్మాతలలో ఒకరిగా నిలిచారు. 300 చిత్రాలలో నటించి, తెలుగు సినిమాలో ప్రపంచంలో విశ్వ విఖ్యాత నట సార్వభౌమ అనే బిరుదును సాధించారు. మద్రాస్లోని నేషనల్ ఆర్ట్ థియేటర్లో తోడు దొంగలు (1954) మరియు సీతారామ కళ్యాణం (1960) సహ-నిర్మాతగా వరకట్నం (1970) దర్శకత్వం వహించినందుకు ఎన్టీఆర్ మూడు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు.



### పాలనలో తనదైన ముద్ర
### మహిళలకు ఆస్తిలో సమాన హక్కు



గతంలో మరెన్నో లేని విధంగా మహి ళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత దివంగత ముఖ్య మంత్రి ఎన్టీఆర్ కే దక్కుతుంది. కు టుంబంలో జన్మిం చిన వారె వరైనా సమాన హకుక ల్పించాలన్న చారి త్రాత్మక నిర్ణయం తీసుకున్నారు ఎన్టీఆర్. ముందుగా తన కుటుంబంలో తనకు జన్మించిన కుమార్తెలకు సమాన హక్కు కలిగే విధంగా ఆస్తులు తన కుమార్తెలకు కల్పించి, రాష్ట్రంలోని మహిళలకు తమ కుటుంబాల్లో ఆస్తి కుమారుడితో పాటు కుమార్తెకు సమాన హక్కు కల్పించే విధంగా పాలనలో ప్రత్యేక చట్టం తీసుకొచ్చారు. తద్వారా ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన నేపథ్యంలో ఎన్టీఆర్ అధికారంలోకి రాగానే రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. పేదలకు తక్కువ ధరకే దోవతులు, పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు సేవలు అందించి గత పాలనను మరిపించే విధంగా పాలన అందించారు.

నెల్లూరు కేంద్రంగా ప్రారంభమైన సారా వ్యతిరేక ఉద్యమానికి సానుకూలంగా స్పందించిన ఎన్టీఆర్ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలు చేసి చరిత్ర సృాఎష్టించారు. నిరంతరం ప్రజలకు రాజకీయ నేతలు అందుబాటులో ఉండాలని తరచూ సూచించే ఎన్టీఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పథకాలు ఎన్నో ప్రవేశపెట్టి పేదల సర్వతో ముఖాభివృాద్ధికి కృాషి చేశారు.

### బీసీలకు పెద్దపీట

ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనంతరం చరిత్రలో మరెన్నోడూ లేని విధంగా బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు. ఎంతోమంది బీసీ నేతలకు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా పరిషత్తు కు పోటీ చేసే విధంగా అవకాశాలు కల్పించారు. అదేవిధంగా తన మంత్రివర్గంలో కొత్తవారికి అవకాశాలు కల్పించారు. ప్రధానంగా తెలంగాణ ప్రాంతం నుండి ఎంతోమంది కొత్త వారికి మంత్రులుగా అవకాశం కల్పించారు. తెలంగాణ ప్రాంతంలో వారసత్వంగా కొనసాగుతున్న పటేల్, పట్వారి వ్యవస్థను తొలగించి కొత్త పాలనకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా తాలూకా వ్యవస్థను తొలగించి రెవెన్యూ మండలాల ఏర్పాటు చేసి ప్రజలకు మరింత దగ్గరగా కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే.

విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181



# అంబటి రాయుడు ఓ జోకర్: కేవిన్ పీటర్సన్

టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడిని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్, ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హెడెన్ ఓ ఆట ఆడుకున్నారు. లైవ్ షోలో.. రాయుడి ద్వంద వైఖరిని ఎండగడుతూ విమర్శలు గుప్పించారు. అంబటి రాయుడు ఓ జోకర్ అంటూ కెవిన్ పీటర్సన్ అతన్ని తీసిపారేసాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.ఐపీఎల్ 2024 సీజన్లో కేకేఆర్ ఛాంపియన్గా నిలిచిన విషయం తెలిసిందే. సన్రైజర్స్ హైదరాబాద్తో ఆదివారం చెపాక్ వేదికగా ఏకపక్షంగా సాగిన ఫైనల్లో కేకేఆర్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ముచ్చటగా మూరోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది.

ఈ మ్యాచ్ అనంతరం మాథ్యూ హెడెన్, కెవిన్ పీటర్సన్, స్టార్ స్పోర్ట్స్ హోస్ట్ మయాంతి లాంగర్తో కలిసి మాట్లాడిన రాయుడు.. కేకేఆర్ను ప్రశంసిస్తూనే ఆర్సీబీ, విరాట్ కోహ్లిపై విమర్శలు గుప్పించాడు. ఆరెంజ్ క్యాప్లతో టైటిల్ గెలవలేమని, సమష్టి ప్రదర్శనలే ఛాంపియన్గా నిలబెడుతాయని చెబుతూ.. ఈ సీజన్లో కోహ్లి చేసిన 741 పరుగులను తక్కువ చేస్తూ మాట్లాడాడు. అంతటితో ఆగకుండా ఆర్సీబీ టైటిల్ గెలవాలంటే కోహ్లి తన అత్యుత్తమ ప్రమాణికాలను తగ్గించుకోవాలని, కుర్రాళ్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసేందుకు తక్కువ పరుగులు చేయాలని సూచించాడు. ఈ వ్యాఖ్యలతో పాటు మ్యాచ్కు ముందు ఆరెంజ్ జాకెట్తో సన్రైజర్స్ హైదరాబాద్కు సపోర్ట్ చేసిన రాయుడు.. కేకేఆర్ విజయానంతరం పర్పుల్ కలర్ జాకెట్ ధరించడంతో అతన్ని పీటర్సన్, మాథ్యూ హెడెన్ ఓ ఆట ఆడుకున్నారు.

ఆర్సీబీ, కోహ్లిని ఉద్దేశించి అతను చేసిన వ్యాఖ్యలను, సన్రైజర్స్కు మద్దతు తెలిపి ఓడిపోవడంతో యూటర్న్ తీసుకోవడాన్ని ప్రస్తావిస్తూ రాయుడిని ఎగతాళి చేశారు. కెవిన్ పీటర్సన్ అయితే రాయుడిని ఓ జోకర్గా అభివర్ణించాడు. లైవ్ టీవీలో ఇద్దరు దిగ్గజాలు పరువు తీస్తుండటంతో రాయుడు ఏం చేయలేకపోయాడు.

# న్యూయార్క్ చేరుకున్న టీమిండియా ఆటగాళ్లు..

● న్యూయార్క్ చేరుకున్న కోచ్ ద్రవిడ్, రోహిత్ శర్మ, పంత్, దూబే ● జూన్ 1న బంగ్లాదేశ్తో టీమిండియా వార్మప్ మ్యాచ్ ● జూన్ 5న ఐర్లాండ్తో తొలి మ్యాచ్ ఆడనున్న భారత్



ఐసీసీ మెగా టోర్నీ టీ 20 వరల్డ్ కప్ 2024 మరో ఐదు రోజుల్లో ప్రారంభం కాబోతున్న విషయం తెలిసిందే. అమెరికా, విండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ ప్రపంచకప్లో ఈసారి ఏకంగా 20 జట్లు పాల్గొంటున్నాయి. ఇప్పటికే అన్ని జట్లు టీ20 సమరానికి సిద్ధమయ్యాయి. ఆయా జట్లు తాము మ్యాచులు ఆడే వేదికలకు చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో భారత జట్టు కూడా అమెరికా పయనమైంది. తాజాగా టీమిండియా ఈ పొట్టి ప్రపంచకప్ కోసం న్యూయార్క్ చేరుకుంది. ఐపీఎల్ ప్లేఆఫ్స్ ముగియడంతో ఫైనల్ ఆడే భారత క్రికెటర్లు తప్ప మిగిలినవాళ్లంతా శనివారమే (మే 25న) యూఎస్ ఫ్లైట్ ఎక్కారు. తాజాగా వీరు న్యూయార్క్లో దిగారు.

హెడ్కోచ్ రాహుల్ ద్రవిడ్తో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ, రిషభ్ పంత్, శివం దూబే, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్ న్యూయార్క్ చేరుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను టచ్డౌన్ న్యూయార్క్ అంటూ బీసీసీఐ తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా షేర్ చేసింది. జూన్ 1వ తేదీన బంగ్లాదేశ్తో జరిగే వార్మప్ మ్యాచ్తో టీమిండియా టోర్నీని ప్రారంభించనుంది.

2013 నుంచి ఒక్క ఐసీసీ ట్రోఫీ గెలవని భారత్

ఇక భారత్ 2013లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఒక్క ఐసీసీ టైటిల్ కూడా గెలవకపోవడం గమనార్హం. అప్పటి నుంచి భారత జట్టు వివిధ ఐసీసీ టోర్నీలలో ఫైనల్, సెమీ ఫైనల్స్ లో బోల్తా పడుతోంది. గతేడాది స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్లోనూ టీమిండియా ఫైనల్లో ఓడి త్రుటిలో ఐసీసీ ట్రోఫీ చేజార్చుకుంది.

అంతకుముందు 2015, 2019లో సెమీస్ నుంచి ఇంటిముఖం పట్టింది. ఇక 2021, 2023లో ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ టైటిల్స్ మిస్ చేసుకుంది. అలాగే 2014లో టీ20 వరల్డ్కప్ ఫైనల్లో ఓడిపోయింది. ఆ తర్వాత 2016, 2022లో సెమీ ఫైనల్స్ వరకు వెళ్లి కంగుతింది. ఇలా 2013 నుంచి భారత్ను ఐసీసీ ట్రోఫీ ఊరిస్తోంది. ఈసారైనా టీమిండియా ఐసీసీ ట్రోఫీ గెలుస్తుందేమో చూడాలి.

టీ20 వరల్డ్ కప్కు భారత జట్టు ఇదే..

ఐసీసీ టీ20 ప్రపంచ కప్ కోసం బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్ కాగా, హార్దిక్ పాండ్యను వైస్ కెప్టెన్గా నియమించారు. అందరూ ఊహించినట్టుగానే వికెట్ కీపర్లుగా రిషభ్ పంత్, సంజూ శాంసన్లను ప్రపంచకప్ స్క్వాడ్కు ఎంపిక చేయడం జరిగింది. శుభ్మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేశ్ ఖాన్ రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికయ్యారు.

భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.

టీ 20 ప్రపంచకప్లో టీమిండియా షెడ్యూల్

భారత్ వర్సెస్ ఐర్లాండ్ – జూన్ 5 (న్యూయార్క్)
భారత్ వర్సెస్ పాకిస్థాన్ – జూన్ 9 ( న్యూయార్క్)
భారత్ వర్సెస్ యూఎస్ఏ – జూన్ 12 (న్యూయార్క్)
భారత్ వర్సెస్ కెనడా – జూన్ 15 (ఫ్లోరిడా)

# గౌతం గంభీర్కు ముద్దు పెట్టిన షారుఖ్



2024 ఐపీఎల్ ఫైనల్లో సన్ రైజర్స్ ను చిత్తుగా ఓడించిన కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మూడోసారి టైటిల్ గెలిచింది. లీగ్ స్టేజ్ నుంచే అత్యుత్తమ ఆట తీరుతో అందర్నీ ఆకట్టుకున్న కేకేఆర్.. ఫైనల్లోనూ అదే ప్రదర్శన కనబర్చి ఛాంపియన్గా నిలిచింది. దీంతో దాదాపు పదేళ్ల తర్వాత ట్రోఫీ నెగ్గడంతో కోల్కతా ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. ఇదిలాఉంటే.. నైట్ రైడర్స్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆ జట్టు మెంటార్ గౌతం గంభీర్పై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. మొదటి నుంచి కేకేఆర్ను తనదైనశైలిలో ముందుకు నడిపాడంటూ గౌతీని మెచ్చుకుంటున్నారు. దాని ఫలితంగా కేకేఆర్ ఇవాళ విజేతగా అవతరించిందని కొనియాడుతున్నారు. అంతలా జట్టును గంభీర్ ప్రభావితం చేశాడని తెగ పొగడుతున్నారు. ఇక నిన్నటి ఫైనల్ మ్యాచులో సన్రైజర్స్ హైదరాబాద్పై విజయం తర్వాత ఫ్రాంచైజీ కో–ఓనర్ షారుఖ్ ఖాన్ జట్టు ఆటగాళ్లను, సిబ్బందిని అభినందించారు. ఈ క్రమంలో మెంటార్ గౌతం గంభీర్ నుదుటిపై ముద్దు పెట్టి కౌగిలించుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను గౌతీ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ద్వారా అభిమానులతో పంచుకున్నారు. 'డేర్ టూ డ్రీమ్' అనే క్యాప్షన్ తో ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. మరోవైపు గౌతీకి షారుఖ్ ముద్దు పెట్టిన వీడియోను అభిమానులు నెట్టింట వైరల్ చేస్తున్నారు.

# కోహ్లి వల్లే ఆర్సీబీ టైటిల్ గెలవడం లేదు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ), ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిపై టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడు మరోసారి తన అక్కసును వెళ్లగక్కాడు. ఐపీఎల్ 2024 సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ను చిత్తు చేసిన ఆర్సీబీ.. ప్లే ఆఫ్స్కు అర్హత సాధించింది. అప్పటి నుంచి ఆర్సీబీపై రాయుడు విమర్శలు గుప్పిస్తూనే ఉన్నాడు.

అవసరం లేకపోయినా.. కోహ్లి, ఆర్సీబీ టీమ్ పెర్ఫామెన్స్ను ప్రస్తావిస్తూ.. తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ను కోల్కతా నైట్రైడర్స్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. సన్రైజర్స్ హైదరాబాద్తో ఆదివారం ఏకపక్షంగా సాగిన ఫైనల్లో కేకేఆర్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించి మూడోసారి టైటిల్ను ముద్దాడింది. ఈ విజయాన్ని ప్రశంసిస్తూనే.. ఆర్సీబీ, విరాట్ కోహ్లిపై రాయుడు విమర్శలు గుప్పించాడు.

ఆరెంజ్ క్యాప్లతో టైటిల్ రాదు..

ఆరెంజ్ క్యాప్లతో టైటిల్ గెలవలేమని, సమష్టి ప్రదర్శనలే ఛాంపియన్గా నిలబెడుతాయని చెబుతూ.. ఈ సీజన్లో కోహ్లి ప్రదర్శనను తక్కువ చేస్తూ మాట్లాడాడు. ఈ సీజన్లో విరాట్ కోహ్లి 15 మ్యాచ్లో 741 రన్స్ చేశాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలతో పాటు ఓ శతకం ఉంది.

ఈ ప్రదర్శనతో విరాట్ కోహ్లి ఈ సీజన్ ఆరెంజ్ క్యాప్ హోల్డర్గా నిలిచాడు. అయితే విరాట్ కోహ్లి కారణంగానే ఆర్సీబీ టైటిల్ గెలవలేకపోయిందని రాయుడు అభిప్రాయపడ్డాడు. ఫైనల్ అనంతరం మాథ్యూ హెడెన్, కెవిన్ పీటర్సన్, హోస్ట్ మయాంతి లాంగర్తో మాట్లాడిన రాయుడు.. కోహ్లిపై తనకున్న విద్వేషాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడు.

కోహ్లి తక్కువ పరుగులు చేయాలి..

'టైటిల్ గెలిచిన కేకేఆర్కు అభినందనలు. సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్, మిచెల్ స్టార్క్ వంటి దిగ్గజ ఆటగాళ్లకు ఆ జట్టు అండగా నిలిచింది.

జట్టు విజయంలో వారు తమ వంతు పాత్ర పోషించేలా ప్రోత్సహించింది. సమష్టి ప్రదర్శనతో టైటిల్ గెలవచ్చని కేకేఆర్ మరోసారి చాటి చెప్పింది. ఏళ్ల తరబడి మనం చూస్తుందే ఇదే.

ఆరెంజ్ క్యాప్లతో టైటిల్ గెలవలేం. జట్టులోని చాలా మంది ఆటగాళ్లు 300 ప్లస్ రన్స్తో రాణిస్తేనే జట్టు విజయం సాధ్యమవుతోంది. ఆర్సీబీకి ప్రధాన సమస్య విరాట్ కోహ్లినే. లీగ్లో అతను నెలకొల్పిన ప్రమాణాలు జట్టులోని కుర్రాళ్లను ఒత్తిడికి గురి చేస్తున్నాయి. ఆర్సీబీలో కోహ్లి ఓ దిగ్గజం. అతను ప్రతీ సీజన్లోనూ అత్యుత్తమ ప్రమాణాలు నెలకొల్పుతున్నాడు.

అయితే అతని కారణంగా జట్టులోని కుర్రాళ్లంతా ఒత్తిడికి గురువుతున్నారు. కాబట్టి కుర్రాళ్లు స్వేచ్ఛగా ఆడేలా కోహ్లి తన ప్రమాణాలు కాస్త తగ్గించుకోవాలి. అప్పుడే కుర్రాళ్లు ప్రశాంతంగా బ్యాటింగ్ చేయగలరు.'అని రాయుడు చెప్పుకొచ్చాడు.

తప్పుబట్టిన పీటర్సన్..

అయితే ఈ వ్యాఖ్యలతో కెవిన్ పీటర్సన్, మాథ్యూ హెడెన్, మయాంతి లాంగర్ ఏకీభవించలేదు. కోహ్లి నెలకొల్పిన అత్యుత్తమ ప్రమాణాలు కుర్రాళ్లకు మేలు చేసేవేనని పీటర్సన్ అభిప్రాయపడ్డాడు. ఇక కోహ్లి కారణంగానే రజత్ పటీదార్ లాంటి ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్నారని మయాంత్ లాంగర్ పేర్కొంది.

అయితే రజత్ పటీదార్ రాణించినా.. అతను కోహ్లి కాదని, ఆర్సీబీ తమ జట్టులో 11 మంది కోహ్లిలను తీసుకురాలేదని రాయుడు సమాధానమిచ్చాడు. అయితే రాయుడు వ్యాఖ్యలపై ఆర్సీబీ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ బ్యాటర్ను అత్యుత్తమ ప్రదర్శన చేయవద్దని చెప్పడం విడ్డూరంగా ఉందని కామెంట్ చేస్తున్నారు. చెన్నైని ఓడించామనే బాధతో ఆర్సీబీపై రాయుడు కుక్కలా మొరుగుతున్నాడని మండిపడుతున్నారు.

# గ్రౌండ్మెన్లు, క్యూరేటర్లకు బీసీసీఐ బంపరాఫర్!



ఐపీఎల్ 2024కు ఆతిథ్యమిచ్చిన 10 మైదానాల్లోని గ్రౌండ్మెన్లు, క్యూరేటర్లకు బీసీసీఐ తలో రూ. 25 లక్షల నజరానా ప్రకటించింది. అలాగే అదనపు వేదికల్లోని (ధర్మశాల, విశాఖపట్నం, గువాహటి) గ్రౌండ్మెన్లు, క్యూరేటర్లకు తలో రూ. 10 లక్షలు ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఐపీఎల్ 17వ సీజన్ విజయవంతంగా ముగియడంలో వీరు కీలకపాత్ర పోషించిన నేపథ్యంలో ఇలా నగదు నజరానా ప్రకటించినట్లు బీసీసీఐ సెక్రటరీ జైషా పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది ఐపీఎల్ టోర్నీ మొత్తం 13 వేదికల్లో నిర్వహించడం జరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తమ అదనపు హోం గ్రౌండ్స్లో (ధర్మశాల, విశాఖపట్నం, గువాహటి) మ్యాచులు ఆడిన విషయం తెలిసిందే. ఇందులో డీసీ జట్టు అరుణ్ జైట్లీ స్టేడియంతో పాటు వైజాగ్లో కొన్ని మ్యాచులు ఆడింది. అలాగే పీబీకేఎస్ టీమ్ ముల్లాన్పూర్, ధర్మశాల వేదికల్లో మ్యాచులు ఆడితే.. ఆర్ఆర్ జైపూర్తో పాటు గువాహటిని తన హోంగ్రౌండ్గా ఎంచుకుంది.


# టైటిల్ చేజారినా.. మేం తల ఎత్తుకునేలా ఆడారు: కావ్యా మారన్

సన్రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లపై ఆ జట్టు ఓనర్ కావ్యా మారన్ ప్రశంసల జల్లు కురిపించింది. దురదృష్టవశాత్తు తృుఎటిలో టైటిల్ చేజారినా.. తాము తల ఎత్తుకునేలా ఆడారని కొనియాడింది. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా కోల్కతా నైట్రైడర్స్తో ఆదివారం జరిగిన ఫైనల్లో సన్రైజర్స్ హైదరాబాద్ 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో టైటిల్ గెలిచే సువర్ణవకాశాన్ని చేజార్చుకుంది.ఈ పరాజయం అనంతరం సన్రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్ల డ్రెస్సింగ్ రూమ్లోకి వెళ్లిన కావ్యా మారన్.. ఆటగాళ్లందరికి ధన్యవాదాలు తెలియజేసింది. టైటిల్ గెలవలేదని బాధపడాల్సిన అవసరం లేదని, దూకుడైన ఆటతో టీ20 క్రికెట్కే కొత్త నిర్వచనం చెప్పారని ప్రశంసించింది. ఆరెంజ్ ఆర్మీ అభిమానులంతా కాలర్ ఎగిరేసేలా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చారని పేర్కొంది.

'గాయ్స్ మీరంతా మేం తల ఎత్తుకునే ప్రదర్శన చేశారు. ఈ విషయం చెప్పేందుకే నేను ఇక్కడికి వచ్చాను. నిజంగా మీరు టీ20 క్రికెట్ ఎలా ఆడాలి అనేదానికి కొత్త నిర్వచనం చెప్పారు. ప్రతీ ఒక్కరు మన గురించి మాట్లాడుకునేలా చేశారు. దురదృష్టవశాత్తు ఈ రోజు మనకు కలిసి రాలేదు. కానీ మీరు మాత్రం అసాధారణ ప్రదర్శన కనబర్చారు.జట్టులోని ప్రతీ ఒక్కరు బ్యాట్, బంతితో సత్తా చాటారు. అందరికి నా ధన్యవాదాలు. గతేడాది చివరి స్థానంలో నిలిచాం. అయినా అభిమానులంతా భారీ సంఖ్యలో మన మ్యాచ్లకు హాజరయ్యారంటే మీ అసాధారణ ప్రదర్శనే కారణం. ప్రతీ ఒక్కరు మన అద్భుత ప్రదర్శన గురించి మాట్లాడుకుంటున్నారు. కేకేఆర్ టైటిల్ గెలిచినా.. ఇప్పటికీ మనం ఆడిన విధానం గురించి చర్చించుకుంటూనే ఉన్నారు.ఆ రీతిలో మనం అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాం. మరోసారి అందరికీ ధన్యవాదాలు. అందరూ జాగ్రత్తగా ఉండండి. దయచేసి ఇలా బాధగా ఉండకండి. మనం ఫైనల్స్ ఆడాం. ఇది ఇతర గేమ్స్లా మాములు మ్యాచ్ కాదు. లీగ్లోని ఇతర జట్లు కూడా ఈ మ్యాచ్ను చూశాయి. థ్యాంక్యూ త్వరలో మళ్లీ కలుస్తాను'అని కావ్యా మారన్ చెప్పుకొచ్చింది.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్ హైదరాబాద్ 18.3 ఓవర్లలో 113 పరుగులకు కుప్పకూలింది. కేకేఆర్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్(3/19) మూడు వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన కేకేఆర్ 10.3 ఓవర్లలో 2 వికెట్లకు 114 పరుగులు చేసి 57 బంతులు మిగిలి ఉండగానే సునాయస విజయాన్నందుకుంది.ఈ పరాజయం అనంతరం కావ్యా మారన్ కంటతడి పెట్టుకుంది. ఉబికి వస్తున్న దు:ఖాన్ని ఆపుకోలేకపోయింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.



# కావ్య మారన్ కన్నీళ్లు చూసి
# బిగ్ బీ ఆవేదన!




ఐపీఎల్ ఫైనల్స్ లో ఎస్ఆర్హెచ్ ఓటమి అభిమానులను నిరాశకు గురిచేసింది. ఇక తన టీం ఓటమితో కావ్య మారన్ కన్నీటిపర్యంతమైన తీరు చూసి క్రికెట్ అభిమానులందరూ చలించిపోయారు. చివరకు బిగ్ బీ అమితాబ్ బచ్చన్ను కూడా కావ్య మారన్ కన్నీరు కదిలించింది. ఎస్ఆర్హెచ్ ఓటమి తరువాత బిగ్ బీ నెట్టింట ఓ పోస్ట్ చేశారు.

ఐపీఎల్ అయిపోయింది. కేకేఆర్ తిరుగులేని విజయం సాధించింది. ఎస్ఆర్హెచ్కు అసలు అవకాశమే లేకుండా పోయింది. ఎస్ఆర్హెచ్ ఓటమి అనేక రకాలుగా విచారం కలిగిస్తోంది. గత మ్యాచ్లో ఎస్ఆర్హెచ్ అద్భుత ప్రదర్శన చేసింది. అయితే, ఎస్ఆర్హెచ్ ఓటమి కంటే కావ్య మారన్ కన్నీరు పెట్టడం ఎంతగానో కదిలించింది. తన టీం ఓటమి తరువాత ఆమె కన్నీళ్లు ఆపుకోలేకపోయింది. చివరకు కెమెరా కంట పడకుండా కన్నీళ్లు తుడుచుకుంది. ఆమె పరిస్థితి చూసి చాలా బాధ కలిగింది. అయితే, రేపటి రోజుకు మళ్లీ నూతనోత్సాహంతో మొదలుపెట్టాలి అని అమితాబ్ బచ్చన్ ట్వీట్ చేశారు.

కాగా, చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ ఫైనల్కు అనేక మంది సెలబ్రిటీలు హాజరయ్యారు. షారుఖ్ ఖాన్, వెంకటేశ్, అనన్యా పాండే, షనాయా కపూర్, జాహ్నవి కపూర్, రాజ్కుమార్ రావు వంటి నటీనటులు మ్యాచ్ ను ఆసాంతం ఆస్వాదించారు.

# నాపై జోకులేశారు.. ఇక టీ20లే ఆడుతాను : మిచెల్ స్టార్క్



ఐపీఎల్ 2024 సీజన్ ఫైనల్లో సత్తా చాటడంపై కోల్కతా నైట్రైడర్స్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ సంతోషం వ్యక్తం చేశాడు. సన్రైజర్స్ హైదరాబాద్తో ఆదివారం జరిగిన ఫైనల్లో మిచెల్ స్టార్క్ రెండు వికెట్లతో సత్తా చాటి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. రూ.24.75 కోట్ల భారీ దరకు స్టార్క్ను కేకేఆర్ కొనుగోలు చేయగా.. అతను లీగ్ దశలో దారుణంగా విఫలమయ్యాడు.

12 మ్యాచ్లో 12 వికెట్లు మాత్రమే తీసిన అతను కీలక నాకౌట్ మ్యాచ్లో మాత్రం 5 వికెట్లతో కేకేఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. క్వాలిఫయర్–1లో మూడు వికెట్లు తీసి సన్రైజర్స్ హైదరాబాద్ను దెబ్బతీసిన స్టార్క్.. ఫైనల్లోనూ అదే జోరు కనబర్చాడు.

ఈ విజయానంతరం తన ప్రదర్శనపై మాట్లాడిన స్టార్క్.. ఒక ఫార్మాట్ నుంచి తప్పుకుంటానని తెలిపాడు. అయితే ఈ సీజన్లో తన పారితోషకంపై చాలా ట్రోల్స్ వచ్చాయన్నాడు. 'కేకేఆర్కు ఇదో అద్భుతమైన సీజన్. ఫైనల్లో రెండు అత్యుత్తమ జట్లు పోటీపడ్డాయి. టోర్నీ ఆరంభం నుంచే ప్రతీ మ్యాచ్లో సత్తా చాటాం.అత్యుత్తమ బ్యాటర్లు, బౌలర్లతో కూడిన జట్టు మాది. జట్టులోని ప్రతీ ఒక్కరు సత్తా చాటారు. ఈ మ్యాచ్లో టాస్ ఓడినా.. బౌలింగ్ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాం. రెండు రోజుల కిందట ఇదే పిచ్పై జరిగిన మ్యాచ్ను చూశాం. పిచ్ ఎలా ఉందో అర్థం చేసుకున్నాం. అయితే, మ్యాచ్ పరిస్థితులకు త్వరగా అలవాటు పడాలని నిర్ణయించుకున్నాం.

మాకు శ్రేయస్ అయ్యర్ రూపంలో అద్భుతమైన కెప్టెన్ ఉన్నాడు. బౌలర్లను, ఫీల్డర్లను ఎలా వాడుకోవాలో బాగా తెలిసిన వ్యక్తి. టోర్నీ ప్రారంభానికి ముందు నా ప్రైజ్మనీపై చాలా జోకులు వచ్చాయి. నేను ఐపీఎల్లో చాలా రోజుల తర్వాత రీఎంట్రీ ఇచ్చాను. మా జట్టు విజయంలో ప్రతీ ఆటగాడితో పాటు సపోర్ట్ స్టాఫ్ పాత్ర ఉంది.నా కెరీర్ చివరి దశకు చేరింది. భవిష్యత్తులో ఒక ఫార్మాట్ ఆడకపోవచ్చు. ఇక నుంచి టీ20లు, ఫ్రాంచైజీ క్రికెట్కు మాత్రమే ప్రాధాన్యత ఇస్తాను. వచ్చే ఏడాది కేకేఆర్ తరఫునే బరిలోకి దిగాలనుకుంటున్నా'అని స్టార్క్ చెప్పుకొచ్చాడు.

# సూర్య సినిమా

# నాలోని కొత్తకోణాన్ని ఆవిష్కరించిన లవ్, మౌళి




సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్‌గా కనిపించబోతున్న చిత్రం లవ్,మౌళి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్‌లో అందరిలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని పెంచాయి. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్ కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తిచేసుకున్న ఈ చిత్రానికి సెన్సారు వారు 'ఏ' సర్టిఫికెట్‌ను అందజేశారు. కాగా నిర్మాణానంతర పనులు తుదిద శకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 7న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది. సందర్భంగా నవదీప్ మాట్లాడుతూ అన్ని లాంగ్వేజ్‌లో రకరకాల కొత్త కంటెంట్‌తో సినిమాలు వస్తున్నాయి. అదే కోవలో తెలుగులో రాబోతున్న వైవిధ్యమన, విభిన్నమైన సినిమా ఇది. ప్రేక్షకులను థియేటర్‌కు రప్పించే సినిమా ఇది. ఆడియన్స్‌కు థియేటర్‌కు ఎందుకు రావాలో అన్న ప్రశ్నకు ఈ చిత్రంలో సమాధా నం దొరుకుతుంది. చిరపుంజి, మేఘాలయాలోని అందరమైన ప్రదేశాల్లో షూట్ చేసిన చిత్రమిది. ఈ కథ విన్నప్పుడు అక్కడే చేయాలని అనిపించింది. ఎన్నో వ్యయ ప్రయసాలతో చిత్రీకరణ చేశాం. ఈసినిమా ప్రొడక్షన్ ఎలా జరిగింది అనే దాని మీద ఓ సినిమా తీయ్యెచ్చు. మంచి బ్యూటిఫుల్ సినిమా తీశామనే నమ్మకం కలిగింది. ఇక సినిమా ఫలితం ఆడియన్స్ చేతిలో వుంది కథ వినగానే నచ్చిన సినిమా ఇది. నా పర్సనల్ లైఫ్‌లో నా ప్రేమకథలు, నా లవ్‌స్టోరీల్లో వున్న పాయింట్‌ను టచ్ చేశాం.

## బాహుబలి యానిమేటెడ్ సిరీస్




క్రౌన్ ఆఫ్ బ్లడ్'లో బాహుబలికి చెందిన తెలుగు డబ్బింగ్ ఆర్టిస్ట్ సామర్లకోట సాయిరాజ్ మాట్లాడుతూ, "ఇటువంటి దిగ్గజ వాయిస్ మరియు వ్యక్తిత్వాన్ని సరిపోల్చడం ఒక పెద్ద సవాలు" అని అన్నారు. బాహుబలి మరియు మాహిష్మతి ప్రపంచంలో వినని, చూడని మరియు సాక్ష్యం లేని అనేక సంఘటనలు మరియు కథలు ఉన్నాయి. డిస్నీ ం హాట్‌స్టార్ మరియు గ్రాఫిక్ ఇండియా ఇటీవల భారతదేశంలోని అభిమానుల అభిమాన చిత్ర ఫ్రాంచైజీలలో ఒకటైన హాట్‌స్టార్ స్పెషల్స్ 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్', ఇది మహిష్మతి యొక్క గొప్ప రాజ్యాన్ని మరియు సింహాసనాన్ని రహస్య యుద్ధవీరుడు రక్త దేవ నుండి రక్షించడా నికి బాహుబలి మరియు భల్లాలదేవ చేతులు కలిపిన కథ యొక్క యానిమేటెడ్ సిరీస్‌ను ప్రారంభించింది. గ్రాఫిక్ ఇండియా మరియు ఆర్కా మీడియావర్క్స్ ప్రొడక్షన్, బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్‌ను గొప్ప దార్శనికుడు ఎస్.ఎస్. రాజమౌళి, శరద్ దేవరాజన్ శోబు యార్లగడ్డ నిర్మించగా, జీవన్. కాంగ్ నవీన్ జాన్ దర్శకత్వం వహించడంతో పాటు, నిర్మా తలుగా వ్యవహరించారు. ఒక పాత్రగా బాహుబలి బలం మరియు గ్రిట్‌లకు పర్యాయపదంగా ఉంటుందిబీ మీ వాయిస్‌తో స్క్రీన్‌పై అనువదించడం అంత తేలికైన పని కాదు. ప్రఖ్యాత డబ్బింగ్ కళాకారుడు సామర్లకోట సాయిరాజ్ తెలుగులో ప్రముఖపాత్ర – బాహుబలికి తన గాత్రాన్ని అందించిన అనుభవం గురించి తన అనుభవాలను, ప్రక్రియను మరియు దీనిని విజయవంతం చేసిన వ్యక్తుల గురించి వెల్లడించారు. దానిని మరింత వివరిస్తూ, డబ్బింగ్ ఆర్టిస్ట్ సామర్లకోట సాయి రాజ్ ఇలా అన్నారు, "ఇది కొంచెం ఛాలెంజింగ్‌గా ఉంది. అలాంటి ఐకానిక్ వాయిస్ మరియు పర్సనాలిటీని మ్యాచింగ్ చేయడం ఒక టాస్క్‌గా ఉంది. ఆ పాత్ర కోసం ప్రేక్షకుల నుండి ఇప్పటికే ఒక నిరీక్షణ ఉంది, కాబట్టి నేను నింపడానికి పెద్ద బూట్లు ఉన్నట్లు అనిపించింది.

## "భజే వాయు వేగం"లో ట్రెడిషనల్ అమ్మాయిగా ఇందు



స్పై సినిమాలో స్టైలిష్ యాక్షన్ తో ఆకట్టుకున్న హీరోయిన్ ఐశ్వర్య మీనన్...అందుకు పూర్తి కాంట్రాస్ట్ క్యారెక్టర్‌లో "భజే వాయు వేగం"లో కనిపించనుంది. హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిం చిన ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ నిర్మిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ నెల 31న "భజే వాయు వేగం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సందర్భంగా సినిమా హైలైట్స్ తన ఇంటర్వ్యూలో తెలిపింది హీరోయిన్ ఐశ్వర్య మీనన్. "భజే వాయు వేగం" సినిమాలో ఇందు అనే క్యారెక్టర్ చేశాను. ఆమె బ్యూటీషియన్. బ్యూటీషియన్ అంటే సహజంగానే అందంగా ఉంటుంది. ఈ సినిమాలో హీరో పేరు వెంకట్. ఆయన పర్స్పెషన్ లోనే సినిమా అంతా వెళ్తుంది. కథలో నేను కీలకమైన పాత్రగా ఉంటాను. ఇది కమర్షియల్ సినిమా అయినా కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ అలా వచ్చి ఇలా వెళ్లినట్లు నా క్యారెక్టర్ ఉండదు. వెంకట్ కోసం ఈ అమ్మాయి ఏదైనా చేస్తుంది. అంతగా అతన్ని ఇష్టపడుతుంది. "భజే వాయు వేగం" ఒక రా కంటెంట్ మూవీ. యాక్షన్, ఎమో షన్ ఆకట్టుకుంటాయి. నాకు ఇలాంటి సబ్జెక్ట్స్ చేయడం ఇష్టం పైగా యూవీ లాంటి పెద్ద బ్యానర్ నిర్మిం చింది. సో ఆఫర్ వచ్చిన వెంటనే ఈ సినిమా ఒప్పుకున్నా. ఈ సినిమాలో ట్రెడిషనల్ క్యారెక్టర్ లో కనిపిస్తా. సినిమా చీరకట్టు లేదా ట్రెడిషనల్ దుస్తులు వేసుకుంటా. నాకు ఇలాంటి క్యారెక్టర్స్ చేయడం ఇష్టం ఎందు కంటే రియల్ లైఫ్ లో కూడా నాకు ట్రెడిషనల్ దుస్తులు ధరించేందుకు ఇష్టపడుతుంటా. స్పై సినిమా తర్వాత నాకు తెలుగులో ఆఫర్స్ వచ్చాయి. ఎంపికగా సినిమాలు సెలెక్ట్ చేసుకుంటా వచ్చా. తెలుగులోనే కాదు తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తున్నా. తెలుగు ఇండస్ట్రీ అంటే నాకు ఇష్టం. ఇక్కడే ఎక్కువ సినిమాలు చేయాలనుకుంటున్నా.

## వైరల్ కొత్త చార్ట్ బస్టర్స్ ను ఆవిష్కరించింది



వైరల్ సౌత్ అనేది యూనివర్శల్ మ్యూజిక్ ఇండియా నుండి వచ్చిన ఒక ప్లాట్‌ఫాం, సౌత్ ఇండియాలో ఐపాప్ మ్యూజిక్ కల్చర్ ని పరిచయం చేసి, దానికంటూ ఒక బేస్ ఉండేలా కృషి చేస్తుంది. ఒరిజినల్ కంటెంట్ తో, అర్థ వంతమైన మ్యూజిక్ తో, క్లట్టర్ బ్రేకింగ్ స్లిక్ వీడియోస్ తో ఐపాప్ మ్యూజిక్ కోసం ఎదురు చూసే మ్యూజిక్ లవర్స్ అందరికీ ఏకైక డేస్టినేషన్ వైరల్ సౌత్. ఈ లేబుల్ తన మొదటి రెండు సింగిల్స్ విడుదలతో తెలుగు సంగీత రంగంలో సంచలనాత్మక ప్రవేశం చేసింది. రెండు పాటలు సంగీత ప్రియుల హృదయాలను గెలిచి ఇంటర్నెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. మొదటి సింగిల్, "ఓసె లియా," కి గణేష్ క్రోవ్విది, రిక్కీ బి మరియు ఫిరోజ్ ఇజ్రాయెల్ సంగీతం అందించగా, ఇటీవల టాలీవుడ్ సంచలనం కావ్య కళ్యాణ్ రామ్ నటించారు. ఈ మెలోడీ ట్రాక్ వేగంగా చార్ట్‌బస్టర్‌గా మారి, మెలోడీ సంగీత ప్రేమికులను లోతుగా ఆకట్టుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని, వైరల్ సౌత్ తన రెండవ సింగిల్, "సిన్నదాని సూపులే"ని విడుదల చేసింది. టెలివిజన్ సెన్సేషన్ శ్రీ సత్య మరియు వినోద్ కుమార్ ఎస్ నటించిన ఈ పాట అద్భుతమైన విషువల్స్‌తో వినడానికి శ్రవణానందంగా ఉంది. ఈ పాటకి యాడిక్రీజ్ సంగీతం అందించడంతో పాటు, సిన్న దాని సుపులే సాంగ్‌లో కనిపించారు కాదు, వీరితో పాటు సాకేత్ కొమందురి, దాసరి మేఘన నాయుడు కూడా ఈ పాటలో పెర్ఫార్మెన్స్ చేశారు. ఇప్పుడు ఈ పాట కూడా త్వరలో పెద్ద హిట్‌గా మారబోతుంది.

## డిసెంబర్‌లో 'కె.డి: ది డెవిల్స్ వార్ ఫీల్డ్'




ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ కె.వి. ఎన్.ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'కె.డి: ది డెవిల్స్ వార్ ఫీల్డ్'. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో గ్రాండ్ రిలీజ్ చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 1970లో బెంగుళూరులో జరిఇన నిజ ఘటనలను ఆధారం చేసుకుని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ పీరియాడిక్ డ్రామాపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ అయ్యాయి. ఈ క్రమంలో 'కె.డి: ది డెవిల్స్ వార్ ఫీల్డ్' ఆడియో రైట్స్ రూ.17.70 కోట్ల ఫ్యాన్సీ ఆఫర్‌కు అమ్ముడయ్యాయి. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి 'కె.డి: ది డెవిల్స్ వార్ ఫీల్డ్'చిత్రంపై మంచి అంచనాలు మొదలయ్యాయి. ఆగస్ట్‌లో ఈ మూవీ నుంచి తొలి సాంగ్‌ను రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించటంతో ఇవి నెక్ట్స్ లెవల్‌కు రీచ్ అయ్యాయి. శిల్పా శెట్టి కుంద్రా, రమేష్ అరవింద్, సంజయ్ దత్, నోరా ఫతేహి, వి రవిచంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికి సిద్ధమవుతుంది.'కె.డి: ది డెవిల్స్ వార్ ఫీల్డ్' సినిమా ప్రేక్షకులను 1970లోని బెంగుళూరు నాటి పరిస్థితులకు తీసుకెళతాయి.

### అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే చిత్రం

## "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి"



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తు న్నారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శక త్వం వహిస్తున్న ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రముఖ స్వర కర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన యువ అందాల తార నేహా శెట్టి.. చిత్ర విశేషాలను పంచుకున్నారు. బుజ్జి అనేది 90లలో ధనవంతుల కుటుంబానికి చెందిన పల్లెటూరి అమ్మాయి పాత్ర. అందంగా కనిపిస్తూనే, ధృడంగా ఉండే పాత్ర ఇది. ట్రైలర్‌లో గమనిస్తే మిగతా పాత్రలతో పోలిస్తే బుజ్జి పాత్ర భిన్నంగా ఉంటుంది. ట్రైలర్‌లో మీకు అందంగా, సౌమ్యంగా కనిపిస్తుంది. కానీ చాలా శక్తిగల మహిళ పాత్ర ఇది. సినిమాలో ఈ పాత్రకి సంబంధించి ఆశ్చర్యకర విషయాలు ఉంటాయి. బుజ్జి అనేది సినిమాలో బలమైన పాత్రలలో ఒకటి. ఒకమ్మాయిలో ఎన్ని భావోద్వేగాలు ఉంటాయో అవన్నీ ఇందులో చూడొచ్చు. స్క్రిప్ట్ భిన్నంగా ఉంటుంది. ఒక కుటుంబ ప్రయాణం ఉంటుంది. 90 లలో రత్న అనే పాత్రతో పాటు రత్నమాల, బుజ్జి పాత్రల చుట్టూ కథ తిరుగుతుంది. ఇది ఒక జీవిత కథ. ప్రచార చిత్రాలు చూసి యాక్షన్ మాత్రమే ఎక్కువ ఉంటుంది అనుకోవద్దు. రొమాన్స్, కామెడీ, డ్రామా అన్నీ ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా సినిమా ఉంటుంది. డైరెక్టర్ నాకు శోభన గారిని రిఫరెన్స్‌గా చూపించారు. చీరకట్టు, జుట్టు, కళ్ళ కాటుక ఇలా ప్రతి దాని మీద ఎంతో శ్రద్ధ పెట్టాము. 90ల నాటికి తగ్గట్టుగా నా ఆహార్యాన్ని మార్చుకోవడమే కాకుండా.. అప్పటి నటీమణుల అభినయం ఎలా ఉండేదో తెలుసుకొని, దానికి తగ్గట్టుగా హావభావాలు పలికించాను.

## అపర్ణ సినిమాస్ దేశంలో ది బెస్ట్ మాల్ అవుతుంది: నిర్మాత ఎన్వీ ప్రసాద్



సక్సెస్ ఫుల్ కన్స్ట్రక్షన్ సంస్థ అపర్ణ కన్స్ట్రక్షన్స్ సినిమాస్ లోకి అడుగుపెట్టింది. ప్రేక్షకులు లార్జర్ దెన్ లైఫ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించేలా మోడరన్ టెక్నాలజీ, అద్భుతమైన యాంబియన్స్, వరల్డ్ క్లాస్ ప్రొజెక్షన్, సౌండ్ సిస్టమ్, సిట్టింగ్, లగ్జరీ సదుపాయలతో అపర్ణ సినిమాస్ మల్టీ ఫ్లెక్స్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ఘనంగా జరిగిన ఈవెంట్ లో అపర్ణ సినిమాస్ లోగోని లాంచ్ చేశారు. అపర్ణ సినిమాస్ గ్రాండ్ లాంచ్ ఈవెంట్ లో అపర్ణ కన్స్ట్రక్షన్ ఆపరేషన్స్ హెడ్ రామ కృష్ణ మాట్లాడుతూ.. 2010లో నల్లగండ్లలో ఏమీ వుండేది కాదు. అ రోజుల్లోనే సిటీలో అతి పెద్ద గ్రేటెడ్ కమ్యూనిటీ అపర్ణ సరోవర్ ని కట్టి ఇవ్వడం జరిగింది. ఇది నిర్మించినప్పుడే మా కస్టమర్స్ కి మల్టీ ఫ్లెక్స్, మాల్ రాబోతుందని చెప్పాం. ఆ ప్రామిస్ పూర్తి చేయడానికి అపర్ణ సినిమాస్ కట్టడం జరిగింది. అపర్ణ ఏది చేసినా ది బెస్ట్ గా వుంటుంది. మాల్, సినిమాస్ కూడా ది బెస్ట్. ఎన్వీ ప్రసాద్ గారి సలహాలతో అపర్ణ సినిమాస్ లోకి రావడం జరిగింది. ఎక్కడా రాజీపడకుండా అత్యద్భుతంగా మల్టిప్లెక్స్ ని కట్టాం. యాంబియన్స్. ప్రొజక్షన్, సౌండ్, సిట్టింగ్, కంట్రోల్ టెంపరేచర్, లాబీ, రెస్ట్ రూమ్స్ ఇలా అనీ ఆధునాతన టెక్నాలజీతో నిర్మించడం జరిగింది. అలాగే సినిమాతో పాటు మంచి ఫుడ్ ని కూడా ఆస్వాదించే ఏర్పాటు చేయడం జరిగింది. అపర్ణ సినిమాస్ ప్రేక్షకులు గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచుతుంది' అన్నారు. నిర్మాత ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ..అపర్ణ సంస్థల ఓనర్, నేను స్నేహితులం. తను ఏదైనా ది బెస్ట్ కోరుకుంటారు. ఎక్కడా రాజీపడడు. ఈ మాల్ లో కొత్త స్పెషాలిటీ అండర్ గ్రౌండ్ లో రెండు కార్లు ఒకేసారి వెళ్ళొచ్చు, రావచ్చు. ది బెస్ట్ సౌండ్ సిస్టమ్ సిట్టింగ్ ప్రొజెక్షన్ వుంది. సినిమాతో పాటు ఫుడ్ కూడా రిజినబుల్ ధరల్లోనే వుంటాయి. అపర్ణ ప్రపంచవ్యాప్తంగా ఓ మంచి బ్రాండ్. సినిమాస్ లో ది బెస్ట్ గా వుండేలా అద్భతంగా నిర్మించారు. మే31 నుంచి అందరికీ అందుబాటులోకి వస్తుంది. ఇది ఇండియాలోనే ఒక ఫ్రైడ్ మాల్ అవుతుంది. ప్రేక్షకులు గొప్ప అనుభూతితో సినిమా చూసి వెళ్తారు. అపర్ణ సంస్థ సినిమాస్ లోకి రావడం సినిమాలకి శుభపరిణామం. కొత్త బ్రాండ్ లాంచ్ అయ్యింది.

## మిషన్ సి 1000 మెలోడీ సాంగ్



ఎస్ వి క్రియేషన్ పతాకంపై తేజేశ్వర్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన మిషన్ సి 1000 పాన్ ఇండియా 8 బాషలలో సినిమా మెలోడీ సాంగ్ , ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు ఆవిష్కరించారు. తేజేశ్వర్, ప్రగ్యా నయన్ హీరో హీరోయిన్లుగా నటించారు. శ్రీధర్ ఆత్రేయ సంగీతం సమకూర్చారు, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ విన్ని . ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అన్ని పనులు పూర్తిచేసి త్వరలోనే విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అని దర్శకుడు తేజేశ్వర్ తెలిపారు.ఇతర పాత్రల్లో కబీర్ దుహన్ సింగ్ ,జయ ప్రకాష్, సుధ, అనిష్ కురువిల్లా, కాలి చరణ్ మహారాజ్, సంజయ్ పాండే నటిస్తున్నారు. మసాదే లక్ష్మి నారాయణ, జేవిపి, విశ్వనాథ్ శ్రీనివాస్, ప్రసాద్ సానా ఈ సినిమాకు పాటలు రాశారు.

## మాస్ ప్రేక్షకులను మెప్పిస్తా



మాస్ ప్రేక్షకులను మెప్పించే "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన ప్రముఖ నటి అంజలి.. చిత్ర విశేషాలను పంచుకున్నారు. థాంక్యూ అండీ. ఈ పాత్ర చేయడం నాక్కూడా కొత్తగా ఉంది. ఇలాంటి పాత్ర చేయడం, ఈ తరహా సంభాషణలు నా నోటి నుంచి రావడం ఇదే మొదటిసారి. అసలు ఈ సంభాషణలు నిజంగా సినిమాలో ఉంచుతారా అనుకున్నాను. చిత్రీకరణ, డబ్బింగ్ సమయంలో కొత్త అనుభూతిని పొందాను. పాత్రను మలిచిన తీరు చాలా బాగుంటుంది. కృష్ణ చైతన్య మొదటిసారి కలిసి ఈ కథ చెప్పినప్పుడు.. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేయడానికి కారణం ఏంటని అడిగాను. ఎందుకంటే నన్ను ఎక్కువగా అందరూ పక్కింటి అమ్మాయి తరహా పాత్రలలో చూడాలి అనుకుంటారు. కానీ ఈ పాత్ర పూర్తి భిన్నంగా ఉంటుంది. అయితే చైతన్య ఏమన్నారంటే.. నాకు అద్భుతంగా నటించే నటి కావాలి, అందుకే మీ దగ్గరకు వచ్చాను, మీరు ఈ పాత్రకు న్యాయం చేయగలరు అన్నారు. ఆయన ఏ నమ్మకంతో చెప్పారో తెలియదు కానీ.. ఇంత మంచి పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది. ఎప్పుడూ ఒకే తరహా పాత్రలు పోషించడం నాకు నచ్చదు. ఈ పాత్రలోని వైవిధ్యమే నన్ను ఈ సినిమా చేయడానికి అంగీకరించేలా చేసింది. మా పాత్రల బంధం స్వీట్‌గా ఉంటుంది. మా పాత్రల పేర్లు కూడా ఒకేలా ఉంటాయి. ఆయన రత్నాకర్, నేను రత్నమాల. ఇద్దరినీ రత్న అని పిలుస్తారు. నా ఆహార్యం, నేను పలికే సంభాషణలు కొత్తగా ఉంటాయి. మనసులో ఏది అనుకుంటే అది బయటకు చెప్పే పాత్ర. రత్నమాల నా సినీ కెరీర్ లో గుర్తుండిపోయే పాత్ర అవుతుంది. ఈ తరహా పాత్రలు నిజ జీవితంలో ఎక్కడో ఒక దగ్గర తారసపడతాయి.

## జూన్ 7న 'రక్షణ'



'ఆర్ఎక్స్100', 'మంగళవారం' వంటి సినిమాలతో తనదైన గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్. ఆమె ఇప్పటి వరకు చేసిన పాత్రలకు భిన్నంగా..పవర్‌ఫుల్ ఇన్వెస్టిగేటివ్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించిన క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'రక్షణ'. రోషన్, మానస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా రక్షణ చిత్రం మెప్పించనుంది. రీసెంట్‌గా విడుదలైన ఈ టీజర్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని జూన్ 7న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మాట్లాడుతూ "'రక్షణ' టీజర్‌కు చాలా మంచి స్పందన వస్తుంది. ఇదొక ఓ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ డ్రామా. పాయిల్ పవర్ఫుల్ పాత్రలో కనిపిం చనున్నారు. ఒక పోలీస్ ఆఫీసర్ జీవితంలో జరిగిన ఘటన స్ఫూర్తితో రాసిన కథతో సినిమా రూపొందింది. ఏ దశలోనూ రాజీ పడకుండా ఉన్నత నిర్మాణ విలువలతో సినిమాను తెరకెక్కించాం. ఈ సీట్ ఎడ్జ్ క్రైమ్ థ్రిల్లర్‌ను జూన్ 7న విడుదల చేస్తున్నాం" అన్నారు.

## "గం..గం..గణేశా" యాక్షన్ కామెడీ మూవీ



ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన "గం..గం..గణేశా" సినిమాతో నిర్మాతగా టాలీవుడ్ లో అడుగుపెడుతున్నారు నిర్మాత వంశీ కారుమంచి. హైలైఫ్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌లో తన స్నేహితుడు కేదార్ సెలగంశెట్టితో కలిసి ఆయన ఈ సినిమాను నిర్మించారు. యాక్షన్ క్రైమ్ కామెడీ మూవీగా దర్శకుడు ఉదయ్ శెట్టి రూపొందించిన "గం..గం..గణేశా" ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను, నిర్మాతగా తన అనుభవాలను ఇంటర్వ్యూలో తెలిపారు నిర్మాత వంశీ కారుమంచి. మాది గుంటూరు. యూఎస్ వెళ్లి జాబ్స్, బిజినెస్ చేశాం. లాక్ డౌన్ టైమ్ లో ఇండియాకు వచ్చాము. లాక్‌డౌన్ వల్ల యూఎస్ వెళ్లలేక పోయా. చిన్నప్పటి నుంచి సినిమాలకు వెళ్లడం అలవాటు. బాలకృష్ణ అభిమానిని. అమెరికా వెళ్లాక కూడా అక్కడ మన తెలుగు సినిమాలన్నీ చూసేవాళ్లం. మేము పేపర్స్ విసిరేస్తూ థియేటర్స్ లో సినిమాను ఎంజాయ్ చేయడం అక్కడి వాళ్లకు కొత్తగా అనిపించేది. యూఎస్ లో ఇంకొన్నేళ్లు ఉండి ఇండియాకు వచ్చి సెటిల్ అవ్వాలని అనుకున్నాం. అప్పుడు సినిమాలు ప్రొడ్యూస్ చేయాలనే ప్లాన్ ఉండేది. అయితే లాక్ డౌన్‌లో ఇక్కడే ఆగిపోవడం వల్ల ఆనంద్ తో సినిమా బిగిన్ చేశాం. ఆనంద్, విజయ్ నాకు మంచి మిత్రులు. దర్శకుడు ఉదయ్ శెట్టి ఈ కథ చెప్పినప్పుడు ఆనంద్ కు బాగుంటుంది అనిపించింది. అయితే ఆనంద్ ఇలాంటి కథ చేస్తాడా లేదా అనే సందేహం ఉండేది. కథ విన్నాక ఆనంద్ కూడా తనకు కొత్తగా ఉంటుందని భావించి మూవీకి ఓకే చెప్పాడు. ఆనంద్ ఈ సినిమాలో ఫంకీ క్యారెక్టర్ లో కనిపిస్తాడు. కొంత ఆకతాయిగా, జులాయిగా ఉండే పాత్ర ఇది.

## జూన్ 7న 'నమో'



సర్వైవల్ కామెడీ జానర్‌లో పూర్తి వినోదాత్మక చిత్రంగా 'నమో' అనే సినిమా రాబోతోంది. విశ్వంత్ దుద్దంపూడి, అనురూప్ కటారి హీరోలు విస్మయ హీరోయిన్‌గా శ్రీ నేత్ర క్రియేషన్స్, ఆర్ట్స్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఏ ప్రశాంత్ ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రంతో ఆదిత్య రెడ్డి కుందూరు దర్శకులుగా పరిచయం కాబోతున్నారు. ఈ మూవీ జూన్ 7న విడుదలకు సిద్దంగా ఉంది. ఈ క్రమంలో వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. విశ్వంత్, అనురూప్ కాంబోలో హిలేరియస్ కామెడీ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీ నుంచి వదిలిన పోస్టర్, టీజర్ అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. జూన్ 7న సినిమాను విడుదల చేయబోతోన్నట్టుగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో హీరోలిద్దరూ వింత ఎక్స్‌ప్రెషన్స్ పెట్టి కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా రాహుల్ శ్రీవాత్సవ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా క్రాంతి ఆచార్య వడ్లూరి ఎడిటర్‌గా సనల్ అనిరుధన్ పని చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.